PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 276 | విజయవాడ, శనివారం 11 మే 2024 | 22 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 11 May 2024 | Rs

హిల్ స్టేషన్‌లో ఉత్కంఠ

- హస్తానికి ఆప్, వామపక్షాల మద్దతు
- బిజెపిపై ప్రజా వ్యతిరేకత
- బిజెపిపై ఆపిల్ రైతుల ఆగ్రహం
- మండి స్థానంపై సర్వత్రా ఆసక్తి

4

సాయి సుదర్శన్, గిల్ సెంచరీల మోత

- తొలి వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం
- గుజరాత్ చేతిలో చెన్నై చిత్తు

8

తీహార్ జైలు నుంచి విడుదలైన అనంతరం మద్దతుదారులతో మాట్లాడుతున్న కేజ్రీవాల్

జూన్ 1 వరకూ కేజ్రీవాల్‌కు బెయిల్

- సిపిఎం హర్షం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికలు తుది ఘట్టానికి చేరుకుంటున్న సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు గొప్ప ఊరట లభించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టు అయిన ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్వులు వెలువరించింది. ప్రతిపక్షాల ఐక్య వేదిక 'ఇండియా' ఫోరంలో కీలకంగా ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అయిన కేజ్రీవాల్‌ను ఎన్నికలకు దూరంగా ఉంచితే ఆ మేరకు ప్రభావం తగ్గించవచ్చునని కేంద్ర దర్యాప్తు సంస్థలను రంగంలోకి దింపి ఆయనను అరెస్టు చేయించి కుయుక్తులకు తెరలేపిన బిజెపి ప్రభుత్వానికి ఈ తీర్పుతో సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినట్లు అయిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రచారం చేసేందుకు వీలు కల్పిస్తూ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ వర్తిస్తుందని, అదే నెల 2న తిరిగి లొంగిపోవాలని ధర్మాసనం ఆదేశించింది.

ఢిల్లీ సిఎంకు మధ్యంతర ఉపశమనం మంజూరు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తరపున కోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వ్యతిరేకించారు. ఖలిస్తానీ కార్యకలాపాలపై జాతీయ భద్రతా చట్టం కింద నిర్బంధించబడిన అమృత్ పాల్ సింగ్ కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయడం తీవ్ర ప్రభావం చూపుతుందని ఎస్‌జి పేర్కొన్నారు. దీనికి స్పందించిన జస్టిస్ ఖన్నా "అది (అమృత్ పాల్ సిగ్ కేసు) భిన్నమైనది" అని అన్నారు. అభ్యర్థి కానప్పుడు ప్రచారానికి ఒక వ్యక్తిని విడుదల చేసినందుకు ఎటువంటి పూర్వాపరాలు లేవని ఎస్‌జి అన్నారు. దీనిపై జస్టిస్ ఖన్నా "మేము జూన్ 1 వరకు ఆయనకి మధ్యంతర ఉపశమనం ఇస్తూ ఆర్డర్‌ను పాస్ చేస్తున్నాము. సాయంత్రంలోగా ఆర్డర్‌ను అప్‌లోడ్ చేస్తాము" అని జస్టిస్ ఖన్నా చెప్పారు. ఇడి అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తుది వాదనలు వచ్చే వారంలో ముగిసే ప్రయత్నం చేస్తామని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారు. అయితే, లిక్కర్ కేసు గురించి ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ మాట్లాడొద్దని ఇడి తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీనికి స్పందించిన ధర్మాసనం.. మీరు కూడా అంతకంటే గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించింది. 21 రోజులు కేజ్రీవాల్ మిగతా 2లో

విజయవాడ 'ఇండియా' వేదిక సభలో అభివాదం చేస్తున్న మల్లికార్జున ఖర్గే, సీతారాం ఏచూరి, డి.రాజా, గఫూర్, కె.రామకృష్ణ, బాబూరావు, పద్మశ్రీ, కోటేశ్వరరావు తదితరులు

మోడీని సాగనంపండి

ఇండియా వేదిక సభలో ఖర్గే, ఏచూరి, రాజా పిలుపు • బిజెపికి చంద్రబాబు, జగన్ తానాతందాన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేశాన్ని రక్షించుకోవాలంటే బిజెపిని ఓడించి, నరేంద్రమోడీని సాగనంపడమే మార్గమని ఇండియా వేదిక నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా తదితరులు మాట్లాడుతూ ఇండియా వేదిక తరపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించడం ద్వారానే దేశానికి రక్షణ లభిస్తుందని అన్నారు.

ఘర్షణలు రెచ్చగొడుతున్నారు : ఖర్గే

ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో చేప్పుకోవడానికేమీ లేక ప్రధాని మోడీ అబద్ధాలు చెబుతున్నారని, హిందూ, ముస్లింల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని అన్నారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని ప్రాథమికహక్కులను రక్షించుకోవాలంటే బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఇంటికి పంపించాలన్నారు. మోడీగ్యారంటీ, బిజెపి గ్యారంటీ అని ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణలో దేనికి గ్యారంటీ ఇచ్చారో చెప్పడం లేదని అన్నారు. ఆకలితో చనిపోతున్న ప్రజల గురించి మాట్లాడటం లేదని అన్నారు. దేశంలో సంపదను మోడీ, అమిత్‌షా కలిసి అదానీ అంబానీలకు దోచిపెడుతున్నారన్నారు. ఘర్షణలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. రైతుల ఆదాయం పెంచుతామని చెప్పి కనీస మద్దతు ధర కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ బిజెపికి ఎటిఎమ్, బిటిమ్ లాంటి వారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇండియా వేదిక పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. అనంతరం కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులను పేరుపేరునా పిలిచి, ప్రజలకు పరిచయం చేసి వారికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

హోదా గురించి మాట్లాడటం లేదు : ఏచూరి

సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడుతూ దేశంలో మోడీ దుశ్వాసన రాజకీయాలు చేస్తుంటే, రాష్ట్రంలో జగన్ సింహాసన రాజకీయం చేస్తున్నారని అన్నారు. దేశం ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉందన్నారు. బిజెపి మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేసి, ఆర్‌ఎస్‌ఎస్ ఫాసిస్టు రాజ్యాంగాన్ని దేశంపై రుద్దే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే అనేక ఫాసిస్ట్ చట్టాలను తీసుకొచ్చారన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి చేస్తున్న ఈ తరహా కుట్రల వల్ల ప్రజలకు హక్కుల్లేకుండా పోతాయని హెచ్చరించారు. రాష్ట్రానికి పదేళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన మోడీ ఇప్పుడు దాని గురించి మాట్లాడటం లేదన్నారు. బిజెపితో గతంలో అనుభవం ఉన్నా చంద్రబాబు మళ్లీ ఆ పార్టీ పక్కన ఎందుకు చేరారో అర్థం కావడం లేదన్నారు. దేశం సెక్యులర్ వ్యవస్థగా ఉండాలా లేదా అన్నది ఈ ఎన్నికలతో తేలుతుందన్నారు.

ఐక్యంగా ఎదుర్కోవాలి : డి.రాజా

సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ మోడీ అంత అబద్ధాల కోరును ఇప్పటి వరకూ చూడలేదని అన్నారు. మోడీ, బిజెపి రూపంలో దేశం పెద్ద విపత్తును ఎదుర్కొంటోందని, అందరం ఐక్యంగా ఎదుర్కోవాలని అన్నారు. మోడీ పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మిగతా 2లో

పోలైన పోస్టల్ బ్యాలెట్స్

4,44,218

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఫెసిలిటేషన్ సెంటర్లలో రాష్ట్ర వ్యాప్తంగా శాసనసభకు 4,44,218 ఓట్లు, 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు 4,44,216 పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ నియోజ కవర్గ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5 నుంచి 9 వరకూ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించు కున్నారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన ఈ నెల 9న ఎంపి నియోజక వర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయన్నారు. ఎంపి నియోజకవర్గాల వారీ అత్యధికంగా నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో 22,650, అత్యల్పంగా అమలాపురం (ఎస్‌సి) నియోజకవర్గంలో 14,526 ఓట్లు పోలయ్యాయని పేర్కొన్నారు.

మళ్లీ రక్తమోడిన అడవితల్లి

- బీజాపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్
- 12 మంది మావోయిస్టుల కాల్చివేత

న్యూఢిల్లీ / బీజాపూర్ : అడవితల్లి మళ్లీ రక్తమోడింది. భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య భారీస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు చనిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలో పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం ఈ ఎదురుకాల్పులు జరిగాయి. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ప్రకటించారు. భద్రతాబలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో జవాన్లు, సీనియర్ పోలీసు అధికారులు భారీ విజయాన్ని సాధించారని, వారిని అభినందిస్తున్నామని ఆయన తెలిపారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో ఇప్పటి వరకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించామని ఆయన పేర్కొన్నారు.

900 మంది చుట్టుమట్టి కాల్పుల మోత

గంగలూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో గురు, శుక్రవారాల్లో భద్రతా బలగాలు పెద్ద ఎత్తున మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే కూంబింగ్ చేపడుతున్న భద్రతా దళాలకు మావోయిస్టులు ఎదురుపడటం వల్ల కాల్పులు మొదలైనట్లు సంబంధిత అధికారులు చెప్పారు. పిడియా అడవిలో మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అందడంతో దంతెవాడ, బీజాపూర్ జిల్లాలోని సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. సుమారు 900 మందికిపైగా సైనికులు, మావోయిస్టులను చుట్టుముట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో మావోయిస్టు అగ్రనేతలు లింగా, పాపారావు కూడా ఉన్నట్లు భావిస్తున్నారు. ఇటీవల ఏప్రిల్ 30న నారాయణ్‌పూర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించిన సంగతి తెలిసిందే. శుక్రవారం నాటి ఘటనతో బస్తర్ ప్రాంతంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 103 మంది మావోయిస్టులు చనిపోయారు. అయితే భద్రతా బలగాలు చెబుతున్నట్టుగా ఇవేమీ ఎదురుకాల్పులు కావని, వేటాడి చంపేస్తున్న ప్రభుత్వ హత్యలని పౌర సంఘాల నాయకులు, మానవ హక్కుల నేతలు ఆరోపిస్తున్నారు.

• లోపలి పేజీలో..

రఫాపై భీకర దాడులు

- తూర్పు ప్రాంతాన్ని ముట్టడించిన ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులు
- రెండు ప్రధాన సరిహద్దు మార్గాల మూసివేత
- మానవ విపత్తుకు దారి తీస్తుందన్న ఐరాస

హైవే కిల్లర్ల ముఠాకు 45 ఏళ్ల జైలు

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం
- ఎపి హైకోర్టు కీలక తీర్పు

పోలింగ్ తర్వాతే 'సంక్షేమం'

- నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఇసి ఆదేశం
- హైకోర్టు ఆగ్రహం
- జూన్‌కు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన డిబిటి నగదును పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తరువాతే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. దీంతో శుక్రవారం నగదు పంపిణీ నిలిచిపోయింది. అయితే, ఎన్నికల సంఘం ఇచ్చిన ఈ ఆదేశాలను హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'హైకోర్టుకన్నా ఎక్కువని భావిస్తున్నారా?' అని ప్రశ్నించింది. శుక్రవారం ఉదయం నుండి డిబిటిపై పలు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. గురువారం సాగిన సుదీర్ఘ విచారణ అనంతరం శుక్రవారం నగదు పంపిణీ పంపిణీ చేయవచ్చని, అయితే, దానిపై ప్రచారం చేసుకోకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల జారీ తరువాత పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని ఎన్నికల కమిషన్ వివరణ కోరింది. ఆయన ఇచ్చిన వివరణ సంతృప్తికరంగా లేదని పేర్కొంటూ పోలింగ్ ప్రక్రియ తరువాతే నిధులు పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. పోలింగ్ తేదీకి కొన్ని గంటల ముందు నిధులు పంపిణీ చేయాల్సిన అత్యవసర పరిస్థితులు లేవని, మే నెలలో డిబిటి పంపిణీ చేసిన ఉదంతాలు గతంలో ఎప్పుడూ లేవని ఈ ఉత్తర్వుల్లో సిఇసి పేర్కొంది. ఈ విషయం మళ్లీ ధర్మాసనం ముందుకు వెళ్లడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన తరువాత ఎన్నికల సంఘం ఏ అధికారాలతో రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగింది? రిట్ వేయకుండా హైకోర్టు ఆదేశాలను ఎలా పక్కన పెడతారు?' అని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రఘునందన్‌రావుల బెంచ్ ప్రశ్నించింది. నగదు విడుదలకు అప్పటికే సమయం మించిపోవడంతో జూన్‌కు విచారణను వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది.

ఏం జరిగింది....?

గతంలోనే ముఖ్యమంత్రి బటన్‌నొక్కిన వివిధ డిబిటి పథకాలకు పోలింగ్ ప్రక్రియకు కొద్ది రోజుల ముందు నగదు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధపడటంతో ఇసి అభ్యంతరం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. దీనిపైన కొందరు లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ వాదనల అనంతరం 11వ తేదీ నుండి 13 వ తేదీ వరకు నగదు పంపిణీ చేయవద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 10వ తేదీ నిధుల పంపిణీకి ప్రభుత్వానికి మిగతా 2లో

సిపిఎం అభ్యర్థులు అప్పలనర్స, రమణతో కలిసి అభివాదం చేస్తున్న కిశోర్ చంద్రదేవ్

దేశ రక్షణకు 'ఇండియా'ను గెలిపించండి

- బిజెపిని, దాని పొత్తు, తొత్తు పార్టీలను సాగనంపండి
- నేను కోరుకునే మనుషులకు ఒక్క అవకాశమివ్వండి : కిశోర్ చంద్రదేవ్

ప్రజాశక్తి- కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా)

బిజెపి పాలనలో దేశానికి, ప్రజలకు ప్రమాదమని, ఈ దృష్ట్యా దేశ రక్షణకు ఇండియా వేదిక బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ పిలుపుని చ్చారు. సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పి.అప్పల నర్సకు, కురుపాం అసెంబ్లీ అభ్యర్థి మండంగి రమణకు తాను మద్దతు ప్రకటిస్తున్నానని, ప్రజలు కూడా తాను కోరుకునే ఇండియా వేదిక అభ్యర్థుల ను గెలిపించాలని కోరారు. శుక్రవారం కురుపాం కోటలో సిపిఎం ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల తో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ఎన్‌డిఎ కూటమిలో చేరడాన్ని వ్యతిరేకిస్తూ తాను ఆ పార్టీకి రాజీనామా చేశానని, తాను రాజకీయాలు మిగతా 2లో

జూన్‌లో విద్యుత్ సంక్షోభం!

- థర్మల్ ప్లాంట్లను పట్టించుకోని కేంద్రం
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కోసం హడావుడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న రోజుల్లో దేశంలో విద్యుత్ సంక్షోభం నెలకొనే ప్రమాదం ఉంది. కేంద్రప్రభుత్వం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పట్టించుకోకపోవడం, జలవిద్యుత్ ఉత్పత్తి పడిపోవడం, ఆశించిన స్థాయిలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి కాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని విద్యుత్ నిపుణులు చెబుతున్నారు. అలాగే పీక్ డిమాండ్ వచ్చే రాత్రిపూట సౌర, పవన్ విద్యుత్ ఉత్పత్తి లేకపోవడం కూడా ఈ లోటు తీవ్రతకు మరో ముఖ్యకారణం. కాగా కేంద్రప్రభుత్వం మాత్రం ఆశించిన స్థాయిలో జలవిద్యుత్ ఉత్పత్తికాకపోవడమే కారణమని వెల్లడించింది.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్‌కు ఇచ్చిన ప్రాధాన్యత బొగ్గు ఆధారిత విద్యుత్‌కు ఇవ్వలేదని విద్యుత్ శాఖ అధికారులతో పాటు నిపుణులు కూడా పలుసార్లు లేవనెత్తిన సందర్భాలు ఉన్నాయి. సంపన్న దేశాల ఒత్తిడితో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పునరుత్పాదక విద్యుత్‌పైనే దృష్టిపెట్టి థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని నిర్లక్ష్యం చేశారనే విమర్శలు ఉన్నాయి.

జల, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. విద్యుత్ ఉత్పత్తిలో థర్మల్, గ్యాస్ ఆధారిత కేంద్రాలకు పునరుత్పాదక విద్యుత్ ప్రత్యామ్నాయం కాదని నిపుణులు చెబుతున్నారు. థర్మల్ ప్లాంట్లను నిర్లక్ష్యం చేయడంతోనే విద్యుత్ సంక్షోభం రానుందని అంటున్నారు. 40 ఏళ్లల్లో ఎప్పుడూ లేని విధంగా జల విద్యుత్ అత్యంత వేగంగా తగ్గిందని కేంద్ర విద్యుత్ ఆథారిటీ(సిఇఎ) వెల్లడించింది. పునరుత్పాదక విద్యుత్ కూడా ఆశించిన స్థాయిలో ఉత్పత్తి ఉండదని, ఫలితంగా గత 14 ఏళ్లల్లో ఎప్పుడూ లేని విధంగా విద్యుత్ సంక్షోభం రానున్న జూన్‌లో రానుందని అంచనా వేసింది. రాత్రి సమయాల్లో దేశవ్యాప్తంగా 14 గిగావాట్ల విద్యుత్ కొరత ఉంటుందని సిఇఎ ప్రకటించింది. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం కేంద్రప్రభుత్వం హడావుడి చేస్తోంది. ప్రతి ఏటా జూన్‌లో థర్మల్ ప్లాంట్లను మూసివేసి నిర్వహణ మరమ్మత్తులను విద్యుత్ సంస్థలు చేస్తాయి. అయితే 5 గిగావాట్ల ఉత్పత్తి చేసే బొగ్గు ప్లాంట్ల మరమ్మత్తులను వాయిదా వేయాలని కేంద్ర విద్యుత్ శాఖమంత్రి ఆర్‌కె సింగ్ ఇటీవల నిర్వహించిన అత్యవసర సమీక్ష సమావేశంలో ఆదేశించారు. గ్యాస్ ఆధారిత, దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లను పూర్తిసామర్థ్యంతో నిర్వహించాలని మొట్టమొదటిసారిగా ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు కొత్త థర్మల్ ప్లాంట్ల ప్రారంభంలో కూడా తీవ్రం జాప్యం జరిగింది. గడిచిన మార్చికి ముందే 3.6 గిగావాట్ల థర్మల్ కేంద్రాలను ప్రారంభించాలని విద్యుత్ సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. కానీ వీటిని ఇప్పటి వరకు కూడా ప్రారంభించలేదు. జూన్‌లో గ్రిడ్ డిమాండ్ రాత్రి సమయంలో 235 గిగావాట్లు ఉంటుందని అంచనా వేయగా, ఇందులో 187 గిగావాట్లు థర్మల్ కేంద్రాల ద్వారా అందుతుందని అంచనా వేశాయి. మరో 34 గిగావాట్లు పునరుత్పాదక వనరుల నుంచి అందుతుందని అంచనా వేస్తున్నాయి. రాష్ట్రంలో మాత్రం జూన్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా ప్రణాళికలను సిద్ధం చేసుకున్నామని ఇంధన శాఖ ప్రత్యేకప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. కృష్ణపట్నం, విజయవాడ థర్మల్ ప్లాంట్లలో కొత్తగా 800 మెగావాట్ల చొప్పున ప్రారంభించామని చెప్పారు. వీటివల్ల రాష్ట్రంలో సంక్షోభం ఉండదని అన్నారు.

దబోల్కర్ హత్య కేసులో ఇద్దరికి యావజ్జీవం

- మరో ముగ్గురికి విముక్తి

పూణే : ప్రముఖ హేతువాది నరేంద్ర దబోల్కర్ హత్య కేసులో అరెస్టు అయినవారిలో ఇద్దరిని దోషులుగా నిర్ధారించి, వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ పూణే కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. వీరికి యావజ్జీవ శిక్ష విధించడంతో పాటూ రూ.5లక్షల జరిమానా కూడా విధించింది. మరో ముగ్గురు నిందితులను నిర్దోషులుగా విడిచిపెట్టింది.

విడుదలైన వారిలో డాక్టర్ వీరేంద్ర సింగ్ తవాడె, విక్రమ్ భావె, సంజీవ్ పునాల్కర్ వున్నారు. అయితే ముగ్గురిని నిర్ధోషులుగా ప్రకటించడంపై నరేంద్ర దబోల్కర్ కుమారుడు డాక్టర్ హమీద్ దబోల్కర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాల్పులు జరిపిన దుండగులతో పాటు ఈ హేయమైన ఘాతుకానికి ఒడిగట్టిన సూత్రధారులను కూడా శిక్షించాల్సిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు. న్యాయం కోసం ఈ విషయాన్ని సుప్రీం కోర్టుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు చెప్పారు. 2013 ఆగస్టు 20న ఓంకారేశ్వర్ బ్రిడ్జిపై మార్నింగ్ వాక్ చేస్తుండగా, నరేంద్ర దబోల్కర్‌ను సంఘ్ పరివార్ దుండగులు కాల్చి చంపిన సంగతి విదితమే.

పనికిమాలిన చట్టమని బిజెపితో చెప్పించగలరా?

- ల్యాండ్ టైట్లింగ్ యాక్టుకు అసెంబ్లీలో మద్దతిచ్చిన టిడిపి
- ఇప్పుడు దుష్ప్రచారం తగదు : సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం సదుద్దేశంతో తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టును శాసనసభ, శాసనమండలిలో మంచి చట్టం అని స్వాగతించి, ఇప్పుడు రాజకీయాల కోసం టిడిపి దుష్ప్రచారానికి పూనుకోవడం తగదని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెబితేనే చట్టం తీసుకొచ్చామని, చంద్రబాబుకు చిత్తశుద్ధి వుంటే ల్యాండ్ టైట్లింగ్ యాక్టు పనికిమాలిన చట్టమని బిజెపితో ప్రకటన చేయించగలరా? అని ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన మోడీ, అమిత్ షాలతో ఎందుకు ప్రకటన చేయించలేదని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 జులై 29న శాసనసభలో టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ల్యాండ్ టైట్లింగ్ యాక్టుకు మద్దతు ఇస్తూ ఇది మంచి చట్టమని స్వాగతించారని అన్నారు. రిజిస్ట్రేషన్‌లలో స్టాంప్ పేపర్స్ విధానాన్ని రద్దు చేసి ఇ-స్టాంపింగ్ విధానాన్ని చంద్రబాబు హయాంలోనే 2016-17లో ప్రారంభమైందన్నారు. తన హయాంలో ప్రారంభమైన ఇ-స్టాంపింగ్ విధానాన్ని ఇపుడు చంద్రబాబు జెరాక్స్ కాపీలు అంటున్నారని విమర్శించారు. బాలకృష్ణ, పవన్‌కల్యాణ్ ఇటీవల ఇ-స్టాంపింగ్ విధానంలోనే భూములను కొన్నారని, చంద్రబాబు చెప్పేది నిజమైతే వారి ఇ-స్టాంపింగ్ రిజిస్ట్రేషన్ పత్రాలను చించేయాలని డిమాండ్ చేశారు. ఎలాగైనా గెలవాలని టిడిపి కూటమి చేస్తున్న కుట్రలకు వంత పాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సైంధవ పాత్ర పోషిస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ విమర్శించారు. సిఎం జగన్‌పై చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వైసిపి లీగల్ సెల్ అధ్యక్షులు ఎమ్ మనోహర్‌రెడ్డి విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై దుష్ప్రచారం చేస్తూ పత్రికలకు ప్రకటనలు ఇచ్చిన టిడిపి కూటమిపై చర్యలు తీసుకోవాలని వైసిపి డిమాండ్ చేసింది. ఈ మేరకు వైసిపి గ్రీవెన్స్‌సెల్ కన్వీనర్ అంకంరెడ్డి నారాయణమూర్తి, లీగల్ సెల్ నాయకులు శ్రీనివాసరెడ్డి కలిసి సిఇఒ ఎంకె మీనాకు వినతిపత్రం అందజేశారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగించాలని వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్ గడువును ఈ నెల 12 వరకు పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాను టిడిపి కోరింది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు సచివాలయంలో మీనాను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల విధుల్లోకి తీసుకుంటున్నారని, 13వ తేది ఓటు వినియోగించుకోవడం వారికి వీలుపడదని తెలిపారు. కాబట్టి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ కొనసాగాలని కోరారు. కొంతమంది ఎన్నికల అధికారులు చేసిన తప్పిదాలు వల్ల ఫారం-12 ఉన్నా ఓటర్లు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఎప్పుడో నొక్కిన బటన్ డబ్బులు ఇప్పటి వరకు పడకపోతే చంద్రబాబుకు ఏమి సంబంధం అని వర్ల రామయ్య మీడియాతో అన్నారు.

దళిత ద్రోహి జగన్

సిఎం జగన్ దళిత ద్రోహి అని వర్ల రామయ్య విమర్శించారు. 'దళితులారా మేల్కొండి' అనే కరపత్రాన్ని టిడిపి కార్యాలయంలో వర్ల విడుదల చేసి మాట్లాడారు. రూ.4,038 కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిల్లి మాణిక్యరావు, సుశీలరావు, అఖిల్ పాల్గొన్నారు.

పోలింగ్ తర్వాతే 'సంక్షేమం'

మొదటిపేజి తరువాయి

వెసులుబాటు ఇచ్చిన ధర్మాసనం దానికి సంబంధించి ప్రచారం చేసుకోవద్దని పేర్కొంది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పరిశీలించిన ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై వివరణ కోరింది. శుక్రవారమే నగదు ఇవ్వకపోతే ఏమవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. బటన్ నొక్కిన తర్వాత ఎన్నిరోజులకు సాధారణంగా నగదు జమచేస్తారు? జనవరిలో పథకాలకు ఇప్పటి వరకు నగదు ఇవ్వని మీకు (ప్రభుత్వానికి) ఒకేసారి ఇంత నగదు ఎలా వచ్చింది? జనవరి నుంచి మార్చి వరకు ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి గురువారం మధ్యాహ్నం మూడు గంటల లోపు సమాధానం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో మధ్యాహ్నం 3.30 తర్వాత ప్రభుత్వాధికారులు ఈ అంశంపై వివరణ ఇచ్చారు. ఈ వివరణపై సంతృప్తి చెందని ఎన్నికల కమిషన్ పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తరువాతే నిధులు విడుదల చేయాలని ఆదేశించింది.

మళ్లీ హైకోర్టుకు..

ఇసి ఆదేశాలను సవాల్ చేస్తూ నవతరం పార్టీ పేరిట హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. ఈ సందర్భంగా పిటిషన్‌దారుని తరపు లాయర్లు వ్యవహరించిన తీరుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారు క్షమాపణలు చెప్పారు. అనంతరం పిటిషన్‌పై విచారించిన హైకోర్టు ఇసికి పలు ప్రశ్నలు సంధించింది. 'హైకోర్టు కన్నా ఎక్కువని భావిస్తున్నారా? న్యాయసమీక్షాధికారం కింద దీనిని చూడాల్సివస్తుంది' అని పేర్కొంది. 2019లో పసుపు కుంకుమతో పాటు ఇతర పథకాలను అమలు చేసినప్పుడు కోడ్ పాటించలేదా? అని ప్రశ్నించింది.

రీ పోలింగుకు తావు లేకుండా ఎన్నికలు : ఇసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో హింస, రీ పోలింగుకు తావు లేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల డిఇఒ, ఎస్‌పిలను శుక్రవారం ఆదేశించారు. ఎన్నికల పోలింగ్‌కు ముందు, చివరి 72 గంటలతోపాటు పోలింగ్ రోజు చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం సిఇఒ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల నుంచి పోల్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి నిశ్శబ్ద కాలం (సైలెన్స్ పీరియడ్) అమల్లోకి వస్తుందని తెలిపారు. ఆ సమయంలో ఎన్నికల ప్రచారానికి తెరపడుతుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎవరూ ఉల్లంఘించకూడదని సిఇఒ పేర్కొన్నారు. చట్ట విరుద్ధమైన సమావేశాలపై నిషేధంతోపాటు 48 గంటల సమయంలో బహిరంగ సభలు నిర్వహించడాన్ని నిషేధిస్తూ సిఆర్‌పిసి సెక్షన్ 144 కింద ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు లౌడ్ స్పీకర్లను అనుమతించకూడదన్నారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఆయుధాలు, మందుగుండు సామగ్రి అక్రమ రవాణాను నిరోధించడానికి పోలింగ్‌కు 3 రోజుల ముందు నుంచి రాష్ట్రం లోపల, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే లారీలు, వాణిజ్య వాహనాలు, తేలికపాటి వాహనాల కదలికలపై గట్టి నిఘా ఉంచినట్లు సిఇఒ తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఓటర్లు ఓటింగ్‌కు రావడానికి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

48 గంటల ముందు బల్క్ ఎస్‌ఎమ్‌ఎస్‌లు పంపడం నిషేధం

48 గంటల ముందు రాజకీయ స్వభావం గల బల్క్ ఎస్‌ఎమ్‌ఎస్‌లను పంపడం నిషేధించినట్లు సిఇఒ తెలిపారు. బల్క్ ఎస్‌ఎమ్‌ఎస్‌లు ఏ ఓటరుకైనా అందితే విచారణ కోసం ఆ మొబైల్ నెంబర్‌ను, అలా వచ్చిన ఎస్‌ఎమ్‌ఎస్‌ను పోలీసులకు పంపాలన్నారు. 48 గంటల వ్యవధిలో ఓటర్లు కానీ ఇతర వ్యక్తులు, స్థానిక గెస్ట్‌హౌస్‌లు, కల్యాణ మండపాలు, కమ్యూనిటీ హాళ్లలో లేరని ఎన్నికల అధికారులు నిర్ధారించుకోవాలని సిఇఒ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో ఆలయాల్లో విశ్రాంతి తీసుకునే పట్టణాల్లోని యాత్రికులు, పర్యాటక ప్రాంతాల్లోని పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పోలింగ్ ఏజెంట్ల నియామక ప్రక్రియపై కీలక ఆదేశాలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌లలో కూర్చునే ఏజెంట్ల నియామక ప్రక్రియపై ఎన్నికల సంఘం శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ ఏజెంట్ల నియామకం పత్రాలను రిటర్నింగ్ అధికారికి ఇవ్వాల్సిన అవసరం లేదని, పోలింగ్ తేదీ రోజు ప్రిసైడింగ్ అధికారికి పోలింగ్ ఏజెంట్ తమ వివరాలు సమర్పించి నేరుగా విధులకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. గతంలో మాదిరి ఏజెంట్లకు సంబంధించి పోలీస్, రిటర్నింగ్ అధికారి వెరిఫికేషన్, ఆమోదం అవసరం లేదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. పోలింగ్ ఏజెంట్ల విషయంలో అధికార దుర్వినియోగం జరగకుండా ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

హైవే కిల్లర్ల ముఠాకు 45 ఏళ్ల జైలు

- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం
- హైకోర్టు కీలక తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

హైవే కిల్లర్‌గా పేరుపొందిన నరహంతక మున్నా ముఠాకు ఉరిశిక్ష విధిస్తూ ఒంగోలు ఎనిమిదో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్షగా మార్పు చేసింది. ఈ మేరకు హైకోర్టు తీర్పు చెప్పింది. యావజ్జీవంలో భాగంగా 45 ఏళ్లు జైలుశిక్ష అనుభవించాలంది. ఈలోగా ముద్దాయిలకు ఏ విధమైన క్షమాభిక్ష పెట్టరాదని స్పష్టం చేసింది. రహదారులపై పెట్రోలింగ్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తీవ్ర ఆక్షేపణ బాధ్యత వహిస్తూ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

హైవేపై పట్టపగలు హత్యలకు పాల్పడేవారిని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని తప్పు పట్టింది. పెట్రోలింగ్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొంది. ఒక్కో మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మరోవైపు విక్టిమ్ పరిహార పథకం కింద బాధిత కుటుంబాలకు పరిహారం ఖరాలు చేసే విషయంలో ప్రకాశం జిల్లా న్యాయసేవాధికార సంస్థ చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు దుర్గాప్రసాదరావు, జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ శుక్రవారం తీర్పు చెప్పారు. ఒంగోలును కేంద్రంగా చేసుకుని ప్రధాన నిందితుడు అబ్దుల్ సమద్ అలియాస్ మున్నా ఆధ్వర్యంలో మరికొందరు ఇనుపలోడుతో ఇతర రాష్ట్రాలకు వెళుతున్న లారీలను లక్ష్యంగా చేసుకుని తనిఖీ అధికారుల అవతారం ఎత్తి దోపిడీలకు పాల్పడేవారు. లారీ డ్రైవర్, క్లీనర్లను తాడుతో ఊపిరాడకుండా చేసి హత్య చేసేవారు. మృతదేహాలను గోనె సంచుల్లో కుక్కి పూడ్చిపెట్టేవారు. లారీని కనబడకుండా చేసేవారు. లారీల్లోని సరుకును దోచుకునేవారు. ఈ ముఠా 13 మందిని హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేల్చారు. ఒంగోలు 8వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు పలువురికి ఉరిశిక్ష, నలుగురికి యావజ్జీవం, ఒకరికి పదేళ్లు, ఇంకొకరికి ఏడేళ్ల శిక్షలు విధిస్తూ 2021న తీర్పు చెప్పింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను హైకోర్టు విచారణ జరిపి పై విధంగా శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. తొమ్మిది మందికి విధించిన ఉరిశిక్షను యావజ్జీవంగా మార్పు చేసింది. కింది కోర్టు ఉరిశిక్ష విధించిన వారిలో ప్రధాన నిందితుడు మున్నా, షేక్ రియాజ్, బత్తుల సాల్మన్, ఏపూరి చిన వీరాస్వామి, సయ్యద్ హిదయతుల్లా ఇతరులు ఉన్నారు.

గెలిపిస్తే పిఠాపురాన్ని అభివృద్ధి చేస్తా

- రోడ్ షోలో పవన్ కల్యాణ్

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

రోడ్ షోలో అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం, పిఠాపురం భవిష్యత్తు కోసం తనను గెలిపించాలని, ఈ నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తానని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ అన్నారు. శుక్రవారం ఆయన కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ నుంచి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధే తన అజెండా అన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తాను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తుంటే యావత్ పిఠాపురం నియోజకవర్గ ప్రజానీకం తనకు అండగా నిలబడినందుకు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి తాను నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధే అజెండాగా, ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేలా పని చేస్తానన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాల రద్దుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. 2047 నాటికి అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, తాగు, సాగునీటి సౌకర్యం కల్పించేందుకు, లా అండ్ ఆర్డర్ పటిష్టపరిచేందుకు కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. సెజ్‌లో పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి నాయకులంతా సమష్టిగా పని చేస్తామన్నారు. ఎన్నికల కోసం రాజకీయాల్లోకి రాలేదని, ఒక తరం భవిష్యత్తు కోసం వచ్చానని పేర్కొన్నారు. రోడ్ షోలో మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూటమి గెలిస్తే పథకాలు ఉండవు

- 'ఫ్యాన్' వస్తేనే సంక్షేమం కొనసాగింపు
- మోడీ సభల్లో ముస్లిం రిజర్వేషన్లను చంద్రబాబు ప్రస్తావించగలరా?
- మంగళగిరి, పుత్తూరు, కడప సభల్లో సిఎం జగన్

ప్రజాశక్తి - యంత్రాంగం

మంగళగిరిలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధాలు నమ్మి మోసపోవద్దని, పథకాలు అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని, చంద్రబాబు గెలిస్తే పథకాలు ఉండవు అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ మరణానంతరం తమను కాంగ్రెస్ ఇబ్బందులకు గురిచేసిందని, కాంగ్రెస్‌కు రాజీనామా చేసి పార్టీ గుర్తు ప్రకటించని రోజుల్లో ఇండిపెండెంట్‌గా బరిలో నిలిస్తే 5.45 లక్షల మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ పేరును అప్రతిష్టపాలు చేయాలని, దేశంలోని అన్ని వ్యవస్థల్ని ఉసిగొల్పిన వారితో చేతులు కలిపిన వారా? వారసులని ఎద్దేవా చేశారు. నోటా కంటే ఓట్లు తక్కువ వచ్చిన పార్టీతో కలిసి, రాష్ట్ర విభజన చేసిన పార్టీలతో జత కట్టాలా అని నిలదీశారు. గుంటూరు జిల్లా మంగళగిరి, చిత్తూరు జిల్లా పుత్తూరు, కడపలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. ముస్లిం రిజర్వేషన్లు మతప్రాతిపదికన ఇచ్చినవి కానేకావని, ఎస్‌సి, ఎస్‌టి, బిసిల్లో పేదలు ఉన్నట్లే ముస్లిముల్లో కూడా పేదలున్నారన్నారు. ఎన్ఆర్‌సి, సిఎఎ వంటి అంశాల్లోనూ మద్దతుగా నిలుస్తానన్నారు. ముస్లిం రిజర్వేషన్లు వ్యతిరేకించే ఎన్‌డిఎ కూటమిలోనే చేరి, కల్లబొల్లి మాటలు, మోసాలతో కూడిన దొంగప్రేమను చంద్రబాబు ఒలకబోస్తున్నారని విమర్శించారు. మోడీ సభలో ముస్లిం రిజర్వేషన్లను చంద్రబాబు ప్రస్తావించగలడా? అని ప్రశ్నించారు. 59 నెలల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. రెండు లక్షల 70 వేల కోట్లు నేరుగా పేదల ఖాతాల్లోకి జమ చేశామని చెప్పారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల బతుకులను మార్చడానికి ప్రయత్నించామని తెలిపారు. ఇది ఓర్వలేని టిడిపి కూటమి అబద్ధపు ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. వారి మాటలు నమ్మవద్దని, గతంలో చంద్రబాబు ఇచ్చిన హామీలల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని వివరించారు. మరల సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి మీ ముందుకు వస్తున్నారని, వారిని ఓడించాలని కోరారు. 93 శాతం ప్రజలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పించామన్నారు. నాడు-నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశామని చెప్పారు. ఇలాంటి విప్లవాత్మకమైన పథకాలు ఎపుడైనా జరిగాయా? అని ఓటర్లను ప్రశ్నించారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ ముగింపు పలికినట్లేనన్నారు. మూడు రోజుల్లో జరగనున్న ఎన్నికలు ఎమ్మెల్యే, ఎంపిలను ఎన్నుకోవడానికి మాత్రమే కాదని, రాబోయే ఐదేళ్ల మీ ఇంటి అభివృద్ధి, పథకాల కొనసాగింపును నిర్ణయించేవన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ.. రాబోయే ఎన్నిక అభివృద్ధిని నిర్ణయిస్తుందన్నారు. చంద్రబాబు సాధ్యం కాని హామీలను గుప్పిస్తున్నారని, ప్రజలు గమనించాలని కోరారు. గుంటూరు ఎంపి అభ్యర్థి కిలారి రోశయ్య మాట్లాడుతూ.. కుబేరులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఎన్నికలు అయ్యాక వాళ్లు కనిపించరని, మీ ముందు ఉండే తనను, లావణ్యను గెలిపించాలని కోరారు.

జూన్ 1 వరకు కేజ్రీవాల్‌కు బెయిల్

మొదటిపేజి తరువాయి

జైల్లో ఉన్నా బయట ఉన్నా పెద్ద తేడా ఉండదని పేర్కొన్నారు. కాగా, కేజ్రీవాల్‌కు జూన్ 4 వరకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోరగా.. ఆ అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జూన్ 2న తిరిగి లొంగిపోవాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన తరువాత మార్చి 21న కేజ్రీవాల్ ను ఇడి అరెస్టు చేసింది. మే 3న విచారణ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌పై విచారణకు సుప్రీంకోర్టు ధర్మాసనం మొగ్గు చూపింది. అయితే, తాము ఎన్నికైన ముఖ్యమంత్రి కేసును పరిశీలిస్తున్నామని, సాధారణ నేరస్తుడి కాదని, సాధారణ ఎన్నికలు ఐదేళ్లకు ఒకసారి మాత్రమే జరుగుతాయని ధర్మాసనం పేర్కొంది. మే 7న విచారణ సందర్భంగా, నిజంగానే మధ్యంతర విడుదలను ఆదేశించినట్లయితే, కేజ్రీవాల్ అధికారిక విధులను నిర్వహించడానికి అనుమతించరాదని ధర్మాసనం మౌఖికంగా సూచించింది. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇడి గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది.

కేజ్రివాల్‌కు బెయిల్‌ను స్వాగతించిన సిపిఎం

కేజ్రివాల్‌కు సుప్రీం కోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో స్వాగతించింది. ఇలా బెయిల్‌ను ఇవ్వడం ద్వారా, లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేజ్రివాల్‌ను అడ్డుకోవాలన్న ప్రయత్నాన్ని కోర్టు భగ్నం చేసిందని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. కేజ్రివాల్ అరెస్టు విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, మోడీ ప్రభుత్వం పన్నిన నీచపుటెత్తుగడలు ఈ తీర్పుతో ఎండగట్టినట్లైందని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

మోడీని సాగనంపండి

మొదటిపేజి తరువాయి

పేదలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు : గఫూర్

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతోనే రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి ప్రధాని నరేంద్రమోడీ ముందు మోకరిల్లారని విమర్శించారు. ఇంజనీరింగ్, ఎంబిఎలు చదివిన గ్రాడ్యుయేట్లు ఉపాది చూపమని అడిగితే బాధ్యతారాహిత్యంగా పకోడీలు అమ్ముకోండని బిజెపి సలహాలు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రశ్నించిన ప్రతిఒక్కరిని మోడీ కేసులతో జైలుకు పంపితే, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని చెప్పు చేతుల్లో పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆమ్‌ఆద్మీ కార్యదర్శి శీలం రమేష్ మాట్లాడుతూ ఢిల్లీలో విద్యావ్యవస్థను అభివృద్ధి చేశారనే కక్షతోనే ప్రధాని మోడీ కేజ్రీవాల్‌ను జైలుకు పంపారని విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎపి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇటీవల ప్రకటించిన టిడిపి, జనసేన మ్యానిఫెస్టోలో ప్రత్యేక హోదాగానీ, విభజన హామీలుగానీ, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాల్సిన ప్యాకేజీలు, నష్టపరిహారం ప్రస్తావన చేయలేదని పేర్కొన్నారు. తొలుత వక్తలను సిపిఎం నాయకులు భూపతి రమణ వేదిక మీదకు ఆహ్వానించారు.

వేదికపై మల్లికార్జున ఖర్గే, సీతారాం ఏచూరి, కాంగ్రెస్ విజయవాడ ఎంపి, తాడికొండ ఎంఎల్ఎ అభ్యర్థులు వల్లూరు భార్గవ్, సుశీల్‌కుమార్, సిపిఎం విజయవాడ సెంట్రల్ అభ్యర్థి సిహెచ్ బాబూరావు, సిపిఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షులుగా వ్యవహరించారు. సభలో కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంటు అభ్యర్థి వల్లూరు భార్గవ, సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వి.కృష్ణ, సిపిఐ నాయకులు జెల్లి విల్సన్, వనజ, దుర్గాభవానీ, కాంగ్రెస్ నాయకులు గురునాథం, నరహరిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ విద్వేష వ్యాఖ్యలు

- ముస్లిం రిజర్వేషన్ కొనసాగిస్తానంటోందంటూ కాంగ్రెస్‌పై అక్కసు
- తెలంగాణలోని నారాయణపేట జనసభలో ప్రధాని మోడీ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

నారాయణపేట జనసభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

ఇప్పటి వరకూ జరిగిన మూడు విడతల పోలింగ్‌లో బిజెపికి ప్రతికూల ఫలితాలు ఖాయం కావడంతో ప్రధాని మోడీ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. దీనిలో భాగంగా తెలంగాణలోని నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యాన జరిగిన జనసభలో ముస్లిములపైనా, కాంగ్రెస్‌పైనా అక్కసు వెళ్లగక్కారు. కులాలు, మతాల పేరిట కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. వినాశకరమైన మతమార్పిడులు, మత రిజర్వేషన్లతో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ తీసుకొచ్చిన సామాజిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశ మూలవాసులైన హిందువులను వదిలి ముస్లిం మైనార్టీలపై ప్రేమ ఒలకబోస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

ముస్లిములకు రిజర్వేషన్ కొనసాగిస్తామని కాంగ్రెస్ చెప్తోందని అక్కసు వెళ్లగక్కారు. కాంగ్రెస్ జాతీయ మాజీ అధ్యక్షులు ఎన్నికలకు ముందు ప్రేమ దుకాణాలు ప్రారంభించి, ఆ తర్వాత మూసేస్తారని వ్యాఖ్యానించారు. మైనార్టీలకు మేలు కలిగించేలా చేస్తున్న పార్టీలను ఓడించాలన్నారు. అమలుకు వీలుకాని వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ వంచిందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దల ముందు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణ, తుంగభద్ర వంటి జీవనదులు ఉన్నా ఈ ప్రాంత భూములకు నేటికీ సాగునీరు అందడం లేదన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్... రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ నేతలు భారీ ప్రాజెక్టుల పేరుతో జేబులు నింపుకున్నారని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ సైతం అదే పని చేస్తోందని, రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆరోపించారు. ఈ సభలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డికె.అరుణ, నాగర్‌కర్నూల్ అభ్యర్థి భరత్ ప్రసాద్, నాయకులు నాగురావు, నామాజీ, బ్రహ్మాచారి, ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి, డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ముస్లిం రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం

- అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధం
- ఎన్నికల ప్రచార సభల్లో చంద్రబాబు

ప్రజాశక్తి - యంత్రాంగం

ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రిజర్వేషన్లు రద్దు చేయడం జరగదని, అవసరమైతే న్యాయస్థానాల్లో పోరాడి రిజర్వేషన్లు కాపాడతామని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి, ఏలూరు, కృష్ణా జిల్లా గన్నవరం, ఒంగోలు, గుంటూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు జగన్ చేసిందేమీ లేదని, రంజాన్ తోఫా, దుల్హన్, విదేశీ విద్య రద్దు చేశారని విమర్శించారు. మక్కా యాత్రకు వెళ్లేవారికి రూ.లక్ష ఆర్థిక సాయం, రూ.ఐదు లక్షలు వడ్డీ లేని రుణాలిస్తామని చెప్పారు. జగన్‌వి చీకటి రాజకీయాలని, జగన్ పొత్తు కేసుల మాఫీ కోసమైతే, మా పొత్తు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావడం కోసమన్నారు. పోలవరం నిర్వాసితులందరికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి అన్ని విధాలా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పోలీసులు సరెండర్ లీవ్‌లను సొమ్ముచేసుకునే అవకాశం ఇస్తామని, శని, ఆదివారాలు వీక్లీఆఫ్ ఇచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. హోంగార్డులకు రూ.18 వేలు వేతనం తామే చేశానని, అధికారంలోకి వచ్చాక రూ25 వేలకు పెంచుతామన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు, పొదుపు సంఘాల యానిమేటర్లకు ఉద్యోగ భద్రత, గోపాలమిత్ర, ఆరోగ్యమిత్ర, బీమా మిత్రలకు న్యాయం చేస్తామని చెప్పారు. జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటించారు. వందరోజుల్లో గంజాయి మాఫియాను ఉక్కుపాదంతో అణిచివేస్తామని చెప్పారు. మీ భూమి మీకు కావాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు.కృష్ణా జిల్లా గన్నవరం వస్తే వరుణుడు కరుణించారని, జోరు వాన కురుస్తున్న లెక్కచేయకుండా ఆడబిడ్డలు రావడం చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. పోలవరం కాలువను తాను తవ్విస్తే.. కాలవ గట్టుపై ఉన్న మట్టి మొత్తం అమ్మేశారని, అదేమని ప్రశ్నిస్తే టిడిపి కార్యాలయాన్ని వల్లభనేని వంశీ తగలపెట్టించారని, సాక్షి గుమస్తా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇపుడు ప్రభుత్వానికి సలహాదారు అయ్యారని, అతను చెప్పినట్టుగానే రాష్ట్రంలో ప్రజా సంపదను లూటీ చేస్తున్నారని ఆరోపించారు.

నూర్బాషా కార్పొరేషన్ ఏర్పాటు

రూ.వంద కోట్లతో నూర్బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముస్లిములను ఆర్థికంగా పరిపుష్టం అయ్యేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. విశాఖలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చంద్రబాబు మాట్లాడుతూ.. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వడ్డీలేని రుణాలను అందిస్తామని, 50 ఏళ్లు నిండినవారికి పింఛను అందజేస్తామని అన్నారు. కడపలో ముస్లిముల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ముస్లింలపై దాడులు జరిగితే సిఎం జగన్ పట్టించుకోలేదని, షాదీఖానాల నిర్మాణం మధ్యలోనే ఆపేశారని, కడపలో హజ్ హౌస్ నిర్మాణం పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ముస్లిం యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని అన్నారు.

దేశ రక్షణకు 'ఇండియా'ను గెలిపించండి

మొదటిపేజి తరువాయి

చేయడానికి రాజకీయాల్లో లేనని, సిద్ధాంతపరమైన రాజకీయాలు తనకు అవసరమని చెప్పారు. బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని విమర్శించారు. ఆదివాసులను అడవులకు, అటవీ ఫలసాయాలకు దూరం చేసి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందన్నారు. గిరిజనులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం ఏకలవ్య పాఠశాలలను తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు నిధులు మంజూరు చేసి నిర్మించామన్నారు. బొబ్బిలి, పార్వతీపురం, మానాపురం రైల్వే బ్రిడ్జిలను అప్పటి రైల్వే శాఖ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ దగ్గరికి వెళ్లి తానే స్వయానా మంజూరు చేయించి తీసుకొచ్చానని, వీటిని ప్రధానమంత్రి మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు తాము చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇందిరా గాంధీ పాలన సమయంలో చేసిన పనులు కూడా వీరే చేసినట్టు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో గుమ్మిడిగెడ్డ మినీ రిజర్వాయకు రెండుసార్లు ప్రణాళిక తయారు చేసి అసెంబ్లీకి పంపిస్తే తిరస్కరించారని, వైసిపి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన పుష్ప శ్రీవాణి ఈ పనులు చేయలేకపోయారని వివరించారు. ఎన్నికల సమయంలో లేనిపోని హామీలు ఇచ్చి ఎన్నికల అనంతరం వాటిని తుంగలో తొక్కుతున్నారన్నారు. బిజెపి, మోడీ విధానాలను వ్యతిరేకిస్తున్న, ప్రశ్నిస్తున్న ముఖ్యమంత్రులపై సైతం లేనిపోని కేసులు పెట్టి కక్షపూరిత రాజకీయాలతో అరెస్టులు చేస్తున్నారని తెలిపారు. సామాన్య ప్రజలకు మోడీ ప్రభుత్వంలో ఏమి న్యాయం జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు. అటువంటి పార్టీతో మన రాష్ట్రంలో టిడిపి పొత్తు పెట్టుకోవడం, వైసిపి తొత్తుగా మారడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే తాను కోరుకున్న ఇండియా వేదిక అభ్యర్థులైన రమణ, అప్పలనర్సలను సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ, సీనియర్ నాయకులు ఎం.కృష్ణమూర్తి, మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

మయన్మార్ శరణార్థులను
బలవంతంగా వెనక్కి పంపొద్దు
భారత్‌కు ఐసిజె విజ్ఞప్తి

న్యూఢిల్లీ : సరిహద్దుల నుంచి మయన్మార్ శరణార్థులను బలవంతగా వెనక్కి పంపవద్దని భారత్‌కు అంతర్జాతీయ న్యాయనిపుణుల కమిటీ (ఐసిజె) విజ్ఞప్తి చేసింది. శరణార్థులను బలవంతంగా వెనక్కి పంపడం నాన్-రిఫౌల్‌మెంట్ సూత్రాన్ని ఉల్లంఘించడమేనని తెలిపింది. మయన్మార్ నుంచి వచ్చిన 77 మంది శరణార్థులను తమ ప్రభుత్వం వెనక్కి పంపిందని ఇటీవల మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ ప్రకటించిన నేపథ్యంలో ఐసిజె ఈ విజ్ఞప్తి చేసింది. కలహాలతో నిండి ఉన్న దేశాల నుంచి వస్తున్న శరణార్థులను వెనక్కి పంపడానికి బదులుగా భద్రతను కోరుకునే వారికి రక్షణ, మద్దతును అందించాలని తెలిపింది. అలాగే మయన్మార్ శరణార్థులపై వివక్ష, శత్రుత్వం లేదా హింసను ప్రేరేపించడం కూడా ఆపివేయాలి లేదా నిషేధించాలని కోరింది.

సాధారణ ఎన్నికలు - 2024
లోక్‌సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు 2024

మీ ఓటరు సమాచార స్లిప్ అందినదా?

లేనిచో బిఎల్‌ఓ ని సంప్రదించండి

ఎన్నికల తేది : 13 మే, 2024

మీ పోలింగ్ స్టేషన్ లొకేషన్ మరియు బిఎల్‌ఓ వివరాలు తెలుసుకోండి
VHA App\electoralsearch.eci.gov.in

కాల్ 1950 టోల్ ఫ్రీ

QR కోడ్‌ను స్కాన్ చేయండి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నేడు కడపకు రాహుల్ గాంధీ

ప్రజాశక్తి - కడప/వేంపల్లె

ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు, ఎంపి రాహుల్ గాంధీ కడపలో పర్యటించనున్నారు. ఉదయం 11:30 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి పిసిసి అధ్యక్షులు షర్మిలతో కలసి హెలికాప్టర్‌లో ఇడుపులపాయకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు వైఎస్ఆర్ ఘాట్‌కు చేరుకుని రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద నివాళు లర్పించనున్నారు. 12:40 గంటలకు కడప విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్ షోగా బయలుదేరి బిల్డప్ వద్దగల పుత్తా ఎస్టేట్ ఆవరణంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — **ఎడ్లపాడు బ్రాంచి (19221)** డోర్ నెం.4-53/1, ఆంధ్రాబ్యాంక్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్డు, ఎడ్లపాడు-522233. ఫోన్: 08647-276108

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులుకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ పేర్కొనబడిన **ఋణగ్రహీతలు / సహపూచీదారులు / తనఖాదారులు / హామీదారులు** నుండి సెక్యూరిటీ క్రెడిటార్ అనగా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు రావలసిన దిగువ పేర్కొనబడిన మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎడ్లపాడు** బ్రాంచి యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన **ది.12-06-2024** తేదీన విక్రయించబడును. ఆస్తుల యొక్క రిజర్వుధర మరియు బయానాలను దిగువ పేర్కొనబడిన ఆస్తుల దగ్గర పేర్కొనబడినవి.

ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు): శ్రీ ముద్దన సీతారామయ్య (అప్లికెంట్), డి.నెం.1-46/2, జగ్గాపురం గ్రామము, ఎడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233. **శ్రీమతి ముద్దన జయలక్ష్మి, భర్త: సీతారామయ్య (కో-అప్లికెంట్),** డి.నెం.1-46/2, జగ్గాపురం గ్రామము, ఎడ్లపాడు మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522233. **హామీదారు(లు): శ్రీ ముత్తవరపు సుబ్బారావు, తండ్రి: రామారావు,** సర్వే నెం. 345, NH-5, మెస్సర్స్ సాయి వెంకట రామ ఆయిల్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్, ఎడ్లపాడు గ్రామము & మండలం, గుంటూరు జిల్లా. **బకాయిసొమ్ము: ది.17-10-2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తము రూ.20,27,548/- (అక్షరాల ఇరవై లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.

స్థిరాస్తి యొక్క వివరములు

పల్నాడు జిల్లా, ఎడ్లపాడు మండలం, జగ్గాపురం గ్రామము, సర్వే నెం.310, డి.నెం. 1-46/2 నందు శ్రీ ముద్దన సీతారామయ్యకు చెందిన 242 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** బజారు; **పడమర:** ముద్దన శ్రీనివాసరావు స్థలము; **ఉత్తరం:** సర్కారు డొంక; **దక్షిణం:** పెల్లూరి హనుమంతరావు స్థలము.

రిజర్వుధర: రూ.43,41,000/- బయానా: రూ.4,34,000/- బిడ్ పెంపుదల: రూ.43,400/-

ఇ-వేలం తేది మరియు సమయం : 12-06-2024, మ॥ 12-00 గం॥ల నుండి సా॥ 5-00 గం॥ల వరకు (10 నిమిషాల అపరిమిత స్వీయ పొడిగింపులతో) ఇ వేలం వెబ్‌సైట్: **www.mstcecommerce.com**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు అందించిన వెబ్‌సైట్ లింక్ అనగా **www.unionbankofindia.co.in / https://www.ibapi.in** నందు సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన ఋణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని ఋణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది.

తేది : 10-05-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఎడ్లపాడు — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ — రింగ్ రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: 0866-2475029, E-mail: iob1067@iob.in

స్వాధీనత ప్రకటన (APPENDIX-IV) (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది:03-01-2023న** జారీ చేసిన డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.31-12-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.3,71,85,385/-** (అక్షరాల మూడు కోట్ల డెబ్బై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేట్ ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: 1. మెస్సర్స్ టర్న్ అప్ ఫుడ్స్ (భాగస్వామ్య సంస్థ), రిజిస్టర్డు చిరునామా మరియు యూనిట్:** డి.నెం.14-179/8, ఆర్.ఎస్.నెం.768/1బి, ప్లాట్ నెం.8, నున్న మ్యాంగో మార్కెట్, విజయవాడ - 521212. **డైరెక్టర్ / హామీదారు: 2. శ్రీ నల్లాల కిశోర్, తండ్రి : త్రిమూర్తులు నల్లాల (పార్ట్‌నర్ / హామీదారు),** డి.నెం.17-1-9/సి, మందా వారి వీధి, పూర్ణానందం పేట, విజయవాడ - 520003 (ఆధార్ కార్డు ప్రకారం). **3. శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర (పార్ట్‌నర్ / హామీదారు/తనఖాదారు),** 10-265, SRI IPL గన్నవరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521101 (ఆధార్ కార్డు ప్రకారం). వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది.08-05-2024న స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి జామీనుదారులకి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను/తనఖాదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా డిమాండ్ నోటీసులో తెలిపిన తేది నాటికీ చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,71,85,385/-** (అక్షరాల మూడు కోట్ల డెబ్బై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండు నోటీసు జారీ చేసిన తర్వాత ఏవైనా జమలు ఉన్నచో తగ్గించబడును. స్వాధీనం చేసుకొన్న తేది నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.4,45,87,929.53 పై** (అక్షరాల నాలుగు కోట్ల నలభై ఐదు లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల ఇరవై తొమ్మిది రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) + చెల్లింపు చేయు తేది వరకు కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్థి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 (వ్యవసాయేతర ఖాళీ భూమి) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర: ఆంధ్రప్రదేశ్ - 522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, వడ్డపల్లి గ్రామం వద్ద సమీప డోర్ నెం.11-5-42, సర్వే నెం.102 (డాక్యుమెంట్ నెం.1617/2021, తేది.17.02.2021) లోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **దక్షిణం :** మండాది శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, **పడమర :** యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **ఉత్తరం :** సర్కారు డొంక.

విస్తీర్ణం : ఎ.1.00 సెంట్లు (4840.00 చ॥గ॥లు)

తేది : 08-05-2024 — అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — **గవర్నర్‌పేట బ్రాంచి - 01451** డి.నెం. 27-18-85, హోటల్ రాజ్‌టవర్స్ దగ్గర కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్స్ / తనఖాదారులు : 1) తుమ్మల జమున (ఋణగ్రహీత), భర్త : పి.ఎస్. ప్రకాష్‌రావు, నెం. 32-42-70, రామాలయం వీధి, మారుతీనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520004. **2) శ్రీ పుత్తబోయిన సూర్యప్రకాశరావు (కో-అప్లికెంట్),** నెం. 32-42-70, రామాలయం వీధి, మారుతీనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520004.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 28-11-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 23-02-2024న** అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 28-11-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

విజయవాడ, గవర్నర్‌పేట, కొత్త మున్సిపల్ వార్డు నెం. 24, పాత మున్సిపల్ వార్డు నెం. 21, డోర్ నెం. 29-3-8 వద్ద గల సత్య లక్ష్మి అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులో ప్లింత్ ఏరియా 896 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఫ్లాట్ నెం. 2కి చెందిన ఆర్‌సిసి రూఫ్డ్ 2 బి.హెచ్.కె. రెసిడెన్షియల్ ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** ఎస్. భాస్కరం గారి ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్. 3, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** మున్సిపల్ రోడ్డు - 43.10 అ॥, **దక్షిణం :** అలుగోజు రామన్న గారి ఆస్తి - 78.00 అ॥, **పడమర :** గోవిందరాజు పూర్ణ చంద్రరావు గారి ఆస్తి - 43.10 అ॥, **ఉత్తరం :** సాంబ్రాజ్య లక్ష్మి గారి ఆస్తి - 78.00 అ॥.

రిజర్వుధర : రూ. 33,06,000/- ఇ.యం.డి. : రూ. 3,30,600/-

తేది : 10-05-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — **కన్నావారితోట బ్రాంచి : 96-1-95** మెయిన్ రోడ్డు, నగరంపాలెం, కన్నావారితోట, గుంటూరు, -522004

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం **పూర్వపు ఆంధ్రాబ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కన్నావారితోట** బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి ది. 04-09-2023 వరకు రావలసిన **బకాయి మొత్తము రూ. 16,45,535/- (అక్షరాలా పదహారు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, ఇతర ఖర్చులను రాబట్టుకొనేందుకు **పూర్వపు ఆంధ్రాబ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కన్నావారితోట** బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 12-06-2024న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ-వేలం ప్రారంభానికి ముందు**

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ రామిశెట్టి శ్రీనివాసరావు, తండ్రి : రామిశెట్టి సుబ్బారావు, డోర్ నెం. 08-12-02, కొండలరావు పేట, నర్సరావు పేట, గుంటూరు జిల్లా - 522601. **2) శ్రీ రామిశెట్టి సుబ్బారావు,** తండ్రి : రామిశెట్టి జనార్ధనరావు, డోర్ నెం. 08-12-02, కొండలరావు పేట, నర్సరావు పేట, గుంటూరు జిల్లా - 522601.

ఆస్తి వివరములు :

ఆస్తి నెం. 1 : నర్సరావుపేట మున్సిపల్ లిమిట్స్ ఏరియా, ప్రకాశ్ నగర్, కంభంపాలెం, పాత వార్డు నెం. 4, కొత్త వార్డు నెం. 12, టి.ఎస్.నెం. 1521, 1522/1, 1522 వద్ద ఎకరా 2.22 సెంట్లు మరియు డి.నెం. 322/డి, 323/బిఎ, 322/ఎ వద్ద ఎకరా 8.49 సెంట్లలోని 2034.65 చ॥గ॥ల స్థలము దానికి చెందిన డోర్ నెం. 12-22-2/21, 12-22-3, 12-22-3/2, 12-3-51, పాత మున్సిపల్ అసిస్‌మెంట్ నెం. 815, కొత్త మున్సిపల్ అసిస్‌మెంట్ నెం. 1024010025, **హద్దులు : తూర్పు :** శారదాంబ థియేటర్ ఆస్తి మరియు మిరియాల వెంకటేశ్వర్లు గారి కుమారుల ఆస్తి, **దక్షిణం :** 40 అ॥ వెడల్పు మున్సిపల్ బజారు, **పడమర :** మున్సిపల్ రోడ్డు, **ఉత్తరం :** దావల శవమ్మ మరియు ఇతరుల ఆస్తి, **మరలా తూర్పు :** సాయి సుధ కన్‌స్ట్రక్షన్‌కి చెందిన బఫర్ జోన్, **మరలా ఉత్తరం :** సాయి సుధ కన్‌స్ట్రక్షన్‌కి చెందిన బఫర్ జోన్, శ్రీ రామిశెట్టి శ్రీనివాసరావు కి గారికి చెందిన స్థలము అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 48.08 చ॥గ॥లు లేదా 40.38 చ॥మీ॥ల స్థలము అందలి 2 చ॥గ॥లు స్థలము కార్ పార్కింగ్ "సిరి ఎస్టేట్స్" అపార్ట్‌మెంట్ నందు ప్లింత్ ఏరియా 1160.98 చ॥అ॥లు (అసలు ప్లాట్‌కి ప్లింత్ ఏరియా), 1525.00 చ॥అ॥లు (డాక్యుమెంట్స్ ప్రకారం ఫ్లాట్‌కి కామన్ ఏరియా) తో ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. 206. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా (అపార్ట్‌మెంట్‌కి శూన్యాకాశము), **దక్షిణం :** గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా (అపార్ట్‌మెంట్‌కి శూన్యాకాశము - 40 అ॥ రోడ్డు), **పడమర :** ఈ ఫ్లాట్‌కి & ఫ్లాట్ నెం. 205కి మధ్య గ్రౌండ్‌కి ఓపెన్ ఏరియా, **ఉత్తరం :** కామన్ కారిడార్ (ఈ ఫ్లాట్ 206కి మరియు ఫ్లాట్ నెం. 207కి)

రిజర్వు ధర : రూ. 28,52,000/- ధరావత్తు : రూ. 2,90,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 29,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.com** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం అధీకృత అధికారి మొబైల్ నెం. **9324502421,** బ్రాంచి **Mail ID: ubin0802425@unionbankofindia.bank**లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6)/రూలు 9(1)క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 06-05-2024 — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
ప్రదేశం : గుంటూరు — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — ADITYA BIRLA CAPITAL — PROTECTING INVESTING FINANCING ADVISING
నమోదిత కార్యాలయం : ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్- 362266
శాఖ కార్యాలయం : ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 40-2-5ఎ, సి.వి.ఆర్. ఛాంబర్, 6వ అంతస్తు, కళానికేతన్ ప్రక్కన, ఎమ్.జి.రోడ్డు, విజయవాడ-520010.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(1)చూడండి)
అనుబంధం IV స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన **ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ **15-11-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. పిలువబడిన **ఋణగ్రహీతలు జరుగుల్ల బంగారు బాబు, జరుగుల్ల ధనలక్ష్మి, భవ్య సాయి క్రీ పాయింట్, నోటీలో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ॥ 19,08,570.00/- (పంతొమ్మిది లక్షల ఎనిమిది వేల ఐదు వందల డెభై రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని తెలపడమైనది. మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని **07 మే, 2024న** దిగువసంతకందారు స్వాధీనపరచుకోవడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రూ॥ 19,08,570.00/- (పంతొమ్మిది లక్షల ఎనిమిది వేల ఐదు వందల డెభై రూపాయలు మాత్రమే)** దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.

ఋణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆంధ్రప్రదేశ్-521301, కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, వార్డు నం.6, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా లో ప్రస్తుతం వలివర్తిపాడు గ్రామం యొక్క రెవెన్యూ వార్డు నం.6, మూల్యాంకనం నం.1068003434, ఆర్.ఎస్.నం.265 లో డో.నం.6/1-16-సి1 ఆస్తి మొత్తం ఆ ఆ ముక్క మరియు పార్సిల్ రెసిడెన్షియల్ సైట్ విస్తీర్ణం 96.8 చ.గ.లు. లేదా 80.93 చ.మీ.లు. తో కలిపి అందులో ఆర్‌సిసి రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం. ఉన్న **హద్దులు : తూర్పు :** జొన్నలగడ్డ వీర ప్రసాద్ ఆస్తి, **పడమర :** ఉమ్మడి బజారు, **ఉత్తరం :** జక్కంపుడి సన్యాసిరావు ఆస్తి, **దక్షిణం :** సప్ప ఎరకమ్మ ఆస్తి.

తేది: 07.05.2024 — **అధీకృత అధికారి**
ప్రదేశం: విజయవాడ — **ఆదిత్యబిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — **గవర్నర్‌పేట బ్రాంచి - 01451** డి.నెం. 27-18-85, హోటల్ రాజ్‌టవర్స్ దగ్గర కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు, విజయవాడ - 520002

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్స్ / తనఖాదారులు : 1) శ్రీమతి వేములపూడి దీక్షిత కృష్ణ, భర్త : ప్రేమ్ కుమార్, డి.నెం. 68-6-5ఎ, రామాలయం వీధి, పటమటలంక, బెంజి సర్కిల్, విజయవాడ - 520010. **2) వేములపూడి హోషిత,** తండ్రి : ప్రేమ్ కుమార్, డి.నెం. 68-6-5ఎ, రామాలయం వీధి, పటమటలంక, బెంజి సర్కిల్, విజయవాడ - 520010. **3) వేములపూడి జోషిత,** తండ్రి : ప్రేమ్ కుమార్, డి.నెం. 68-6-5ఎ, రామాలయం వీధి, పటమటలంక, బెంజి సర్కిల్, విజయవాడ - 520010.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 30-10-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 16-01-2024న** అధీకృత అధికారి సూచనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది.

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 30-10-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

శ్రీ వేములపూడి ప్రేమ్ కుమార్, తండ్రి : వి. రమణ గారి పేరిట విజయవాడ - 520010, పటమట, మున్సిపల్ వార్డు నెం. 32/3, 27ఎ, రామాలయం వీధి, అసిస్ట్ నెం. 262017, ఆర్.ఎస్.నెం. 81 (పాత డోర్ నెం. 68-6-5) డి.నెం. 68-6-5/1 వద్ద మొత్తం విస్తీర్ణం 36 + 55.43 = 91.43 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భవనము దానికి చెందిన గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్స్. **హద్దులు : తూర్పు :** తాడిశెట్టి కోటయ్య గారి ఆస్తి, **దక్షిణం :** రామ కోటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర :** వేములపూడి ప్రేమ్ కుమార్ గారి ఆస్తి, **ఉత్తరం :** వడ్డి చలపతిరావు గారి ఆస్తి.

రిజర్వుధర : రూ. 38,80,000/- ఇ.యం.డి. : రూ. 3,88,000/-

తేది : 10-05-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్రా, Andhra, కార్పొరేషన్ Corporation) — **అస్సెట్ రికవరీ శాఖ,** 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్ అప్పారావు వీధి, విజయవాడ-520001.

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ శాఖ.** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది. 19-02-2024** న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి **ది.30-06-2022** నాటికి **రూ. 9,77,82,419.89 పై** (రూపాయిలు తొమ్మిది కోట్ల డెబ్బై ఏడు లక్షల ఎనభై రెండు వేల నాలుగు వందల పంతొమ్మిది ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. **1(ఎ) కుమారి. మిత్ర విత్తనాలు, ఆసరా. మోదేపల్లి నరసింహారావు, డి.నెం. 6-21-19/1,1వ ఫ్లోర్, ఎవిఎన్‌ర్ కాంప్లెక్స్, 8/2 అరుండల్‌పేట్, గుంటూరు-522002.కుమారి.మిత్ర సీడ్స్ కే ఎస్ ర్ సీడ్స్, డోర్ నం.1-213/డి, కుర్నూతల గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు-522017 1(బి).శ్రీ. మోదేపల్లి నర్సింహారావు (ప్రొప్.)తండ్రి:అచ్చయ్య, డి.నెం.9-96, యెన్‌ర్‌బి హాస్పిటల్ దగ్గర, పెద పరిమి గ్రామం, తుళ్లూరు మండలం, తాడికొండ, గుంటూరు-522236.2(ఎ) శ్రీమతి వెలమ అరుణ భర్త:నరసింహారావు ,ఫ్లాట్ నెం. బి-101, నాగార్జున పార్క్ స్క్వేర్, ఉమా మహేశ్వరి కాలనీ, పట్టాభిపురం, గుంటూరు-522006.2(బి) మిస్టర్. కొండవీటి. శ్రీనివాసరావు, తండ్రి:చినరాజారావు ఫ్లాట్ నం. 401, ఎస్ వి ర్ మైసోనెట్, 4/2లేన్ చంద్రమౌళి నగర్, గుంటూరు-522007.2(సి) శ్రీమతి కే.శివ కుమారి తండ్రి: శ్రీనివాసరావు, ఫ్లాట్ నం.401, ఎస్‌విర్ మైసోనెట్, 4/2లేన్ చంద్రమౌళి నగర్, గుంటూరు, 522007.2(డీ).శ్రీ కేఎస్‌ర్ సీడ్స్ ప్రతినిధి. దాని మేనేజింగ్ పార్టనర్ శ్రీ. కొండవీటి శ్రీనివాసరావు తండ్రి: చినరాజారావు ద్వారా, డోర్ నం.3-29-7/31, ఎన్టీఆర్ స్టేడియంతో పాటు, మెయిన్‌రోడ్, కృష్ణా నగర్, గుంటూరు-522006.**సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు **తేది. 07-05-2024** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** వారికి బకాయి **రూ. 9,77,82,419.89** పై మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్దులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

1. డోర్ నెం.11-4-168 (కొత్త డోర్ నెం- 48-5-233), వార్డ్ నెం-11, టి ఎస్. వద్ద ఉన్న వాణిజ్య ఆస్తి యొక్క భూమి మరియు భవనాలు. నెం.649, రాజాగారి తోట మెయిన్ రోడ్, నాజ్ సెంటర్, గుంటూరు జిల్లా స్థలం విస్తీర్ణం: 52.6 చ.గజాలు (52.60-14.81= 37.79 చ.గ.లు) తర్వాత సైట్ యొక్క వాస్తవ విస్తీర్ణం రోడ్డు విస్తరణ (ప్రాంతాన్ని తీసివేయడం). **కేఎస్‌ర్ సీడ్స్** పేరుతో (ప్రతినిధి. దాని మేనేజింగ్ పార్టనర్, (శ్రీ.కె.శ్రీనివాస్ రావు మరియు (శ్రీమతి.కె. శివ కుమారి) (రిజిడ్ డీడ్. డొక్కు నెం.5767/2012 తేదీ.10-05-2012) మరియు మొత్తం ఆస్తి పరిమితం తూర్పు: ఆస్తి మిట్టపల్లి విజయ్ ఆనంద్ సౌత్: ఆస్తి మిట్టపల్లి విజయ్ ఆనంద్ పశ్చిమం: మున్సిపల్ రోడ్డు ఉత్తరం: ఆస్తి పుల్లగంటి సీతమ్మది.

2. సమీపంలోని డోర్ నెం.4-6-40/2, కొరెటిపాడు, డి.నెం.201, వినాయక్ నగర్, 5వ స్థానంలో ఉన్న నివాస ఖాళీ స్థలం 301.2 చదరపు గజాల (మొత్తం విస్తీర్ణం వాల్యుయేషన్ కోసం పరిగణించబడుతుంది) విస్తీర్ణం లైన్, జయరాజు రోడ్, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, గుంటూరు జిల్లా శ్రీ. ఏం.నరసింహారావు (రిజి. సేల్ డీడ్ నెం.4878 తేదీ.28-10-2013) మరియు మొత్తం తూర్పు సరిహద్దులో ఉన్న ఆస్తి: కాంపౌండ్ గోడ వై. శ్రీనివాస రెడ్డి **దక్షిణం:** ఆస్తి అడపా ప్రసాద్ రెడ్డి మరియు ఇతరులకు చెందినది **పశ్చిమం:** ఆస్తి షేక్ సలామ్ మరియు మునిసిపల్ రోడ్ **ఉత్తరం:** ఆస్తి కె. కృష్ణా రెడ్డి మరియు ఇతరులకు చెందినది.

3. భూమి ప్లాట్ నెం. 2, మునిసిపల్ డోర్ నెం. 5-91-20 (పాత రమణపేట 1వ లేన్) 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు జిల్లా-స్థలం విస్తీర్ణం: 168.1/9 చ. శ్రీమతి వెలమ అరుణ పేరు మీద గజాలు (168-31=137 చదరపు గజాలు రోడ్డు విస్తరణ (ప్రాంతాన్ని తీసివేసిన తర్వాత పక్క అసలు విస్తీర్ణం) గోడ ఎం వీరయ్యకు చెందినది **దక్షిణం:** ఆస్తి పాలడుగు అంజయ్యకు చెందుతుంది, **పశ్చిమం:** ఆస్తి నవ్య అపార్ట్‌మెంట్, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు.

తేది : 07-05-2024 — అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — అసెట్ రికవరీ బ్రాంచ్ విజయవాడ.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — **ప్రాంతీయ కార్యాలయము, మచిలీపట్నం.**

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపినను తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **ది. 17-05-2024, శుక్రవారం, సా॥ 4.00 గంటలకు బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును.** వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. సం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు	స్థూల బరువు (గ్రాములలో)
		శ్రీహరిపురం బ్రాంచి	
1.	022416540003052	కలిదిండి లీల, భర్త : నాగమల్లేశ్వరరావు, పెద్దగొన్నూరు, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా, ఎపి-521329	38.30
		హనుమాన్ జంక్షన్ బ్రాంచి	
1.	020016530000241	దేరంగుల అచ్చయ్య, తండ్రి : ధర్మారావు, డి.నెం. 4-120 మల్లవల్లి గ్రామం, బాపులపాడు (మం) కృష్ణా జిల్లా-521111	6.00

షరతులు : 1)వేలంలో పాల్గొనువారు **రూ. 5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు చెల్లించవలెను. **2)** వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. **3)** ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** వేలంలో పాల్గొను వారు ఆధార్ మరియు పాన్‌కార్డు కాపీలను సమకూర్చవలెను.

ది. 10-05-2024 — సం/- అధీకృత అధికారి

తమిళనాడు మెర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్ — TMB Tamilnad Mercantile Bank Ltd — Be a step ahead in life
నరసారావుపేట్ శాఖ, డోర్ నం.:9-7-40, 9-7-40ఎ & 9-7-41, అరుండల్‌పేట్, పిన్-522601, ఫోన్: 08647-220507.
ఇమెయిల్ ఐడి: narasaraopet@tmbank.in

సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

తేది: 30.04.2024

టు, ఋణగ్రహీత/ తాకట్టుదారులు/ హామీదారులు: **1) శ్రీమతి కొలిమి మజీదా అనిస్** భర్త **శ్రీ కొలిమి గౌస్‌మొహిద్దీన్** మరియు 2-8-26/2, ఏనుగుల బజారు, నరసారావుపేట్-522601, ఆం.ప్ర.
2. శ్రీ కొలిమి గౌస్‌మొహిద్దీన్ తండ్రి కొలిమి మహబూబ్ సాహెబ్, 2-8-26/2, ఏనుగుల బజారు, నరసారావు పేట్-522601, ఆం.ప్ర.

డియర్ సర్/మేడం,

విషయం: **శ్రీమతి కొలిమి మజీదా అనిస్ మరియు శ్రీ కొలిమి గౌస్‌మొహిద్దీన్‌చేత నరసారావుపేట్** బ్రాంచి వద్ద వారిచే **రుణ ఖాతా నం.386700950100100** ద్వారా పొందిన రుణంకు సంబంధించి **సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు.**

*************మీ అభ్యర్థన పై, బ్యాంకు దాని **నరసారావుపేట్** బ్రాంచి ద్వారా సమయానుసారం, షెడ్యూలు-ఎ లో పేర్కొన్న వివరాల ప్రకారం రుణగ్రహీత/రుణగ్రహీతలకు రుణ సదుపాయం మంజూరు చేశాము. మీరు, రుణగ్రహీతలు క్రియేటెడ్ చార్జ్ మరియు బ్యాంకు పేరున అవసరమైన రుణపత్రాలు నిర్వహించి సదరు రుణ సదుపాయలను తిరిగి చెల్లించుటకు చేపట్టి రుణ సదుపాయలను పొందారు. తదుపరి రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులు హామీగా షెడ్యూలు బిలో మరింత వివరంగా సూచించిన ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్స్ డిపాజిట్‌చేయుట ద్వారా తాకట్టుపెట్టారు. సమయానుసారం ఇతర సెక్యూరిటీ పత్రాలు కూడా మరియు రివైవల్ లెటర్స్ మరియు బ్యాలెన్స్ కన్ఫర్మేషన్ లెటర్స్ నిర్వహించుట ద్వారా మీచేత అక్నాలెడ్జిమెంట్ ద్వారా పై రుణ ఖాతాలులో బకాయి ఉంది. తదుపరి రుణ ఖాతా వ్యక్తిగతంగా హామీఇచ్చినప్పటికీ, అనేక పర్యాయాలు కోరినప్పటికీ మీరు రుణగ్రహీత/ రుణగ్రహీతలు అసలు బాకి మరియు దానిపై వడ్డీని చెల్లించలేదు, రుణ ఖాతా సమయానుసారం జారీచేయబడిన అసెట్ క్లాసిఫికేషన్స్‌కు సంబంధించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఆదేశాలు/ మార్గదర్శకాల ప్రకారం **18.04.2024** నాటికి **నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)**గా వర్గీకరించుట జరిగింది. అనేక పర్యాయాలు కోరినప్పటికీ రుణగ్రహీతలు సదరు బకాయిలును తిరిగి చెల్లించుటలో విఫలం మరియు అశ్రద్ధచెందారు. మీరు, రుణగ్రహీతలు, హామీదారులు & తాకట్టుదారులను ఇందుమూలంగా కోరునది ఏమనగా, ఈ నోటీసు తేది నుండి **60 రోజుల్లోగా** బ్యాంకుకు **19.04.2024** నాటికి గల మొత్తాలు **రూ.9,17,619.17పై.లు (రూపాయలు తొమ్మిది లక్షల పదిహేడు వేల ఆరు వందల పందొమ్మిది మరియు పదిహేడు పైసలు మాత్రమే)**ల మొత్తాలను బ్యాంకుకు తిరిగి చెల్లించవలసిందిగా, సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు ద్వారా కోరబడుబడుచున్నది. మీరు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా పై సదరు మొత్తాలపై నెల వారీతో **11.45%** తో తదుపరి వడ్డీని కూడా చెల్లించాల్సి ఉంటుంది.

ఒక వేళ మీరు బ్యాంకుకు బకాయిగల మొత్తాలను దానిపై తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలతోసహా చెల్లించుటలో విఫలం చెందినచో, బ్యాంకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) మరియు ఇతర వర్తించు నియమాల క్రింద వివరించిన అన్ని లేదా ఏవేని హక్కులను బ్యాంకు వినియోగిస్తుంది.

బ్యాంకు ముందస్తు అనుమతిలేకుండా, పై చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు జారీచేయబడిన తరువాత ఇందు దిగువ షెడ్యూలులో మరింత విపులంగా వివరించిన పై సదరు ఆస్తులను దేనినైనా అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా బదిలీచేయుట నుండి మీరు నిషేధింపబడుదురు.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలపై రుణగ్రహీతలు/తాకట్టుదారులు/ హామీదారుల శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. సార్ఫసీ చట్టం యొక్క సెక్షన్ 13(8). సెక్యూర్డ్ అసెట్స్ లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా కొటేషన్లు ఆహ్వానించుట లేదా ప్రజల నుండి టెండరు లేదా ప్రైవేట్ ట్రీటీ కొరకు బహిరంగ ప్రకటన జారీచేయు తేదీకి ముందు ఏ సమయమునైనా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అన్ని ఖర్చులు, చార్జీలు, మరియు వ్యయాలును సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క బకాయిలను చెల్లించినట్లైతే: - సెక్యూర్డ్ క్రెడిటర్‌చేత లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా సెక్యూర్డ్ అసెట్స్ బదిలీచేయబడవు. ఈ సబ్-సెక్షన్ క్రింద అట్టి మొత్తాలను చెల్లించుటకు ముందు ఆస్తుల లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ చేత ఏవేని చర్యలు తీసుకొబడినప్పటికీ, ఇకమీదట అట్టి సెక్యూర్డ్ అసెట్స్ లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపేనా బదిలీచేయుట కొరకు అట్టి సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా ఏ విధమైన తదుపరి చర్యలు తీసుకోబడవు.

చట్టం యొక్క ఏవేని ఇతర వర్తించు నియమాల క్రింద ఇది అవసరమైనట్లుగా అట్టి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలు ప్రారంభించుటకు బ్యాంకు హక్కులతో పక్షపాతంలేకుండా ఈనోటీసు జారీచేయబడినది.

ప్రదేశం: నరసారావుపేట్,
తేది: 30.04.2024

అధీకృత అధికారి, తమిళనాడు మెర్కంటైల్ బ్యాంక్ (నరసారావుపేట్ శాక తరపున)

షెడ్యూలు-ఎ

క్రసం.	ఖాతా నంబరుతో సదుపాయ స్వభావం	మంజూరైన పరిమితి మొత్తాలు (రూ)	రుణపత్రాలు నిర్వహణ తేదీ/ రినెవల్ తేదీ	19.04.2024 నాటికి బకాయి మొత్తాలు (రూ)
1	హౌసింగ్ లోన్ 386700950100100	Rs.10,00,000.00	19-12-2019	Rs.9,17,619.17
			మొత్తం	Rs.9,17,619.17

షెడ్యూలు-బి

శ్రీమతి కొలిమి మజీదా అనిస్ భర్త గౌస్‌మొహిద్దీన్ పేరున ఉన్న పూర్తి ల్యాండ్ 1873.76చ.గ.లు లేదా 1566.68 చ.మీ.లకుగాను 23చ.గ.లు లేదా 19.23చ.మీ.ల విడదీయలేని& సూచించజాలని భాగంతోపాటు గుంటూరు జిల్లా, నరసారావుపేట్ రెవెన్యూ గ్రామం, ఇస్సపాలెం డొంక యొక్క తూర్పు వైపు, సాయిబాబా టెంపుల్ ఈశాన్యం వైపు, సత్తెనపల్లి రోడ్ తూర్పు వైపు డోర్ నం.42/బి, 43/ఇ, 44 వద్దగల "డ్రీమ్ హోమ్" అపార్టుమెంట్ లో 650చ.అ.లు (ఉమ్మడి ఏరియాతో కలిపి) ప్లింత్ ఏరియాతో మూడవ అంతస్తు వద్ద నివాసిత ఫ్లాట్ నం.412 యొక్క ఈక్విటేబుల్ తాకట్టుపై.

గమనిక: పై ఆస్తి శ్రీ కొలిమి గౌస్‌మొహిద్దీన్, ప్రొప్రైటర్: మెసర్స్ ఎస్‌జి ఆనియన్స్ చేత రూ.5.00 లక్షలు పొందిన క్రెడిట్ లిమిట్ (ఓవర్‌డ్రాఫ్టు ఖాతా నం. 38670005090085) కొరకు కొల్లెటెరల్ సెక్యూరిటీగా ఆఫర్‌చేయబడినది.

తేది: 30.04.2024 — సం/- అధీకృత అధికారి, తమిళనాడు మెర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
ప్రదేశం: నరసారావుపేట్ — (నరసారావుపేట్ బ్రాంచి కొరకు)

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ — రింగ్ రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: 0866-2475029, E-mail: iob1067@iob.in

స్వాధీనత ప్రకటన (APPENDIX-IV) (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది:02-01-2024న** జారీ చేసిన డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.01-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.4,19,96,922.38 పై** (అక్షరాల నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేట్ ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: 1. మెస్సర్స్ నట్‌షెల్ డ్రై ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత), రిజిష్టర్డు చిరునామా :** డి.నెం.20-8-124ఎ, నవభారత్ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, అయోధ్య నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520003. **యూనిట్ చిరునామా :** డి.నెం.66-4-27, ఎన్‌టిఆర్ సర్కిల్ దగ్గర, ఎమ్‌జి రోడ్డు, పటమట, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010. **2. శ్రీ కోన ఇమ్మానియేల్, తండ్రి : బాబురావు కోన, (డైరెక్టర్/ హామీదారు),** డి.నెం.20-8/2-4ఎ/1, ఆదినారాయణ వీధి, 6వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ - 520003 (ఆధార్ కార్డు ప్రకారం). **3. శ్రీ కోన సూర్య ప్రకాశరావు, తండ్రి : బాబురావు కోన, (డైరెక్టర్/ హామీదారు),** డి.నెం.20-8/2-4ఎ/1, ఆదినారాయణ వీధి, 6వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ - 520003 (ఆధార్ కార్డు ప్రకారం). **4. శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర,** 10-265, SRI IPL గన్నవరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521101 (ఆధార్ కార్డు ప్రకారం). వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది.08-05-2024న స్వాధీనత** తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి జామీనుదారులకి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను/తనఖాదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా డిమాండ్ నోటీసులో తెలిపిన తేది నాటికీ చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,19,96,922.38/-** (అక్షరాల నాలుగు కోట్ల పంతొమ్మిది లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల ఇరవై రెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. డిమాండు నోటీసు జారీ చేసిన తర్వాత ఏవైనా జమలు ఉన్నచో తగ్గించబడును. స్వాధీనం చేసుకొన్న తేది నాటికి చెల్లించవలసిన బకాయిలు **రూ.4,44,20,942.38 పై** (అక్షరాల నాలుగు కోట్ల నలభై నాలుగు లక్షల ఇరవై వేల తొమ్మిది వందల నలభై రెండు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + చెల్లింపు చేయు తేది వరకు కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్థి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 (వ్యవసాయేతర ఖాళీ భూమి) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర: ఆంధ్రప్రదేశ్ - 522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, వడ్డపల్లి గ్రామం వద్ద సమీప డోర్ నెం.11-5-42, సర్వే నెం.102 (డాక్యుమెంట్ నెం.1611/2021, తేది.17.02.2021) లోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **దక్షిణం :** మండాది శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, **పడమర :** యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **ఉత్తరం :** సర్కారు డొంక.

విస్తీర్ణం : ఎ.1.00 సెంట్లు (4840.00 చ॥గ॥లు)

ఆస్తి నెం.2 (నివాస ఫ్లాట్) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర: ఆంధ్రప్రదేశ్ - 522101, కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిన్న అవుటపల్లి గ్రామం వద్ద సర్వే నెం.151/2 లోని 5178.80 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్ అపార్ట్‌మెంట్ లోని జైత్రి బ్లాక్ క్రింది అంతస్తు నందు 1360 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, సమీప డోర్ నెం.7-134తో గల నివాస ఫ్లాట్ నెం. జెఎ-1 (విస్తీర్ణం 40.00 చ॥గ॥లు మరియు ఫ్లాట్ ఏరియా 896.51 చ॥అ॥లు) యావత్తు ఆస్తి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** మద్దినేని వెంకయ్య గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** మధిర రాము, **పడమర :** మధిర రాము మరియు పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** మద్దినేని వెంకయ్య గారికి చెందిన ఆస్తి.

విస్తీర్ణం : 40.00 చ॥గ॥లు మరియు ఫ్లాట్ ఏరియా 896.51 చ॥అ॥లు.,

తేది : 08-05-2024 — అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

మీ ఓటు వేరేవాళ్లు వేసేశారా?..

పేపర్ బ్యాలెట్ ద్వారా ఓటేయొచ్చు



మీరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసేసరికే మీ ఓటు అప్పటికే వేరేవాళ్లు వేసేశారా? అయితే మీరు మీ ఓటు వేయలేకపోయామని చింతించాల్సిన అవసరం లేదు. మీరు మళ్లీ మీ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. ఇవిఎం ద్వారా కాకుండా.. పేపర్ బ్యాలెట్ ద్వారా మీరు మీ అభ్యర్థికి ఓటు వేయొచ్చు. మీ ఓటును వేరేవాళ్లు వేశారు అని మీకు తెలిసిన వెంటనే.. ప్రత్యేక ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి.. ఓటరు బ్యాలెట్ పత్రాన్ని తీసుకెళ్లి, ఓటేయదలచిన అభ్యర్థి ఎన్నికల గుర్తుపై స్వస్తిక్ ముద్రను వేయాలి. మీరు ఓటు ఎవరికి వేశారో బయటకు తెలియకుండా ఆ బ్యాలెట్ పత్రాన్ని మడిచి కంపార్ట్‌మెంట్ బయటకి వచ్చి ప్రిసైడింగ్ అధికారికి అదజేయాలి. ఆ బ్యాలెట్ పత్రాన్ని టెండర్ ఓటుగా ప్రిసైడింగ్ అధికారి మార్క్ చేసి ప్రత్యేక ఎన్వలప్‌లో వేరుగా ఉంచుతారు. టెండర్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను ప్రిసైడింగ్ అధికారులు ఫారం – 17 బిలో రికార్డు చేస్తారు. దొంగ ఓటరు అని అభ్యర్థి తరపు ఏజెంట్లకు అనుమానమొస్తే.. రెండు రూపాయలు చెల్లించి సవాల్ చేయవచ్చు. అప్పుడు ఆ ఓటరు గుర్తింపు నిర్ధారించడానికి ప్రిసైడింగ్ అధికారి విచారణ జరుపుతారు. ఓటరు గుర్తింపు నిర్ధారణ జరిగితే ఓటేసెందుకు వారికి అవకాశం కల్పిస్తారు. లేకపోతే సదరు వ్యక్తిని ప్రిసైడింగ్ అధికారి పోలీసులకు అప్పగించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తారు.

హిల్ స్టేషన్‌లో ఉత్కంఠ

- రాష్ట్ర ప్రభుత్వంపై ఆపరేషన్ ఆకర్ష్ కమలం కుట్రలు
- సంక్షోభం నుంచి బయటపడ్డ కాంగ్రెస్
- హస్తానికి ఆప్, వామపక్షాల మద్దతు
- బిజెపిపై ప్రజా వ్యతిరేకత
- మోడీ సర్కారుపై ఆపిల్ రైతుల ఆగ్రహం
- మండి స్థానంపై సర్వత్రా ఆసక్తి

జె.జగదీష్



వేసవి రాజధాని హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయం ఆసక్తికరంగా మారింది. కొండలతో విస్తరించి పర్యాటక కేంద్రంగా ఉన్న ఈ రాష్ట్రంలో నాలుగు లోక్‌సభ స్థానాలున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏడో దశ (జూన్ 1)లో ఇక్కడ పోలింగ్ జరగనుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. బిజెపి ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటుండగా, కాంగ్రెస్‌ను సంక్షోభం వెంటాడుతోంది. గత ఎన్నికల్లో నాలుగు స్థానాలకు నాలుగింటినీ బిజెపి సొంతం చేసుకుంది. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్, బిఎస్‌పి ఒంటరిగా పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు ఆప్, వామపక్షాలు మద్దతిస్తున్నాయి. అయితే 2022 నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో 68 స్థానాలకుగాను కాంగ్రెస్ 40, బిజెపి 25, ఇతరులు 3 స్థానాల్లో గెలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాగా ఫిబ్రవరిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్ చేయగా, ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతిచ్చారు. దీంతో కాంగ్రెస్, బిజెపి బలం చెరి సమానం (34 ఓట్లు) అయింది. లాటరీ తీయగా.. అందులో బిజెపికి చెందిన హర్ష్ మహాజన్ పేరు రావడంతో కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఓడిపోయారు.

బిజెపి అవిశ్వాసం కుట్రకు చెక్

దీంతో అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కారుపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బిజెపి పార్టీ రెడీ అయింది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, రాష్ట్రంలో నెలకొన్న ప్రతిష్టంభనకు కాంగ్రెస్ తెరదించింది. ఖాళీ అయిన ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. మరోవైపు తమపై అనర్హతను సవాల్ చేస్తూ ఆ ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తిరిగి ఆ పిటిషన్‌ను వెనక్కి తీసుకుని, బిజెపిలో చేరారు. ఇప్పుడు ఉప ఎన్నికల్లో ఆ ఎమ్మెల్యేలు బిజెపి తరపున పోటీ చేస్తున్నారు.

ప్రధాన అంశాలు

హిమాచల్‌ప్రదేశ్ లో ఆపిల్ రైతుల సమస్య ప్రధానమైనది. ఆపిల్ కు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంపై రైతులు ఆగ్రహంగా ఉన్నారు. అగ్నిపథ్ పథకంపైన కూడా యువకులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్య చర్చనీయాంశంగా ఉంది.

మండిలో 'కింగ్' వర్సెస్ 'రీల్ క్వీన్'

మండి లోక్‌సభ స్థానంలో ఆసక్తికర పోరు నెలకొంది. 'కింగ్' వర్సెస్ 'రీల్ క్వీన్' తలపడుతున్నారు. బిజెపి తరపున బాలీవుడ్ నటి కంగనా రనౌత్ బరిలో ఉండగా, కాంగ్రెస్ నుంచి రాజ కుటుంబానికి చెందిన విక్రమాదిత్య సింగ్‌ను బరిలోకి దిగుతున్నారు. ప్రస్తుతం విక్రమాదిత్య సింగ్ హిమాచల్ రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్, హిమాచల్ పిసిసి అధ్యక్షురాలు ప్రతిభాసింగ్ దంపతుల తనయుడైన విక్రమాదిత్య ఇప్పటికే రెండుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. ఈసారి మండిలో యువనేతనే రంగంలో దించాలని సీనియర్ నేతలు భావించడం వల్ల ఆయన పేరు ఖరారైంది. ఇప్పటివరకు మండి నియోజకవర్గంలో రాజకుటుంబాలదే హవా. 1952 నుంచి రెండు ఉపఎన్నికలు సహా మొత్తం 19 సార్లు ఎన్నికలు జరిగాయి. అందులో 13 సార్లు రాజకుటుంబాలకు చెందినవారే గెలుపొందారు. సిమ్లా రూరల్ అసెంబ్లీ స్థానం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన విక్రమాదిత్యకు మండి లోక్‌సభ నియోజకవర్గం కొత్తేమీ కాదు. విక్రమాదిత్య సింగ్ తండ్రి వీరభద్రసింగ్, ప్రతిభాసింగ్ ఇక్కడి నుంచి ఒక్కొక్కరు మూడు సార్లు గెలుపొందారు. 2021లో మండి లోక్‌సభకు జరిగిన ఉప ఎన్నికల్లో తన తల్లి ప్రతిభా సింగ్ గెలుపు కోసం విక్రమాదిత్య విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గ నాయకులతో విక్రమాదిత్యకు మంచి సంబంధాలు ఉన్నాయి. హిమాచల్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నేత జైరాం ఠాకూర్‌కు మండిలో మంచి పట్టు ఉండడం, ఈ నియోజకవర్గ పరిధిలోని 9 అసెంబ్లీ స్థానాల్లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అన్నింటినీ బిజెపి కైవసం చేసుకోవడం కంగనాకు కలిసివస్తుందని బిజెపి నేతలు అంచనా వేస్తున్నారు.

ఎంపిగా గెలిస్తే...!

పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుంది. నెలకు లక్ష రూపాయల జీతం వస్తుంది. రవాణా ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే భరిస్తుంది. ఏడాదిలో 34 సార్లు ఎంపీతో పాటు ఆయన భార్యకు ఉచిత విమాన ప్రయాణం. ఫస్ట్‌క్లాస్ ఏసీ కోచ్‌లో రైలు ప్రయాణం ఉచితం. రోడ్డు రవాణా అయితే కి.మీ.కి రూ.16 చొప్పున బిల్లు చెల్లిస్తారు.

నియోజకవర్గ కార్యాలయ నిర్వహణ ఖర్చు నెలకు రూ.45 వేలు, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటే రోజుకు రూ.2 వేలు అదనంగా చెల్లిస్తారు. ఫర్నీచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర అవసరాల నిమిత్తం ప్రతి మూడు నెలలకు రూ.75 వేలు అందిస్తారు. అత్యాధునిక వైద్య సదుపాయాలను ఉచితంగా కల్పిస్తారు. పాథాలజికల్ లాబొరేటరీ సౌకర్యం, ఈసీజీ, దంత, కంటి, చర్మ ఆరోగ్య సేవలు ఉచితంగా లభిస్తాయి. ఎంపిగా ఉన్నంత కాలం డిల్లీలో నివాస వసతిని కల్పిస్తారు. తొలిసారి గెలిచిన వారికి రాష్ట్ర ప్రభుత్వ వసతి గహాలను కేటాయిస్తారు. 50 వేల యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు వాడుకోవచ్చు. మూడు టెలిఫోన్లను కేటాయిస్తారు. వాటిని ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చు. ఏడాదిలో 50 వేల ఉచిత కాల్స్, స్మార్ట్ ఫోన్ ద్వారా 3జీ ప్యాకేజీలో అదనంగా 1.50 లక్షల కాల్స్ మాట్లాడుకునే వీలుంటుంది. రిటైరైతే నెలకు రూ.50 వేల పింఛన్ వస్తుంది.

పరుగులు పెట్టి మరీ నామినేషన్

లక్నో : ఎన్నికల వేళ చిత్ర, విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటాయి. నామినేషన్ దాఖలుకు గడువు ముగుస్తుండడంతో ఓ బిజెపి అభ్యర్థి పరుగు పరుగున వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లో జరిగింది. డేరియా నియోజకవర్గానికి ఏడో దశ (జూన్ 1)లో పోలింగ్ జరగనుంది. ఇక్కడి నుంచి బిజెపి అభ్యర్థిగా శశాంక్ మణి త్రిపాఠి గురువారం నామినేషన్ వేశారు. ఆయన తన నియోజకవర్గ ప్రజలతో కలిసి కోలాహలంగా నామినేషన్ వేస్తే వార్తల్లో నిలిచేవారు కాదేమో! ఆయన ప్రచారంలో బిజీగా ఉండి.. గడువు లోపే నామినేషన్ వేద్దామని.. సమయం పావుగంట ఉండటంతో రోడ్డుపై పరుగిత్తుకుంటూ వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన రోడ్డుపై పరుగెత్తుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై త్రిపాఠి మాట్లాడుతూ.. 'నేను కాలేజీ రోజుల్లో మంచి రన్నర్‌గా పేరు తెచ్చుకున్నాను. అది ఇప్పుడు ఇలా కలిసి రావడం విశేషం.' అన్నారు.

భువనగిరిలో జహంగీర్‌కు ప్రజాదరణ

- అన్ని వర్గాల నుంచి స్పందన
- ఇప్పటికే నియోజకవర్గాన్ని చుట్టేసిన సిపిఎం అభ్యర్థి
- పార్టీ, ప్రజా పోరాటాలు, అభ్యర్థిపై విశ్వసనీయతే బలం

(బి రాజశేఖర్)



భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో సిపిఎంకు అన్ని వర్గాల నుంచి ప్రజాదరణ లభిస్తోంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు స్వచ్ఛందంగా సిపిఎంను ఆదరిస్తున్నారు. స్థానిక ప్రజా నాయకునిగా పేరు తెచ్చుకున్న సిపిఎం అభ్యర్థి జహంగీర్ ఇప్పటికే నియోజకవర్గమంతటా ప్రచారం పూర్తి చేశారు. సిపిఎం ముఖ్య నాయకులు, ప్రజా సంఘాలు జహంగీర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సిపిఎంపై విశ్వసనీయత, అభ్యర్థిపై నమ్మకంతో స్థానిక సమస్యలను ప్రజలు చెప్పుకుంటున్నారు. వాటిపై అవగాహన ఉన్న జహంగీర్ ... సమస్యలకు పరిష్కారం, గత ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తున్నారు. భువనగిరిలో సిపిఎం సొంతంగా పోటీచేస్తూ తెలంగాణలోని మిగిలిన 16 లోక్‌సభ స్థానాల్లో ఇండియా బ్లాక్ ప్రధాన పార్టీ కాంగ్రెస్‌కు మద్దతిస్తోంది.

అభివృద్ధి అట్టడుగున

నియోజకవర్గాల పునర్విభజన 2009 ఎన్నికల నుంచి ఉనికిలోకొచ్చిన భువనగిరిలో రెండుసార్లు కాంగ్రెస్, ఒకసారి బిఆర్‌ఎస్ గెలిచాయి. ఈ రెండు ప్రధాన పార్టీలు నియోజకవర్గం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించినా అభివృద్ధిలో అట్టడుగుస్థానంలోనే ఉంది. సంక్షేమం మరుగున పడిపోయింది. దీంతో నియోజకవర్గ ప్రజల్లో నిర్లిప్తత చోటుచేసుకుంది. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల వైఫల్యాలు ప్రస్తుత ఎన్నికల్లో ఎజెండా అవుతున్నాయి. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జీ చెరుపల్లి సీతారాములు తదితరుల పర్యవేక్షణలో సిపిఎం ఎన్నికల ప్రచారం సాగుతున్నది. గత నెల రోజులుగా స్థానికంగా ఉండే సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, యువత జహంగీర్ తరపున ప్రచారం చేస్తున్నారు. మండుటెండల్లోనూ ముందుకుసాగుతున్నారు. ఇప్పటికే అభ్యర్థి జహంగీర్ లోక్‌సభ నియోజకవర్గమంతా చుట్టేశారు. భువనగిరి, ఆలేరు, జనగామ, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం తదితర అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల పర్యటనలు చేశారు. స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరిస్తున్నారు. పరిష్కారాలను చెబుతున్నారు. ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతున్నారు. ఎన్నికల ముందే కాదు ఎన్నికల తర్వాతా తాము ప్రజల్లోనే ఉంటామని స్పష్టం చేస్తున్నారు.



ఇంటింటికీ..

ప్రతిరోజూ ఏదో ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి జహంగీర్ వెళుతున్నారు. ఉదయం, సాయంత్రం ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ఆయా గ్రామాలు, పట్టణాలు, మున్సిపాల్టీ కూడళ్లతో ప్రజలతో కార్నర్ మీటింగ్‌లు పెడుతున్నారు. లోక్‌సభ నియోజకవర్గంలో 18 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని కలిసేందుకు సిపిఎం భారీ ప్రణాళిక రూపొందించింది. బృందాలు ఏర్పాటు చేసింది. ఎన్నికల ప్రచారం కోసమే అని కాకుండా, నియోజకవర్గ వెనకబాటు, అక్కడ నెలకొన్న సమస్యలు, వృత్తులు, రైతులు, కార్మికులు, పరిశ్రమలు, వ్యవసాయ కార్మికులు, సామాజిక తరగతుల పరిస్థితులు, మహిళలు, విద్యార్థులు, యువత, సాగునీటి, తాగునీటి పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నారు.

సమస్యలై ప్రత్యర్థులకు సవాల్

ఎన్నికల్లో గెలవడానికి, డబ్బులు, మద్యం పంపిణీ చేస్తూ, అవకతవకలకు పాల్పడుతున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ అభ్యర్థులకు ప్రజా సమస్యలను ఎజెండా చేస్తూ జహంగీర్ సవాల్ విసురుతున్నారు. భువనగిరి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో బిఆర్‌ఎస్, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నాయనీ, అయినా నియోజకవర్గం ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నిస్తున్నారు. ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీలనూ నిలదీస్తున్నారు. నియోజకవర్గ సమస్యలపై ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులతో ముఖాముఖీ చర్చకు సై అంటున్నారు. ఎన్నికల్లో సిపిఎంను గెలిపించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

కలం బాణాలు

ఎన్డీఎతో ఒరిగిందేమీ లేదు : జగన్

చివరి సన్నివేశంలో
జ్ఞానోదయ పర్వం
మామూలే కద బాసూ
చూడ సినీ సర్వం

ఒక దశాబ్ది మోడీజీ
పల్లకీలు సేవ
ఇపుడేనా కదిలేరా
రాష్ట్ర హక్కుల తోవ?

కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్

రాజీనామా చేయకుండ
రాజీ పడక నిలిచేరు
రాజ్యాంగం సాక్షిగానే
బెయిల్ పోరు గెలిచేరు

చారిత్రక పరిణామం
కేజ్రీవాల్ విడుదల
మోడీ జీ కేమిద్దాం
నాగపూరు చిడతలా?



ఎన్నికల సంఘం విఫలం - పీపుల్స్ డెమోక్రసీ సంపాదకీయం

ఇంతపెద్ద దేశంలో
ఎన్నికలకు ఈసీ
కంగారే పడుతుందా
కేంద్రానికి జడిసి

ప్రజాస్వామ్య ప్రక్రియకే
ప్రాణంకద ప్రజల తీర్పు
తలకిందులు కాకుండా
సుప్రీం చొరవే చూపు

- తె.ర

అరకులో ముక్కోణపు పోటీ

- ఏజెన్సీ అంతటా అప్పలనర్సకు ఆదరణ
- కొత్తపల్లి గీతకు బుద్ధిచెబుతామంటున్న ఆదివాసీలు
- వైసిపి అభ్యర్థి చుట్టూ ప్రతికూలాంశాలు

ప్రజాశక్తి - అరకులోయ, పాడేరు విలేకరులు

దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గాల్లో ఒకటైన అరకు పార్లమెంటు స్థానంలో రసవత్తర పోటీ నెలకొంది. వైసిపి, బిజెపి, సిపిఎం అభ్యర్థుల మధ్య జరిగే ఈ పార్లమెంటు పోరుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ లోక్‌సభ నియోజకవర్గం ఎస్‌టిలకు రిజర్వు చేయబడింది. దీనిలో పాలకొండ, కురుపాం, పార్వతీపురం మన్యం, సాలూరు, అరకు, పాడేరు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని అసెంబ్లీ సెగ్మెంట్లతో కూడి ఉన్న ఈ ఎంపి స్థానంపై నేడు అందరి దృష్టి పడింది. ఇక్కడి నుంచి వైసిపి ఎంపి అభ్యర్థిగా గుమ్మ తనూజరాణి, బిజెపి అభ్యర్థిగా కొత్తపల్లి గీత, సిపిఎం అభ్యర్థిగా పాచిపెంట అప్పలనర్స బరిలో ఉన్నారు. టిడిపి, జనసేన బిజెపి కూటమి నుంచి పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతపై గిరిజనుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వైసిపి నుంచి అరకు ప్రస్తుత ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ కోడలు డాక్టర్ గుమ్మ తనూజరాణి బరిలో ఉన్నారు. ఆమెను చాలా ప్రతికూలాంశాలు వెంటాడుతున్నాయి. రాజకీయాలకు కొత్త కావడం, ఆదివాసీల సమస్యలపై అవగాహన కొరవడటం, వైసిపి ప్రభుత్వంపై ఆదివాసీల్లో ఉన్న వ్యతిరేకత ఆమె విజయావకాశాలపై ప్రభావం చూపనున్నాయి. సిపిఎం అభ్యర్థిగా బరిలో ఉన్న పి అప్పలనర్స అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచీ ఆయన ఉద్యమాల్లో ఉండటంతో ఈ ప్రాంతంలో ఆయనంటే తెలియనివారు లేరు. గిరిజన హక్కులపై ఆయన గట్టిగా గళమెత్తుతారన్న నమ్మకం ఆదివాసీల్లో ఉంది. సిపిఎం అగ్రనేతలు సీతారాం ఏచూరి, బృందాకరత్, వి శ్రీనివాసరావు, పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు వంటివారు అప్పలనర్సకు మద్దతుగా ఏజెన్సీలో చేపట్టిన ప్రచారం కలిసిరానుంది. ముఖ్యనేతలంతా ఏజెన్సీలో పర్యటించిన క్రమంలో ఇండియా బ్లాక్‌లో ఉత్సాహం తొణికిసలాడుతోంది. కేంద్ర మాజీ మంత్రి కిషోర్‌చంద్రదేవ్ కూడా బహిరంగంగా అప్పలనర్సకు మద్దతు తెలపడం సానుకూల అంశమని పలువురు భావిస్తున్నారు.

గీతకు గడ్డు కాలమే

కొత్తపల్లి గీత

బిజెపి ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీతకు ఏజెన్సీ అంతటా గడ్డు పరిస్థితులే కనిపి స్తున్నాయి. ఖుష్బూ వంటి సినీతారలను ప్రచారానికి తీసుకొచ్చి హడావుడి చేసినా గీతను ఆదరించేవారే కరువయ్యారు. ఆమె నకిలీ ఎస్‌టి అన్న ప్రచారం ఏజెన్సీ అంతటా ఉంది. ఆ కుల వివాదంలో చిక్కుకొని హైకోర్టు నుంచి స్టే తెచ్చుకొని ఎస్‌టిగా కొనసాగుతుండడంతో కూటమి నేతలు, కార్యకర్తల్లోనూ అసంతృప్తి నెలకొంది. పలు గ్రామాల్లోని టిడిపి కార్యకర్తలు ఆమెతో ప్రచారానికి సైతం వెళ్లని పరిస్థితులు ఉన్నాయి. దీంతోపాటు ఆమె 2014 నుంచి 2019 వరకు అరకు వైసిపి ఎంపిగా కొనసాగిన కాలంలో ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఏమాత్రమూ పట్టించుకోలేదు. బ్యాంకులను మోసం చేసిన కేసులో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమె వైసిపి నుంచి బిజెపిలోకి జంప్ అయ్యి ఆ పార్టీ తరపున బరిలో ఉన్నారు. రాజకీయ లబ్ధి కోసమే పార్టీలు మారుతూ వస్తున్న ఆమెను ఎవరూ విశ్వసించడం లేదు. గడిచిన ఐదేళ్లలో ఆమె ఏ ఒక్క గిరిజన సమస్యపైనా మాట్లాడలేదు. ఇటీవల టిడిపి నేతలు నిర్వహించిన పార్టీ అంతర్గత సమావేశాల్లోనూ పలువురు నేతలు బిజెపికి ఓటు వేసేది లేదని తేల్చి చెప్పారు. ఇప్పుడు వారంతా ఎటువైపు పనిచేస్తారన్న ఆసక్తి నెలకొంది.

అందరి చూపూ.. అప్పలనర్స వైపు..

పాచిపెంట అప్పలనర్స

ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స వైపు ఇప్పుడు అందరి చూపూ ఉంది. కాంగ్రెస్, సిపిఐ, ఆమ్‌ఆద్మీ, పలు గిరిజన సంఘాల మద్దతు ఆయనకుంది. ఆయన ప్రస్తుతం సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శిగా, ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాల్లో మమేకమయ్యారు. ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. 2008లో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంపుదల కోసం నాటి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఏడు రోజులు నిరాహార దీక్ష చేపట్టారు. 2011 నుంచి ఉమ్మడి విశాఖ జిల్లాలో గిరిజనోద్యమాలకు నాయకత్వం వహిస్తూ వచ్చారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతమంతటా విస్తృతంగా పర్యటించారు. పోలవరం నిర్వాసితుల పక్షాన నిలిచారు. తన ఉద్యమ ప్రస్థానంలో 15 రోజులపాటు జైలు జీవితం గడిపారు. 2013లో హుకుంపేట మండలంలో ఆదివాసీలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని నిర్వహించిన భూ పోరాటంలో కీలకపాత్ర పోషించారు. ఆదివాసీలకు స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని 2010 నుంచి నేటి వరకూ ఉద్యమాలు నడుపుతూ వస్తున్నారు. పారా మెడికల్ సిబ్బంది సమస్యలపైనా, సిహెచ్‌డబ్ల్యుల సమస్యలపైనా ఉద్యమించారు. బోయ/వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ పోరాటాలు చేపట్టారు. బాక్సైట్ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. కాఫీ రైతులు, మాతృభాషా వాలంటీర్ల సమస్యలపైనా ఉద్యమించారు. జిఒ 3 పునరుద్ధరణ కోసం న్యాయ పోరాటం సాగిస్తున్నారు. ఆదివాసీలకు అండగా నిలుస్తున్న సిపిఎంను గెలిపించాలని ఆయన అభ్యర్థిస్తున్న తీరు పలువురిని ఆకట్టుకుంటోంది.

వైసిపి అభ్యర్థి ప్రచారంలోనూ డల్

తనూజరాణి

వైసిపి ఎంపి అభ్యర్థి తనూజరాణి ఉన్నత విద్యావంతురాలైనప్పటికీ రాజకీయాలకు కొత్త. ఈ ప్రాంత సమస్యలపై ఆమెకు అవగాహన లేదు. వైసిపి ప్రభుత్వం తీసుకున్న గిరిజన వ్యతిరేక నిర్ణయాలు ఆమెకు ప్రతికూలంగా మారనున్నాయి. ఆమె ఎన్నికల ప్రచారంలోనూ

గుంటూరు లోక్‌సభకు ఆసక్తికర పోరు

- టిడిపి, వైసిపి ఫలితాలపై ప్రభావం చూపనున్న సిపిఐ

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా ఉన్న గుంటూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. టిడిపి, వైసిపి అభ్యర్థుల గెలుపు మధ్య పోటీ నువ్వా నేనా అన్న చందంగా జరుగుతున్నా.. ఇండియా బ్లాక్ తరపున పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ ఫలితాలను తీవ్ర ప్రభావితం చేయనున్నారు. బిజెపితో పొత్తు వల్ల టిడిపికి కొన్ని సామాజిక తరగతుల ఓటర్లు దూరమయ్యారు.

జంగాల అజయ్‌కుమార్

జిల్లాలో వామపక్షాలకు మంచి పట్టుంది. వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు ఊపిరిలూదిన సిపిఎం, సిపిఐ కలిసి ఇప్పుడు ఇండియా బ్లాక్‌లో భాగస్వామ్యపక్షాలుగా ఉండటం, కాంగ్రెస్ కూడా ఇందులో కీలక భూమిక పోషించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక ఓట్లు ఇండియా బ్లాక్ అభ్యర్థులకు బదిలీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సిపిఐ జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేస్తున్న జంగాల అజయ్‌కుమార్ పోటీ వల్ల వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో గణనీయమైన ఓట్లను సాధించే అవకాశం ఉంది.

పెమ్మసాని చంద్రశేఖర్

డబ్బే ప్రామాణికం


కిలారి రోశయ్య

వైసిపి నుంచి కిలారి రోశయ్య, టిడిపి నుంచి పెమ్మసాని చంద్రశేఖర్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కేవలం డబ్బే ప్రామాణికంగా టిడిపి, వైసిపి అభ్యర్థులు ప్రచారంలో తమదైన శైలి కనబరుస్తున్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ ఆస్తి రూ.5,785 కోట్ల వరకు ఉందని ఎన్నికల అఫిడవిట్‌లో చూపారు. దేశం మొత్తమ్మీద ఇంత ధనిక అభ్యర్థిగా ఆయన రికార్డుల్లోకి ఎక్కారు. ఆయన ఎన్నికల్లో భారీగా ఖర్చుపెడతారన్న ఉద్దేశంతో టిడిపి ఆయనకు లోక్‌సభ టికెట్టు ఇచ్చిందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఏడుగురు అసెంబ్లీ అభ్యర్థులకు కూడా పెమ్మసాని ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిసింది. అలాగే మిర్చితో పాటు అనేక వ్యాపారాలు నిర్వహించే రోశయ్య.. ఎన్‌ఆర్‌ఐ చంద్రశేఖర్‌ను ఢీ కొంటున్నారు. రోశయ్య తాను పక్కా లోకల్ అనే నినాదంతో ప్రచారంలో పాల్గొంటున్నారు. రాజధాని జిల్లాలో వైసిపికి కొంత ప్రతికూలత కనిపిస్తోంది. అమరావతిని అభివృద్ధి చేస్తానని చెప్పిన సిఎం జగన్ 2019 డిసెంబరులో మూడు రాజధానుల ఏర్పాటుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదించడంతో మొత్తం రాజధాని రైతులు తీవ్ర నిరసన తెలిపారు. ఇందుకు వ్యతిరేకంగా రైతులు 1600 రోజులుగా ఉద్యమం నిర్వహించారు.

ఎన్నికల ఫలితాల్లో కీలకంగా రాజధాని అంశం

రాజధాని అంశం కూడా ఈ ఎన్నికల ఫలితాల్లో కీలక భూమిక పోషిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజధాని అమరావతిని సిఎం జగన్ నిర్వీర్యం చేసినా వైసిపి ఎమ్మెల్యేలు ఎవరూ అడ్డుకోలేదని, అందువల్ల వీరికి ఓటమి తప్పదని టిడిపి లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక వైసిపి ఎమ్మెల్యేలపై కూడా వ్యతిరేకత, గ్రూపు రాజకీయాలు వైసిపికి ప్రతికూలంగా మారాయి. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాలపై నిరంతరం పోరాటాలు, ప్రజల మధ్య ఉండే సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ టిడిపి, వైసిపిల అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేయనున్నారు.

లేపాక్షిలో నోట్ల కట్టల కలకలం..!

- ఓ ఇంటి వద్ద బయటపడ్డ డబ్బు సంచులు
- స్వాధీనం చేసుకున్న అధికార పార్టీ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లేపాక్షిలో నోట్ల కట్టల కలకలం రేగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. చిలమత్తూరు నుంచి హిందూపురం వైపునకు శుక్రవారం తెల్లవారుజామున అధికార పార్టీ నేతకు చెందిన ఓ కారు డబ్బు సంచులతో లేపాక్షికి వెళ్తుండగా పోలీసుల వాహనం చూసి ఇందిరమ్మ కాలనీ వైపు మళ్లింది. నాలుగు డబ్బు సంచుల్లో రెండు సంచులు ఓ ఇంటి సమీపంలోని ముళ్లపొదల్లో విసిరేసి వెళ్లిపోయారు. కారులోంచి సంచులు పడేయడం చూసిన రామాంజినమ్మ, స్థానికులు వచ్చి వాటిని తీసుకెళ్లారు. కొద్దిసేపటి తర్వాత డబ్బులు పడేసిన వారు వచ్చి చూడగా సంచులు లేకపోవడంతో స్థానికులను విచారించారు. చివరకు ఇద్దరు మహిళలు ఆ డబ్బును తీసి వేరే చోట పెట్టినట్లు తెలుసుకున్నారు. దీంతో సంచుల్లో ఉంచిన రూ.రెండు కోట్ల వ్యవహారం బయట పడింది. రామాంజినమ్మ, స్థానికులను, స్థానిక వైసిపి నాయకులు బెదరించడంతో వారు ఒక సంచిని తిరిగి ఇచ్చేశారు. రామాంజినమ్మ ఇంట్లో సోదాలు చేయడంతో రూ.60 లక్షలు బయటపడింది. విషయం తెలుసుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్ జ్యోతిక, కానిస్టేబుల్ జనార్ధన్ అక్కడికి చేరుకుని రామాంజినమ్మను విచారించారు. వైసిపికి చెందిన అంజనరెడ్డి, నారాయణ స్వామి, నిసార్ పేర్లను ఆమె చెప్పారు. లేపాక్షి మండలం చోళసముద్రం టోల్‌ప్లాజ వద్ద అధికార పార్టీ ముఖ్య నాయకుడు సుమారు రూ.ఐదు కోట్లను కారులో తీసుకుని వస్తుండగా పోలీసులను గమనించి రోడ్డుపక్కన పడేసి వెళ్లిపోయారు. తిరిగి వచ్చి చూస్తే రూ.50 లక్షల సంచి కనబడకుండా పోయినట్లు తెలుస్తోంది.

ధర్మాన.. గట్టెక్కేనా..?

- గ్రామీణ ప్రాంతాల్లో వైసిపి,టిడిపి పోటా పోటీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు ఈసారి విజయం అంత సులభం కాదనే చర్చ నడుస్తోంది. టిడిపి అభ్యర్థి గొండు శంకర్‌తో గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండ లక్ష్మీదేవికి పార్టీ టికెట్ నిరాకరించడంతో పార్టీలో తీవ్ర అసంతృప్తి జ్వాలలు రేగాయి. ఇండిపెండెంటుగా పోటీ చేయాలని కార్యకర్తలు ఆమెపై తీవ్ర ఒత్తిడి చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు ఏప్రిల్ 16న పలాసలో ఎన్నికల ప్రచార సభకు వచ్చిన సందర్భంలో గుండ దంపతులను బుజ్జగించే ప్రయత్నం చేసినా ఫలించలేదు. తాము క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటామని ప్రకటించారు. టిడిపిలో నెలకొన్న ఈ పరిస్థితులు తమకు అనుకూలిస్తాయని ధర్మాన భావించారు. అందుకనుగుణంగానే గొండు శంకర్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న గార, శ్రీకాకుళం నగరానికి చెందిన కొందరు టిడిపి నాయకులు వైసిపిలో చేరారు. గుండ లక్ష్మీదేవి నివాస ప్రాంతమైన అరసవల్లి నుంచి పెద్దయెత్తున కేడర్ ధర్మాన పక్షాన చేరారు. ఇదే సమయంలో ధర్మానను వ్యతిరేకిస్తున్న వైసిపి ముఖ్య నాయకులు, కేడర్ టిడిపి కండువా కప్పుకున్నారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ అంధవరపు నరసింహం కుటుంబం టిడిపి గూటికి చేరింది. 2004 నుంచి 2012 మధ్య కాలంలో ధర్మాన ప్రసాదరావు తనయుడు రామ్‌మనోహర్‌నాయుడు, అనుచరులు వ్యాపారులను హడలెత్తించారు. కళింగ వైశ్యులు, వర్తకుల్లో ఇప్పటికీ ఆ భయం వెంటాడుతోంది.

శ్రీకాకుళం నగరంలో తీవ్ర వ్యతిరేకత ప్రబలడంతో మంత్రి ధర్మాన 2014 ఎన్నికల్లో 26 వేల ఓట్ల తేడాతో దారుణ పరాభవం చవిచూశారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర మంతటా వైసిపి ప్రభంజనం వీచినా ధర్మాన ప్రసాదరావు 5,777 ఓట్ల స్వల్ప మెజార్టీతో గట్టెక్కారు. శ్రీకాకుళం నగరంలో మాత్రం టిడిపికి వెయ్యి ఓట్ల ఆధిక్యం లభించింది.

ధర్మాన పని తీరుపై అసంతృప్తి

శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలో శ్రీకాకుళం, గార మండలాలు ఉన్నాయి. వైసిపి లెక్కల ప్రకారం టిడిపికి పట్టున్న గార మండలంలో ఈసారి 50 శాతం ఓట్లు తమకు పడతాయని వారు అంచనా వేస్తున్నారు. శ్రీకాకుళం రూరల్ మండలంలో తమకు ఢోకాలేదని వైసిపి నాయకులు చెప్తున్నారు. శ్రీకాకుళం అర్బన్‌లోనే తమకు వ్యతిరేకంగా ఓటింగ్ జరుగుతుందనే గుబులు వైసిపి కేడర్‌లో ఉంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అభివృద్ధి జాడలే కనిపించడం లేదు. ప్రధానంగా ఈ ఐదేళ్ల కాలంలో గార మండలానికి సాగునీరందక పంటలు సక్రమంగా పండని పరిస్థితి నెలకొంది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో కేంద్రంలోని కోడిరామ్మూర్తి స్టేడియాన్ని కూలగొట్టి కొత్తగా నిర్మాణం చేపడతామని చెప్పినా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస వరకు రోడ్డు విస్తరణ పనులను అర్ధాంతరంగా ఆపేసి ప్రయాణికులకు తీవ్ర కష్టాలను మిగిల్చారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో పాటు ధర్మాన పని తీరుపైనా వ్యతిరేకత ఉండటంతో గెలుపు సమీకరణాలు క్లిష్టతరంగా మారాయన్న చర్చ నియోజకవర్గంలో సాగుతోంది.

అసంతృప్తితో సక్రమంగా పనిచేయని కేడర్

మంత్రి ధర్మాన ప్రసాదరావు గెలుపు కోసం కేడర్ సీరియస్‌గా తీసుకోవడం లేదనే చర్చ నడుస్తోంది. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు తమతో డబ్బులు ఖర్చు చేయించి తమకు ఎటువంటి ప్రయోజనం చూపలేదనే ఆవేదన శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఇన్‌ఛార్జుల్లో నెలకొంది. ధర్మాన ముఖ్య అనుచరుడు ఒకరు కార్పొరేషన్‌లోని అన్ని కాంట్రాక్టు పనులు, ఇతర వ్యవహారాలు చక్కపెడుతుండటంతో డివిజన్ ఇన్‌ఛార్జులు లోలోపల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం నగర పార్టీలో ముఖ్య నాయకుడొకరు ఆరు డివిజన్ల పరిధిలో అంగన్వాడీ, వలంటీర్ల పోస్టులను అమ్ముకున్నారన్న ఆరోపణలతో పార్టీకి అప్రతిష్ట వచ్చింది. శ్రీకాకుళం నగరంలో ముఖ్య నేతగా ఉన్న ఓ మున్సిపల్ మాజీ ఛైర్మన్‌కు ఎమ్మెల్సీ పదవి రాకుండా ధర్మాన చేశారన్న కోపం ఆమె వర్గం కేడర్‌లో నెలకొంది. వారంతా అన్యమనస్కంగానే పనిచేస్తున్నారు. పరిస్థితులు తారుమారు కావడంతో ధర్మాన శిబిరంలో ఆందోళన మొదలైంది. దీంతో ప్రలోభాలు, పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రధానంగా దృష్టి సారించారు.

'కార్మికవర్గానికి ద్రోహమే!'

- మళ్లీ అధికారానికి వస్తే వైజాగ్ పోర్టునూ అమ్మేస్తుంది
- కోడ్‌ల పేరిట ట్రేడ్ యూనియన్ చట్టాలకు తూట్లు
- గత పదేళ్ల బిజెపి పాలనపై 'ప్రజాశక్తి'తో సిహెచ్ నరసింగరావు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

గడిచిన పదేళ్లలో దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం తప్ప కార్మికవర్గానికి, ప్రజలకూ మోడీ పాలనలో ఎలాంటి మంచీ జరగలేదు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా కార్మికవర్గ అనుకూల విధానాల కోసం అనేక పోరాటాలు జరిగాయి. జరగబోయే 2024 ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వంపై పోరాడే 'కార్మిక, కర్షక శక్తులను కూడగట్టే ప్రత్యామ్నాయం దేశానికి అవసరం అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు అభిప్రాయపడ్డారు.

ప్రజాశక్తికి ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ ముఖ్య భాగాలు

కార్మికవర్గానికి గత బిజెపి పదేళ్ల పాలన ఎలా వుంది?

'సర్వ సంపదలు సృష్టించేది శ్రామిక వర్గం. ఈ శ్రామిక వర్గానికి గత పదేళ్లలో బిజెపి తీవ్ర ద్రోహం చేసింది. దేశాన్ని పరిపాలించేందుకు అవకాశం ఇస్తే దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అదానీకి అప్పగించడానికి కుట్ర చేస్తూ ఉంది. గంగవరం పోర్టుతోపాటు కృష్ణపట్నం పోర్టులోనూ కార్మికులను బెదిరింపులకు పాల్పడుతోంది. బిజెపి మరలా అధికారంలోకి వస్తే గంగవరం పోర్టు మాదిరి విశాఖ పోర్టును కూడా కార్పొరేట్లకు కట్టబెడుతుంది. గంగవరంలో ఆదానీని అడ్డం పెట్టుకుని స్టీల్‌ప్లాంట్‌ను పూర్తిగా నాశనం చేయాలని చూస్తోంది. విశాఖ ఉక్కుకు కొకింగ్ కోల్ రాకుండా గత నెల రోజుల నుంచీ అడ్డుపడి కొకింగ్ కోల్ డిపార్టుమెంట్‌ను నిర్వీర్యం చేస్తున్నది. దేశంలో అన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలనూ నాశనం చేస్తోంది. గతంలో హిందుస్థాన్ జింక్‌ను వేదాంతకు అమ్మి దాన్ని మూసివేయించింది.

కార్మికవర్గం ఈ ఎన్నికల్లో ఏ విధంగా వ్యవహరిస్తుంది?

సిఐటియు కార్మికవర్గాన్ని రాజకీయంగా చైతన్యం చేయాలని కృషి చేస్తోంది. వర్గ పోరాటమే సిద్ధాంతంగా కార్పొరేట్లకు వ్యతిరేక ఉద్యమాలను నడిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక మైత్రిని కొనసాగించింది. రాష్ట్రంలో సమరశీల పోరాటాలను నిర్వహించింది. అంగన్‌వాడీలు, మున్సిపల్, ఆశా, సమగ్రశిక్ష, మిమ్స్, రాజమండ్రి పేపర్ మిల్లు తదితర పోరాటాల్లో కీలకపాత్ర వహించింది.

కార్మిక హక్కుల అమలు తీరెలా వుంది?

బ్రిటీష్ కాలం నుండి కార్మికవర్గం పోరాడి తెచ్చుకున్న 29 చట్టాలను బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లుగా మార్చింది. పాత చట్టాలకు విలువ లేకుండా చేసింది. కార్మికులు ఒకరోజు సమ్మె చేస్తే రెండు రోజుల జీతం కట్ చేస్తున్నారు. నాయకులను జైళ్లలో పెడుతున్నారు. యూనియన్‌లను రద్దు చేస్తున్నారు. వాటికి వ్యతిరేకంగా పోరాడకపోతే ఉన్న హక్కులన్నీ పోయినట్టే. పార్లమెంట్‌లో నాలుగు లేబర్ కోడ్‌లు, మూడు రైతు చట్టాలు, మోటార్ చట్టం, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ చట్టం, అన్నింటినీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా మార్చేసింది. పార్లమెంట్‌లో 23 మంది వైసిపి, టిడిపి ఎంపిలు ఉన్నా సరే ఈ అన్ని చట్టాలకూ ఓటు వేసి ఆమోదించారు.

రాష్ట్రంలో పరిస్థితి ఏంటి?

రాష్ట్రం విడిపోయిన ఈ పదేళ్లలో రెండు ప్రభుత్వాలు మారాయి కాని షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల కనీస వేతనాలను సవరించలేదు. గౌరవ వేతనం పేరిట అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వమే తీవ్రంగా దోపిడీ చేస్తోంది. వారి న్యాయమైన కోర్కెలను తీర్చాలంటూ ఆందోళనలు చేస్తే అటు చంద్రబాబు హయాంలోనూ, ఇటు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనూ నిర్బంధాలు, హౌస్ అరెస్టులు తప్పలేదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను తు.చ. తప్పక అనుసరిస్తున్న రాష్ట్రంలోని వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట కార్మికుల్ని, ఉద్యోగుల్ని తీవ్ర ఇబ్బందులపాల్జేస్తోంది. యజమానుల పక్షానే ఉంటాం, పోరాటాలు చేసేటప్పుడు జీతాలు పెంచకూడదనే ప్రపంచ బ్యాంకు సిద్ధాంతాన్ని అమలు చేయడం, కార్మికులకు జీతాలు పెంచకుండా అడ్డుకోవడం, కొత్తగా సంఘాలు పెట్టకుండా అడ్డుకోవడం, కార్మిక సంఘాల నాయకులను చర్చలకు రానివ్వకుండా చేయడం ఇందులో భాగం. యాజమాన్యాలు అన్ని చోట్లా ఈ విధానాలను అమలు చేస్తున్నాయి.

గంగవరం పోర్టులో యాజమాన్యం ఇప్పుడు ఆదానీ గానీ, గతంలో యజమాని రాజు గానీ బయట నాయకులను రానివ్వం అంటున్నారు. ఒకప్పుడు జాతీయ నాయకులందరూ ట్రేడ్ యూనియన్‌ల నుంచి వచ్చినవారే. అఖిల భారత స్థాయిలో పలు యూనియన్లకు నాయకత్వం వహించినవారే. సుభాస్ చంద్రబోస్ టాటా కంపెనీకి ట్రేడ్ యూనియన్ నాయకుడు. జ్యోతిబసు రైల్వే నాయకులు, వివిగిరి జ్యూట్ మిల్లు నాయకులు. ఇలా ట్రేడ్ యూనియన్ చట్ట ప్రకారం కార్మికులు కాని నాయకులు 50 శాతం వరకు ఉండవచ్చు. ఈ రోజు కార్పొరేట్ కంపెనీలు ఈ చట్టాలన్నిటినీ నిరాకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలకు అండగా ఉండటం వల్ల కార్మికవర్గంనకు ఉన్న హక్కులపై తీవ్రమైన దాడి జరుగుతోంది. దాన్ని ప్రతిఘటించాల్సిందే!

ఈ ఎన్నికల్లో కార్మికవర్గ కర్తవ్యమేమిటి?

దేశంలో ఇప్పటికే బిజెపి ఓటమి స్పష్టమవుతోంది. మన రాష్ట్రంలో కూడా బిజెపిని, దానితో జతకట్టిన టిడిపి, జనసేను, కార్మికుల్ని, ఉద్యోగుల్ని తీవ్ర ఇక్కట్లపాల్జేసిన నిరంకుశ వైసిపిని ఓడించాలి. నిరంతరం కార్మికులు, ఉద్యోగులు, ఇతర కష్టజీవుల కోసం పనిచేస్తున్న సిపిఎం, వామపక్షాల అభ్యర్థులను గెలిపించాలి. లౌకిక ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తున్న ఇండియా వేదిక పార్టీలకు ఓటు వేయాలి.

సంపాదకీయం

భయం.. భయం...

ఎన్నికల ఫలితాలు తాము ఊహించిన విధంగా బిజెపికి అనుకూలంగా ఉండవన్న భయాలు అటు కమలనాథులనూ ఇటు కార్పొరేట్లనూ గజగజ వణికిస్తున్నాయి. ఫలితంగా మొదటి విడత పోలింగ్ అనంతరం ప్రధానమంత్రి సైతం తన స్థాయిని మరచి ప్రతిపక్షాలు అధికారానికి వస్తే మంగళసూత్రాలు గుంజుకుంటారనీ, సంపదను మైనార్టీలకు కట్టబెడతారంటూ ఊరూరా విద్వేష వ్యాఖ్యలు చేశారు. రెండో విడత ముగిశాక తన అనుంగు మిత్రులైన అదానీ, అంబానీల పైనే వారు కాంగ్రెస్‌కు ట్రక్కులనిండా డబ్బు తీసుకెళ్లి ఇచ్చారని బహిరంగంగా ఆరోపించే స్థాయికి వెళ్లారు. మూడో విడత పోలింగ్ జరిగిన రోజునే హర్యానాలోని బిజెపి ప్రభుత్వానికి మద్దతునిచ్చిన ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు తమ సపోర్ట్ ఉపసంహరించడంతో అది మైనారిటీలో పడింది. మరోవైపున ఇటువంటి అనుమానాలవల్ల స్టాక్ మార్కెట్ కూడా అతలాకుతలం అవుతోంది. గురువారం ఒక్కరోజునే 7.30 లక్షల కోట్ల రూపాయల విలువ చేసే సంపద ఆవిరైందంటే ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో బోధపడుతుంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.400 లక్షల కోట్ల నుంచి రూ.393.73 లక్షల కోట్లకు పడిపోగా అన్ని మార్కెట్ సూచీలు రోజంతా నష్టాల వైపే పరుగులు తీశాయి. మొత్తమ్మీద నరేంద్ర మోడీ నాయకత్వాన సాగుతున్న కార్పొరేట్ మతతత్వ కూటమి పాలన తుది ఘడియలకు చేరుకుంటోందన్న సంకేతాలు అన్ని వైపుల నుండీ కానవస్తున్నాయి.

లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లను సాధించడమే లక్ష్యమని ఊదరగొడుతూ బిజెపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. పది సంవత్సరాల పదవీ కాలంలో నరేంద్రమోడీ పెద్దఎత్తున దేశ విదేశీ కార్పొరేట్లకు అనుకూల విధానాలు అమలు చేసినందుకు ప్రతిఫలంగా కార్పొరేట్ మీడియాలో ఇప్పటికీ ఆ ప్రచారమే హోరెత్తిస్తోంది. అయితే, ఒక్కో విడత పోలింగ్ ప్రక్రియ ముగిసే కొద్దీ మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి అంత సీన్ లేదన్న విషయం లోకానికి స్పష్టమౌతూ వచ్చింది. దానికి తగ్గట్టుగానే ప్రధానమంత్రి, ఆయన సహచరుల ప్రచారశైలి కూడా మారుతూ వచ్చింది. నిజానికి తమ పదేళ్ల పాలనలో దేశానికి ఏం మేలు చేశారో ప్రజలను ఎంతలా ఆదుకున్నారో చెప్పి మరో ఐదేళ్లలో ఇంకేమేం చేస్తారో వారు వివరించి వుండాల్సింది. కానీ పదేళ్ల బిజెపి పాలనలో దేశంలో పేదల జీవనం కష్టంగా మారింది కనుక దీనిపై ఎన్నికల ప్రచారంలో మోడీ పరివారం మాట్లాడటం లేదన్నది సుస్పష్టం. ఆశ్రిత పెట్టుబడిదార్లకు దోచిపెట్టడం మినహా ఈ సర్కారు చేసిందేమీ లేదు. నల్లధనం లేకుండా చేస్తానని చెప్పిన ప్రధాని ఇప్పుడు అదానీ, అంబానీ కాంగ్రెస్‌కు నల్లడబ్బు ఇస్తున్నారని చెబుతున్నారంటే దేశంలో ఇంకా నల్లడబ్బు ఉందని ఆయనే ఒప్పుకున్నట్టు కదా! మరి అంత డబ్బు చేతులు మారుతుంటే తమ పాలనలో సమర్ధవంతంగా పని చేస్తోందని చెప్పే ఇడి ఏంచేస్తుందో ప్రధాన మంత్రే చెప్పాలి.

ఉత్తర భారతదేశంలో ప్రధానంగా యుపి, బీహార్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ఇండియా వేదిక పార్టీల మధ్య సర్దుబాట్లు కుదిరినందున బిజెపి వ్యతిరేక ఓటు గరిష్టంగా పూల్ అవుతున్న నేపథ్యంలో 'ఇండియా' పార్టీల సీట్ల పెరుగుదల, బిజెపి దిగజారుడు ద్యోతకమవుతోంది. కేరళ, తమిళనాడుల్లో కమలం ఖాతా తెరవబోదనీ, కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా లాంటి రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు తగ్గుతాయని ఇప్పటికే తేలిపోయింది. ప్రస్తుతం దేశ ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఏ భావోద్వేగాలకూ అంతలా గురి కాకుండా గత పదేళ్ల మోడీ పాలనలో పెరిగిన ధరలు, దిగజారిన ఉపాధి, తరిగిన కొనుగోలు శక్తి వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. సిఎస్‌డిఎస్- లోక్‌నీతి వంటి సర్వేలూ దానినే సూచించాయి కూడా! సోమవారం జరగనున్న పోలింగ్‌లోనూ బిజెపికి ఆశించినన్ని సీట్లు దక్కడం కష్టమని తేలిపోతోంది. దేశంలో ఇండియా వేదిక పార్టీలదే గెలుపని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం ఏర్పాటవుతుందన్న అశాభావం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం దేశంలో మరిన్ని మార్పులు చోటు చేసుకోవచ్చు.

మహనీయుల మాట

ఆలోచన..ముఖ్యంగా స్వంత ఆలోచన..ఒక విప్లవాత్మకమైన గుణం. అంతేకాదు, తప్పనిసరిగా ఉండాల్సిన గుణం. నేను ఒక మానవుణ్ణి. మానవుడే కేంద్రంగా మానవత్వం కోసమే పని చేస్తాను.

- భగత్‌సింగ్



అష్టవంకరలు తిరుగుతున్న రాష్ట్ర రాజకీయాలు

విశ్లేషణ

వి.రాంభూపాల్

ఎన్నికలు దగ్గర పడేకొద్దీ ఎ.పి రాజకీయాలు అష్టవంకరలు తిరుగుతున్నాయి. గతంలో మోడీని, ఆయన పార్టీని తీవ్రంగా దూషించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఇప్పుడు పోటీలు పడి కీర్తిస్తున్నారు. ఈ ఐదేళ్ళలో కేంద్రం అమలు చేసిన అన్ని వినాశకర బిల్లులను గుడ్డిగా బలపరిచిన జగన్‌మోహన్‌రెడ్డి నేడు ఆ సర్కారును నిష్టుర మాడుతున్నారు. తమ అవసరాల కోసం గత పదేళ్ళుగా ఆంధ్రప్రదేశ్ లోని మూడు పార్టీలను పొత్తు, తొత్తు పార్టీలుగా వాడుకున్న బిజెపి నేతలు ఏ రోటికాడ పాట ఆ రోటికాడ పాడుతూ ఎన్నికల రంగస్థలాన్ని రక్తికట్టిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల గోదా ప్రధాన పార్టీల నాయకుల వ్యక్తిగత విషయాలతో మేఘావృతమై, వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన విషయాలతో చిరుజల్లుల్లా ప్రారంభమై...వరాల మ్యానిఫెస్టోల ఈదురుగాలులతో, రాజకీయ విధానాల ఉరుములు, మెరుపులతో నేడు ఉధృతంగా వీస్తున్నది. భానుడు కొంత చల్లబడినా, మరో నాలుగు రోజుల పాటు ఎన్నికల వేడి మరింత తీవ్రంగా ఉండొచ్చు. ఎంత దాచాలనుకున్నా దాగకుండా కేంద్ర ప్రభుత్వ విధానాలు, వాటి పట్ల వైసిపి, టిడిపి, జనసేన వైఖరులు చర్చనీయాంశమయ్యాయి.

రాష్ట్ర విభజన జరిగి పదేళ్ళు పూర్తయింది. విభజన చట్టంలోని అన్ని హామీలను అమలు చేస్తామని బిజెపి, ఆ హామీల అమలు, రాష్ట్రాభివృద్ధి కోసమే బిజెపితో దోస్తీ అని టిడిపి, వైసిపిలు ఈ పదేళ్ళ కాలాన్ని గడిపాయి. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, కడప ఉక్కు పరిశ్రమ, రైల్వే జోన్, పోలవరం పూర్తి, రాజధాని నిర్మాణం లాంటి కీలకమైన ఏ ఒక్క హామీ అమలు కాకపోగా ప్రస్తుత ఎన్నికల్లో ఈ పార్టీలు వాటి ప్రస్తావన కూడా చేయకుండా దాటవేస్తున్నాయి. రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా మోడీ మోసం చేశారని చంద్రబాబు, ప్రత్యేక హోదా ఇవ్వని బిజెపి పాచిపోయిన లడ్డూల్లాంటి ప్యాకేజీలు ఇస్తోందని పవన్ కళ్యాణ్ ఐదున్నర సంవత్సరాల క్రితం తీవ్రంగా విమర్శించారు. ఈ ఎన్నికల్లో తిరిగి అదే బిజెపితో వీరు జట్టు కట్టి మోడీని అమితానందంతో కీర్తిస్తున్నారు. ఏం సాధించడానికి ఈ దోస్తీ చేస్తున్నారో అటు టిడిపి, ఇటు జనసేన రాష్ట్ర ప్రజలకు చెప్పలేకపోతున్నాయి. వ్యవసాయ నల్లచట్టాలు, విద్యాహక్కు, విద్యుత్ చట్టం లాంటి అనేక వినాశకర బిల్లులను పార్లమెంట్‌లో ఏ మాత్రం ప్రశ్నించకుండా అన్నింటికీ జీ హుజూర్ అంటూ వైసిపి బలపరచింది. వ్యవసాయం, విద్యుత్, విద్య, పన్నుల లాంటి అనేక అంశాల్లో రాష్ట్రాల హక్కులను కేంద్రం కాలరాస్తుంటే మాట్లాడని జగన్...తన పాలనను మోడీ విమర్శిస్తున్నందుకు గింజుకుంటున్నారు. ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు, పోలవరం ప్రాజెక్టుల కోసం బిజెపితో జత కట్టారా? అంటూ టిడిపి, జనసేన పార్టీలను ప్రశ్నిస్తున్నారు.

ఈ మూడు పార్టీలు తమ పట్ల ప్రేమతోనో, తమ విధానాలు నచ్చో బలపరచడంలేదనే విషయం బిజెపి నేతలకు స్పష్టంగా తెలుసు. అందుకనే ఈ పార్టీల నేతల గురించి తమతో వున్నప్పుడు ఒకరకంగా, లేనప్పుడు మరో రకంగా మాట్లాడుతూ రాష్ట్రానికి బిజెపి తీరని అన్యాయం చేస్తున్నది. జగన్ మంత్రివర్గం అవినీతిపరమైనది. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే జైలుకు పంపుతామని అమిత్‌షా ఒకవైపు బెదిరించడం, మరోవైపు జగన్ పేరు ఎత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం నూరు శాతం అవినీతి ప్రభుత్వం అని మోడీ విమర్శించడం వెనుక బిజెపి రహస్య ఎజెండా వుంది. రేపు ఎన్నికల్లో తాము బలపరచిన టిడిపి కూటమి లేదా వైసిపి ఎవరు గెలిచినా తమ జేబులోనే వుండాలనేది బిజెపి వ్యూహం. అందుకనుగుణంగా వారి ఎత్తుగడలు వున్నాయి. విజయవాడ రోడ్‌షోలో పాల్గొన్న మోడీ రాజధాని గురించి, రాయలసీమ ప్రాంత పర్యటనలో కడప ఉక్కు పరిశ్రమ గురించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి, విభజన చట్ట హామీల అమలు గురించి ఒక్క మాట మాట్లాడక పోవడం ఇందులో భాగమే! బిజెపితో జట్టు కట్టి ఎన్నికల గట్టెక్కుదామని చూస్తున్న టిడిపి, జనసేన నాయకులు బిజెపి నేతల నోటి నుండి వీటిపై ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడించలేకపోతున్నారు? కేంద్రంలో తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి ఎవరితోనైనా కలుస్తుంది. ఎలాగైనా మాట్లాడుతుంది. కాని రాష్ట్ర ప్రజలకు జవాబుదారులుగా ఉండాల్సిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీల వైఖరులు ఆయా పార్టీల ఉనికికే కాదు, రాష్ట్రాభివృద్ధికే ప్రమాదకరంగా వున్నాయి.

ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి నాయకులు పదేపదే చెబుతున్నారు. దీనిపైన టిడిపి, జనసేన స్పందించడంలేదు. ఆరు నూరైనా ముస్లింలకు రిజర్వేషన్లు కొనసాగిస్తామని ఎన్నికల లబ్ధి కోసం జగన్ చెప్పవచ్చు కాని, రిజర్వేషన్లు వుండాలంటే ప్రస్తుత రాజ్యాంగం ఉనికిలో వుండాలి. రాజ్యాంగాన్నే మారుస్తామనే బిజెపిని అధికారంలోకి రాకుండా నిరోధించకుండా మొత్తం రిజర్వేషన్లను, అందులో ముస్లిం రిజర్వేషన్లను జగన్ ఎలా కాపాడతారు? దేశ ప్రజల పౌరసత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న సిఎఎ, ఎన్ఆర్‌సి లాంటి విద్వేష చట్టాలపై టిడిపి, జనసేన మౌనంగా ఉన్నాయి. తన వైఖరి ఏమిటో వైసిపి స్పష్టంగా చెప్పదు. అస్సాంలో అమలు చేసిన ఈ పౌరసత్వ చట్టం వల్ల స్వదేశంలోనే పరాయి వారుగా జీవిస్తున్న 25 లక్షల మంది జీవితాల విషాదకర అనుభవం ఈ మూడు పార్టీలను ఏ మాత్రం కదిలించ లేకపోతున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సిపిఎస్ విధానాన్ని దేశ వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికవర్గం వ్యతిరేకిస్తున్నది. ఈ విధానాన్ని రద్దు చేస్తానని గత ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చినా అలా చేయలేదు.

ఈ ప్రభుత్వం మీద ఉద్యోగుల ఆగ్రహానికి ఇది మూల కారణం. అలాంటి సిపిఎస్ రద్దు గురించి బిజెపితో ప్రకటన చేయించకుండా టిడిపి, జనసేన పోస్టల్ బ్యాలెట్ ఓట్లన్నీ మాకే వచ్చాయని సంబరపడిపోవడమేమిటి? ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్న ఎన్నికల బాండ్ల విధానం గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఈ పార్టీలు స్వాగతించే పరిస్థితిలో లేవు. దేశంలో గత పదేళ్లలో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల లాంటి అనేక సమస్యలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయని దేశ, విదేశీ విద్యావేత్తలు, సంస్థలు ఆధారాలతో సహా ప్రకటిస్తున్నా ఈ పార్టీల నుండి ఉలుకు పలుకు లేదు. ప్రధానమంత్రి స్థాయి వ్యక్తి ఎన్నికల సభల్లో పదేపదే మత విద్వేషాలను రెచ్చగొడుతూ, అబద్ధాలను ప్రచారం చేస్తున్నా ఈ మూడు పార్టీలు ఏ మాత్రం స్పందించవు. రాజకీయ విధానాల పట్ల స్పష్టమైన వైఖరులు లేకుండా రాజకీయ పార్టీగా ఎలా మనగలుగుతాయి. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తాయి?

> రేపు ఎన్నికల్లో తాము బలపరచిన టిడిపి కూటమి లేదా వైసిపి ఎవరు గెలిచినా తమ జేబులోనే వుండాలనేది బిజెపి వ్యూహం. అందుకనుగుణంగా వారి ఎత్తుగడలు వున్నాయి. విజయవాడ రోడ్‌షోలో పాల్గొన్న మోడీ రాజధాని గురించి, రాయలసీమ ప్రాంత పర్యటనలో కడప ఉక్కు పరిశ్రమ గురించి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి గురించి, విభజన చట్ట హామీల అమలు గురించి ఒక్క మాట మాట్లాడక పోవడం ఇందులో భాగమే! కేంద్రంలో తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి ఎవరితోనైనా కలుస్తుంది. ఎలాగైనా మాట్లాడుతుంది. కాని రాష్ట్ర ప్రజలకు జవాబుదారులుగా ఉండాల్సిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీల వైఖరులు ఆయా పార్టీల ఉనికికే కాదు, రాష్ట్రాభివృద్ధికే ప్రమాదకరంగా వున్నాయి.

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు. దాని నిర్మాణ పూర్తి బాధ్యత కేంద్రానిది. రూ.15 వేల కోట్లు ఇచ్చామని ప్రధాని చెబుతుంటే, పునరావాసం కోసం రూ.33 వేల కోట్లు అడిగితే కేవలం రూ.400 కోట్లు మాత్రమే కదా మీరు ఇచ్చిందని అధికార వైసిపి ప్రశ్నించడంలేదు. టిడిపి, జనసేన పార్టీలు ఇలాంటి మోడీని కీర్తిస్తున్నాయి. ప్రాజెక్టు నిర్వాసితుల పరిహారం, పునరావాసం కోసం రాష్ట్ర ప్రజలపై సెస్సు విధిస్తామని, బిచ్చమెత్తి సేకరిస్తామని పవన్ కళ్యాణ్ చెప్పడం అవకాశవాదానికి పరాకాష్ట. తన సంతకం లేకపోవడం వల్లే ఇంత కాలం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ కాకుండా జగన్‌మోహన్ రెడ్డి అడ్డుకున్నారట! గాజువాక అసెంబ్లీలో తన పార్టీ అభ్యర్థిని కాకుండా ఎన్‌డిఎ అభ్యర్థిని గెలిపిస్తే విశాఖ ఉక్కు ప్రైవేటు అవుతుందట. తమ పార్టీ ఎంపీలు ఒక్కసారైనా ఈ పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో మాట్లాడారా? సంవత్సరంన్నరకు పైగా పోరాడుతున్న కార్మికులకు కనీసం సంఘీభావం తెలిపారా? ఇవేవీ చేయకుండా ఉక్కు పరిశ్రమను ఎలా కాపాడుతారు? ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ చేయబోమని ఒక్క ప్రకటన కూడా బిజెపితో చేయించలేకపోతే టిడిపి, జనసేన పొత్తు వల్ల రాష్ట్రానికి ఏం లాభం? కార్పొరేట్లకు సులభంగా రైతుల భూములను అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా అన్ని రాష్ట్రాలకు భూ హక్కు చట్టాన్ని అమలు చేయాలని హుకుం జారీ చేసింది. వైసిపి ప్రభుత్వం మన రాష్ట్రంలో ఆగమేఘాల మీద అమలు చేసింది. భూహక్కు చట్టం (ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్) ద్వారా మీ భూములను జగన్ లాగేసుకుంటున్నాడని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీవ్రంగా విమర్శిస్తున్నారు. మేం అధికారంలోకి వస్తే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చెబుతున్నారు. ఆ మాట మోడీ నోట ఈ పార్టీలు చెప్పించగలవా? టిడిపి, జనసేన ఎన్నికల మ్యానిఫెస్టోను తాకడానికే ఇష్టపడని బిజెపి వీరి కోసం కార్పొరేట్ల సేవను వీడుతుందా? వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టే విద్యుత్ చట్టాన్ని పార్లమెంట్‌లో వైసిపి, టిడిపి పార్టీలు బలపరిచాయి. ఇక్కడ మాత్రం రైతులకు భరోసా పెంచుతామని చెబుతున్నాయి. రైతుల మెడలకు ఉరితాళ్ళ లాంటి మీటర్ల విధానాన్ని వ్యతిరేకించని ఈ పార్టీలు రైతులను ఎలా ఆదుకుంటాయి. సంక్షేమ పథకాలు, రాష్ట్రాభివృద్ధి సాధిస్తామని చెప్పే వైసిపి, సంపద సృష్టించి-పంచుతామని చెప్పే టిడిపి, జనసేన మ్యానిఫెస్టోలు అమలు కావాలంటే కేంద్ర విధానాలపై స్పష్టత వుండాలి కదా! ఢిల్లీలో అవకాశవాదం, ఆంధ్రలో ఆశావాదం అనేవి పొసగవు.

విభజన చట్టంలోని పదేళ్ళ హామీల గడువు ముగిసింది. అయినా రాష్ట్రానికి రాజధాని లేదు. పోలవరం పూర్తికాలేదు. కేంద్ర సంస్థలు, విద్యాసంస్థల నిర్మాణం ప్రహరీ గోడలు దాటలేదు. వీటిని సాధించాల్సిన ప్రధాన పార్టీలు అవకాశవాదంతో అష్ట వంకర రాజకీయాలను అనుసరించడాన్ని రాష్ట్ర పజలు వ్యతిరేకించాలి.

/వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు/

బిజెపి పాలనలో దిగజారిన అట్టడుగు వర్గాల స్థితిగతులు

విమర్శ

రామ్ పునియానీ

పద్దెనిమిదవ సార్వత్రిక ఎన్నికలలో...మొత్తం 543 స్థానాలకుగాను 400 పైచిలుకు స్థానాల్లో తాము విజయం సాధిస్తామని పాలక బిజెపి ధీమా వ్యక్తం చేస్తున్నది. కాగా, 150 నుంచి 180 స్థానాలకు మించి బిజెపి విజయం సాధించదని కాంగ్రెస్ పార్టీ నేతృత్వం లోని ప్రతిపక్ష పార్టీల 'ఇండియా' వేదిక చెప్తోంది.

1925లో స్థాపించబడిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)కు బిజెపి రాజకీయ అనుబంధ సంస్థ. ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు, దాని ఎజెండా గురించి ఆర్ఎస్ఎస్ స్థాపన, దాని మూలాలు చాలా విషయాలు తెలియజేస్తాయి. మహాత్మా గాంధీ నాయకత్వంలో భారత ప్రజానీకం వలస దోపిడీ సంకెళ్ళను అధిగమిస్తూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న సమయమది. భూస్వాములు, మతాచార్యుల (బ్రాహ్మణ) కలయికకు వ్యతిరేకంగా దళితులు (అణగారిన, అట్టడుగు వర్గాలవారు) నిరసనలు తెలియజేస్తున్న సమయం. వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ఆధిపత్యానికి ముప్పు వాటిల్లిన కారణంగా, 1925లో ఆర్ఎస్ఎస్‌ను ఏర్పాటు చేసేందుకు అనేక మంది ప్రముఖులు కలిసి వచ్చారు. లౌకిక-ప్రజాస్వామ్య దేశం కోసం ఉద్దేశించిన జాతీయ ఉద్యమానికి భిన్నంగా హిందూ రాష్ట్రమే వారి లక్ష్యం. ఆ క్రమంలోనే అది 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించింది. దాని స్థానంలో 1980లో భారతీయ జనతా పార్టీకి (బిజెపి) పునర్జన్మనిచ్చింది.

ఆర్ఎస్ఎస్‌కు రెండు నియమాలున్నాయి. ఒకటి-ముస్లింలు, క్రైస్తవులను 'విదేశీ మతాల'కు చెందిన వారుగా పరిగణించడం. రెండు-కులం, వర్గం, లింగ ఆధారిత గుర్తింపుపై ఆధారపడిన అలనాటి స్వర్ణ గతాన్ని పునరుద్ధరించడం. ముస్లింలు, క్రైస్తవులకు వ్యతిరేకంగా ఉండడమే నేటి ఆర్ఎస్ఎస్ ప్రధాన ఎజెండాగా కనపడుతుంది. అదేవిధంగా అది, దళితులు, ఇతర వెనుకబడిన తరగతుల వారిని, మహిళలను పూర్తిగా అణచి వేయడానికి పూనుకుంటుంది. సమాజంలోని ఈ వర్గాల పట్ల ఆర్ఎస్ఎస్ రెండు మార్గాల విధానాన్ని అవలంబిస్తుంది. ఒకవైపు బిజెపి ఈ వర్గాలకు హాని కలిగిస్తుంది. మరోవైపు సమాజంలోని ఈ వర్గాల వారికి సహకరించడానికి కొన్ని సంస్థలను స్థాపిస్తున్నది. ముస్లింలకు సంబంధించినంత వరకు, 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశ జనాభాలో వారు 14.2 శాతం ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' నినాదం ఇచ్చినప్పటికీ ముస్లింల అణచివేత చాలా స్పష్టంగా కనపడుతుంది. ముస్లింలలో ఒక వర్గం వారిని ముఖ్యంగా షియాలు, పాస్మండాలు, సూఫీల మద్దతు కోసం వారు రాష్ట్రీయ ముస్లిం మంచ్ (ముస్లింలకు జాతీయ వేదిక)ను కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పార్లమెంట్ ఉభయ సభల్లో బిజెపికి 395 మంది ఎంపీలు ఉంటే వారిలో ఒక్క ముస్లిం కూడా లేడు. 57 మంది మంత్రులతో కూడిన మోడీ మంత్రివర్గంలో ఒక్క ముస్లిం మంత్రి లేడు. ముస్లింలపై అఘాయిత్యాలకు సంబంధించి చూద్దాం. గత పదేళ్ళలో ముస్లింలపై 2019 లో ఢిల్లీలో పెద్ద ఎత్తున హింస జరిగింది. ముస్లింలకు పౌరసత్వం ఇవ్వకుండా మినహాయించిన కొత్త పౌరసత్వ సవరణ చట్టానికి (సిఎఎ) వ్యతిరేకంగా జరిగిన నిరసనల తరువాత ఆ హింస చోటు చేసుకుంది. 'హ్యూమన్ రైట్స్ వాచ్' లెక్కల ప్రకారం చంపబడిన 53 మందిలో 38 మంది ముస్లింలే.

> ఆర్ఎస్ఎస్‌కు రెండు నియమాలున్నాయి. ఒకటి-ముస్లింలు, క్రైస్తవులను 'విదేశీ మతాల'కు చెందిన వారుగా పరిగణించడం. రెండు-కులం, వర్గం, లింగ ఆధారిత గుర్తింపుపై ఆధారపడిన అలనాటి స్వర్ణ గతాన్ని పునరుద్ధరించడం. ముస్లింలు, క్రైస్తవులకు వ్యతిరేకంగా ఉండడమే నేటి ఆర్ఎస్ఎస్ ప్రధాన ఎజెండాగా కనపడుతుంది. అదేవిధంగా అది, దళితులు, ఇతర వెనుకబడిన తరగతుల వారిని, మహిళలను పూర్తిగా అణచి వేయడానికి పూనుకుంటుంది. సమాజంలోని ఈ వర్గాల పట్ల ఆర్ఎస్ఎస్ రెండు మార్గాల విధానాన్ని అవలంబిస్తుంది. ఒకవైపు బిజెపి ఈ వర్గాలకు హాని కలిగిస్తుంది. మరోవైపు సమాజంలోని ఈ వర్గాల వారికి సహకరించడానికి కొన్ని సంస్థలను స్థాపిస్తున్నది.

మొత్తంగా చూస్తే గోమాంసం సమస్యపై ముస్లింలను లక్ష్యంగా చేసుకోవడం భయం, బాధ కలిగిస్తుంది. దాద్రీలో అఖ్లఖ్ హత్య నుండి రైల్లో జరిగిన జునైద్ హత్య వరకు దాదాపు 100 హత్య కేసులు నమోదు అయ్యాయి. "వీటిలో 97 శాతం కేసులు, 2014 మే నెలలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాతనే నమోదయ్యాయి. నమోదైన 63 ఆవు సంబంధిత కేసుల్లో దాదాపు 32 కేసులు బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే నమోదయ్యాయ"ని బిజినెస్ స్టాండర్డ్ పత్రిక పేర్కొంది.

ముస్లింలను లక్ష్యం చేసుకునే సమస్యలు చాలానే ఉన్నాయి. పోలీస్ వ్యవస్థ, కోర్టులు లాంటి స్వతంత్ర సంస్థల్లోకి హిందూ జాతీయవాద బిజెపి పాలక ప్రభుత్వ పక్షపాత వైఖరి ప్రవేశించింది. అది, మైనార్టీ మతస్తులను బెదిరించి, వేధించి, దాడి చేసే విధంగా హిందూత్వ అల్లరి మూకలకు అధికారం ఇస్తుంది. వీరికి శిక్షల నుండి మినహాయింపు ఉంటుంది.

క్రైస్తవ సమాజం కూడా అనేక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నది. 1999లో పాస్టర్ గ్రాహం స్టీవార్డ్ స్టెయిన్స్‌ను సజీవ దహనం చేసిన ఘటనను, ప్రపంచ అమానుష చర్యల జాబితాకు చెందిన ఘటనగా నాటి భారత రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ పేర్కొన్నారు. విశ్రాంత న్యాయమూర్తి ఎ.పి.మూర్తి నాయకత్వంలోని నేషనల్ పీపుల్స్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసిన జ్యూరీ, ఈ కేసు విచారణను చేపట్టింది. ఈ హింసలో దాదాపు 100 మంది క్రైస్తవులు హత్యకు గురయ్యారు. 300 చర్చిలు ధ్వంసం చేయబడ్డాయి.

మిషనరీలు మత మార్పిడి కోసం ప్రయత్నం చేస్తున్నాయనే సాకుతో ప్రార్థనా సమావేశాలపై దాడులు జరుగుతున్న మారుమూల ప్రాంతాల్లో అడపాదడపా క్రైస్తవులపై దాడులు కొనసాగుతున్నాయి. "23 జిల్లాల్లో హింసాత్మక సంఘటనలు నమోదయ్యాయి. భారతదేశంలో మూడు రాష్ట్రాల్లోని 13 జిల్లాల్ని క్రైస్తవ మతాన్ని ఆచరించడానికి ప్రమాదకరమైన జోన్లుగా గుర్తించారని" ద సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ సంస్థ తెలిపింది. క్రైస్తవులు జీవించడానికి భారతదేశం పదవ అత్యంత ప్రమాద కరమైన ప్రాంతంగా గుర్తించారని 'ఓపెన్ డోర్స్' పేర్కొంది.

ఈ నేపథ్యంలో మోడీ, కొందరు క్రైస్తవ మత పెద్దల్ని తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. "డిసెంబర్ 25వ తేదీన మోడీ క్రైస్తవ ప్రతినిధులను పరస్పర చర్చల కోసం, వారిని అభినందించడం కోసం ఆహ్వానించాడు. క్రైస్తవ సమాజం చేస్తున్న సామాజిక సేవను ప్రశంసించి, ఏసు క్రీస్తు బోధనలను ఆయన కొనియాడాడని" ఇండియన్ కరెంట్స్ పేర్కొంది. సేవల ద్వారా దళితుల మద్దతు పొందడానికి సామాజిక సామరస్య మంచ్ లాంటి కొన్ని సంస్థల్ని బిజెపి ప్రారంభిస్తుంది. విధానపరమైన విషయాల్లో అణగారిన వర్గాల కోసం చేపట్టాల్సిన చర్యలను దాట వేస్తుంది.

ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ, న్యాయం కోసం పిలుపును ఇస్తుంటే, బిజెపి విధానపరంగా అవకాశం ఉన్న చోట, భారతదేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రధాన సాధనంగా ఉపయోగపడే రిజర్వేషన్లను తొలగిస్తానంటోంది. గడచిన దశాబ్ద కాలంలో ఈ వర్గాల ఆర్థిక స్థితిగతులు మరింతగా దిగజారాయి. "పట్టణ ప్రాంతాల్లో దళితులు, నైపుణ్యం లేని ఉద్యోగాలు, రెక్కల కష్టం చేసే ఉపాధిని పొందుతున్నారు. కేవలం 5 శాతం మంది దళితులు మాత్రమే భారతీయ రిజర్వేషన్ చట్టం నుండి ప్రయోజనాలు పొందుతున్నారు. ప్రభుత్వ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు దళితులకు సహాయపడుతుండగా, ప్రభుత్వం వాటిని సరైన రీతిలో పర్యవేక్షించడం లేదు, వాటిలో చాలా వరకు అమలుకు నోచుకోవని" ప్రముఖ విద్యావేత్త సుఖదేవ్ థోరత్ అన్నారు. వారి ఆర్థిక దుస్థితి దయనీయంగా ఉంది. ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిబింబిస్తుంది. బిజెపి చేస్తున్న వాగ్దానాలను అణగారిన వర్గాలు సీరియస్‌గా తీసుకోవడం లేదని యుసిఎ న్యూస్ నివేదిక తెలిపింది.

('న్యూస్ క్లిక్' సౌజన్యంతో)

కవిత్వం

ప్రజాస్వామ్యానికే ఓటు

ఓట్ల పండగ వచ్చేసింది
ప్రపంచంలో అతి పెద్ద ఎన్నికలు
మనదో గొప్ప ప్రజాస్వామ్యం
ఇక్కడో ప్రశ్న?
ఓటేస్తే ప్రజాస్వామ్యమా
ప్రజాస్వామ్యానికి ఓటేయడమా?
నీ ఓటుతో గెలిచినోడు
నీ నోరు నొక్కేస్తున్నడు
నువ్వెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వాలను
కూల్చేస్తున్నడు
గవర్నర్లతో నాటకాలాడుతున్నడు
నీ సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ సంస్థలను
అమ్మేస్తున్నడు
సంపద కార్పొరేట్లకు దోచిపెడుతున్నడు
ఉపాధి గల్లంతు చేస్తున్నడు
విద్య, వైద్యం ప్రియం చేస్తున్నడు
ధరలు పెంచేస్తున్నడు
రాజ్యాంగ హక్కులు కాజేస్తున్నడు
విద్వేషాలు రాజేస్తున్నడు
నీ జీవితం దుర్భరం చేస్తున్నడు
ఇదేనా ప్రజాస్వామ్యం
దీనికేనా నువ్వోటేసేది?
కార్పొరేట్ల నుండి కోట్లు దండుకుని
ఆ డబ్బుతో నీ ఓటును కొంటున్నడు
కులం, మతం మత్తులో ముంచుతున్నడు
దేముడ్ని రాజకీయం చేస్తున్నడు
ఇదేనా ప్రజాస్వామ్యం
దీనికేనా నువ్వోటేసేది?
ఓటేస్తేనే ప్రజాస్వామ్యం కాదు
రాజ్యాంగాన్ని కాపాడితేనే ప్రజాస్వామ్యం
నువ్వే కాపలాదారువి
ఇప్పుడు చెప్పు
నీ ఓటెవరికి
ప్రజాస్వామ్యానికే కదా!

- ఎ. అజ శర్మ

మీ రచనలను పంపాల్సిన మెయిల్ : editpageps@ gmail.com

మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల ఆచూకీ తెలిపిన వారికి నగదు బహుమతి

చింతపల్లి ఎఎస్‌పి ప్రతాప్ శివ కిశోర్

ప్రజాశక్తి -సీలేరు : ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో సంచరిస్తున్న మావోయిస్టు యాక్షన్ టీం సభ్యుల ఆచూకీ తెలిపిన వారికి నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు చింతపల్లి సబ్ డివిజనల్ అడిషనల్ ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	జాని షేక్ మరియు షేక్ మీరాబి/ 8-20-28/37 5వ లైన్ కాకాని రోడ్డు సీతా నగర్ గుంటూరు తూర్పు గోదావరి-522001/ 630705500939.	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో వివరించిన ప్రకారం గూంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, సీతారామనగర్, కవర్ చేయబడిన డో.నం.443 ఆ సైట్ పరిధి 119 చ.గ.లు. మరియు ఆర్‌సిసి దాబా ఇల్లు క్రింద ఉన్న హద్దులు మరియు ఈ సరిహద్దుల సైట్ పరిధి 119 చ.గ.లు. మరియు అందులో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ దాబా ఇల్లు. (కొలిచే ఏరియా 119 చ.గ.లు. హద్దులు : ఉత్తరం : కాకుమాను జగన్నాథరావు ఆస్తి 26.08 అ.లు., దక్షిణం : చెరుకూరి వెంకటేశ్వర్లు ఆస్తి 30.00 అ.లు., తూర్పు : పగడాల వీరయ్య ఆస్తి 37.04 అ.లు., పడమర : 30 అ.లు. వెడల్పు రోడ్డు 38.00 అ.లు./ లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 06 మే, 2024	December 21, 2023 Rs. 21,84,167.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 10 ఏప్రిల్, 2024 — అధీకృత అధికారి
ప్రదేశం : గుంటూరు — ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032.

స్వాధీనత నోటీసు [(అనుబంధం IV) (రూల్ 8(1) క్రింద]

ఏదైతే దిగువసంతకందారు అయిన మెస్సర్స్ **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి, సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు సదరు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీతలు (పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి) పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయబడింది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర సం	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	రుణ ఖాతా నెం(లు): **HL02VJI000000204** 1. నాగభూషణరావు కమ్మిలి, నాంచారమ్మ లక్ష్మి కమ్మిలి, కమ్మిలి నారసింహారావు, అందరి నివాసం: 61-4-15ఎ, ఐడిఎఫ్‌సి బ్యాంక్ వద్ద, విజయవాడ (అర్బన్) ఆంధ్రప్రదేశ్-520015. ఇక్కడ కూడా : శివ పార్వతి నగర్ 4వ లైన్ సాయిబాబా గుడి వద్ద, విజయవాడ (రూరల్) 520007	13-02-2024	12.02.2024 నాటికి రూ.56,11,349/- (యాభై ఆరు లక్షల పదకొండు వేల మూడు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, యనమలకుదురు పంచాయతీ, యనమలకుదురు గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.3/4, డో.నం.2-118/1 లో ఉన్న సైట్ విస్తీర్ణం 110-0 చ.గ.లు. (91-71 చ.మీ.లు.) తో పాటు అందులో ఆర్‌సిసి భవనం గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తులు. ఉన్న హద్దులు : స్థలం సరిహద్దులు : తూర్పు : 24 అ.లు. వెడల్పు పాసేజ్ 22.0 అ.లు., దక్షిణం : మారీడు సాంబశివరావు ఆస్తి 45.0 అ.లు., పడమర : కుక్కల స్వర్ణ కుమారి ఆస్తి 22.0 అ.లు., ఉత్తరం : తుంగల రాధ, యర్రంశెట్టి రామకృష్ణ ప్రసాద్ ఆస్తి 45.0 అ.లు. తో అన్నీ సౌలభ్య హక్కులు.	06-మే-24
2.	లోన్ ఎకౌంట్ నం.: **X0HLVJI00002272560** 1. పొన్నం ప్రశాంతి, పొన్నం విజయ్‌కుమార్, అందరి నివాసం: డో.నం.8-4, ఎఫ్‌టి నం.503, జయదుర్గా టవర్స్ కానూరు, విజయవాడ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520009. ఇక్కడ కూడా : డో.నం.1-18/24, బాలాజీ నగర్ తాడిగడప ఎస్‌బిఐ బ్యాంక్ రోడ్డు 1249 1912	13-02-2024	12.02.2024 నాటికి రూ.34,35,418/- (ముప్పై నాలుగు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	కృష్ణాజిల్లా, విజయవాడ, పటమట సబ్ రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, తాడిగడప గ్రామం డిఓ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.115, ప్లాట్ నం.16 అవిభక్త వాటా విస్తీర్ణం 40-57 చ.గ.లు. (33-92 చ.మీ.లు.) మొత్తం సైట్ విస్తీర్ణం 284-89 చ.గ.లు. (238-19 చ.మీ.లు.) తో పాటు ఆర్.కె.టవర్స్ యొక్క మూడవ అంతస్తులోని ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నం.టిఎఫ్-2 తో డో.నం.1-20 తో ప్లింత్ ఏరియా 1034 చ.అ.లు., కామన్ ఏరియా 100 చ.అ.లు., స్కూటర్ పార్కింగ్ ఏరియా 20 చ.అ.లు. ఉన్న హద్దులు : సైట్ సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నం.21, దక్షిణం : కెల్ల హరికృష్ణ ప్లాట్ నం.17, పడమర : 33 అ.లు. వెడల్పు పంచాయతీ, ఉత్తరం : మెడసాని పర్వతవర్ధనం మరియు ద్వారా అమ్మబడిన ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై తో అన్నీ సౌలభ్య హక్కులు.	06-మే-24
3.	లోన్ ఎకౌంట్ నం.: **HL21VJI000077199** 1. మణికంత పోత్రు, దండు భవాని, అందరి నివాసం: 5-72, తాడంకి, పమిడిముక్కల, వాటర్ ట్యాంక్ దగ్గర కృష్ణ-521256. ఇక్కడ కూడా : యకమూరుతోట్లవల్లూరు మెయిన్ రోడ్డు కృష్ణ 521163.	22-02-2024	21.02.2024 నాటికి రూ.23,19,384/- (ఇరవై మూడు లక్షల పంతొమ్మిది వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	కృష్ణాజిల్లా, ఉయ్యూరు సబ్ రిజిస్ట్రీ, తొట్లవల్లూరు మండలం, యకమూరు గ్రామ పంచాయతీ ఏరియా, యకమూరు గ్రామం "శ్రీనివాస గృహకల్ప" వద్ద ఉన్న ప్లాట్ నం.1, ఆర్.ఎస్.నం.8/3, 11/1, 11/2, 11/3 లో "శ్రీ లహరి" అపార్టుమెంట్ రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.2ఎ ఆస్తి డో.నం.1-282/2ఎ తో ప్లింత్ ఏరియా 900 చ.అ.లు., కామన్ ఏరియా 180 చ.అ.లు., కార్ పార్కింగ్ ఏరియా 112.0 చ.అ.లు. తో కలిపి అవిభక్త ఉమ్మడి విస్తీర్ణం 53.50 చ.గ.లు. బయట మొత్తం విస్తీర్ణం 628.56 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : ఆర్ అండ్ బి రోడ్డు 56.2 అ.లు., దక్షిణం : ఇతరుల ఆస్తి 94.9 అ.లు., పడమర : ప్లాట్ నం.2- 56.10 అ.లు., ఉత్తరం : 40 అ.లు. వెడల్పు రోడ్డు 105.6 అ.లు. "శ్రీ లహరి" అపార్టుమెంట్ యొక్క ఒకటవ అంతస్తులో ఫ్లాట్ 2ఎ, రెండు పడక గదులు తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, మెట్లకేస్ మరియు లిఫ్ట్ ఉత్తరం : ఓపెన్ టు స్కై.	06-మే-24

తేది: 06-మే-2024 — చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్., తరపున
ప్రదేశం: విజయవాడ/కృష్ణ — అధీకృత అధికారి

Union Bank of India (यूनियन बैंक ऑफ इंडिया, भारत सरकार का उपक्रम, A Government of India Undertaking)

అస్సెట్ రికవరి శాఖ,
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

రెఫ్/ఏరబీ/విజ్/ఆక్షన్/190/2024-25 — తేదీ:08.05.2024

1. వీరికి: రుణగ్రహీత: 1(ఎ)ఎం/స.ఇంటిగ్రల్ కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, 1(బి)పీ.శ్రీధర్ రావు (మేనేజింగ్ డైరెక్టర్)1(సి) శ్రీ. పి. శేషగిరిరావు (డైరెక్టర్) డి.నెం. 54-20/6-17ఎ, గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం.35, భూమి, కనక్ దుర్గా గెజిటెడ్ కాలనీ, విజయవాడ-520008. 2(ఎ)శ్రీమతి. లింగం భవాని భర్త:సుధాకర్(గ్యారంటర్) డి.నెం.59ఎ-16-29/3,భద్రయ్య నగర్, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర, పటమట, విజయవాడ -520010.2(బి)శ్రీమతి గోగోనేని శోభ భర్త:.రామ నాథ బాబు , ఫ్లాట్ నెం.101, బీసన్ల్ కార్యాలయం ఎదురుగా, సూర్య రెసిడెన్సీ, అగ్రహారం, ఏలూరు-534002. 2(సి)శ్రీ.వి.సుబ్రమణ్యేశ్వర రావు,2(డి) శ్రీమతి వి.ప్రేమలత భర్త: సుబ్రమణ్యారావు, డి.నెం.23ఎ-3-38, రామచంద్రరావుపేట, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురుగా, ఏలూరు, పశ్చిమగోదావరి-534002.3(ఎ)శ్రీమతి. పెద్ద మల్లిక భర్త: లేట్ పెద్ద శ్రీనివాసరావు, ఫ్లాట్-1, 2వ అంతస్తు, శ్రీపతి అపార్ట్‌మెంట్, 3వ లేన్, భారతి నగర్, విజయవాడ-520008.3(బి)శ్రీమతి.పెద్ద మల్లిక భర్త: లేట్ పెద్ద శ్రీనివాసరావు,3(సి)శ్రీమతి. పెద్ద సద్భావ్ 3(డి)శీ.పెద్ద శ్రీనిధి డి.నెం.40-25-19/6, బాలాజీ టవర్, కోగంటి స్ట్రీట్, పటమట, విజయవాడ-520010.3(ఇ)శ్రీమతి. పెద్ద సేసమాంబ భర్త: పెద్ద శేషగిరిరావు, డి.నెం..54-20/6-17ఎ, గ్రౌండ్ ఫ్లోర్, హౌస్ నెం.35,సెకండ్ ల్యాండ్, కనక్ దుర్గా గెజిటెడ్ కాలనీ, విజయవాడ-520008

సబ్: సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 ప్రకారం స్థిరమైన ఆస్తులను విక్రయించడానికి 30 రోజుల నోటీసు.

1).యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, ఉన్నది 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ర్.ర్ అప్పారావు స్ట్రీట్ విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-520001, సురక్షిత రుణదాత, 28-12-2023 నాటి డిమాండ్ నోటీసుకు కారణమైంది. సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2), అందులో నిర్దేశించిన గడువులోగా బకాయిలను చెల్లించమని మిమ్మల్ని కోరుతోంది. నిర్ణీత వ్యవధిలోగా మీరు పేర్కొన్న నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు) రూల్స్, 2002లోని 8వ నిబంధనతో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరమైన సురక్షిత ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)) రూల్స్, 2002కి అనుబంధం ప్రకారం, 12-03-2024 తేదీన అధీకృత అధికారి జారీ చేసిన స్వాధీనం నోటీసు మీకు పంపిణీ చేయబడింది మరియు అదే కాకుండా, సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తనఖా పెట్టబడిన ఆస్తులకు కూడా అతికించబడింది. వార్తాపత్రికలలో అదే. దయచేసి పేర్కొన్న డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ ఆస్తుల పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 అమలులోని సెక్షన్ 13(8) కింద అందుబాటులో ఉన్న సమయంలో ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు గురించి మీకు తెలియజేయబడిందని గమనించండి.
2).మీరు సెక్యూర్డ్ రుణదాత యొక్క బకాయిలను క్లియర్ చేయడంలో విఫలమైనందున, అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తులు, ఆన్‌లైన్ మోడ్ ద్వారా ప్రజల నుండి బిడ్‌లను ఆహ్వానించడం ద్వారా 12-06-2024న పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా విక్రయించబడతాయి. www.mstcecommerce.com.
3).పైన ప్రతిపాదించిన విధంగా అమ్మకంలో స్థిరమైన సురక్షిత ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న పార్టీల భాగస్వామ్యం ఉండేలా మీరు కూడా అభ్యర్థించబడ్డారు.
4).మీ సూచన కోసం విక్రయ నిబంధనల కాపీ జతచేయబడింది. మూసివేసిన విక్రయ నిబంధనలలో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఈ-వేలం మోడ్ ద్వారా వేలం నిర్వహించబడుతుందని దయచేసి గమనించండి.

స్థిరాస్తి వివరణ: ఆస్తి-1:రెసిడెన్షియల్ ఫ్లాట్ 2115 చ.కి. అడుగులు, అవిభక్త పేర్కొనబడని షేర్ సైట్ 129.50 చ.కి **డి.నెం.**40-2519/4, వద్ద ఉన్న గజాలు. సర్వే నెం. 71/1, మొదటి అంతస్తు, బాలాజీ టవర్స్, కోగంటివారి వీధి, పటమట లంక విజయవాడ. శ్రీ పెద్దు శ్రీనివాసరావు పేరు మీద. హద్దులు నార్త్-బృందావనం అపార్ట్‌మెంట్ సౌత్- గ్రీన్ మెడోస్ ఈస్ట్- అరుణ రెసిడెన్సీ వెస్ట్-రోడ్., స్థలం హద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం- కె అచ్చమ్మ ఆస్తి. దక్షిణం- కాకర్ల వాణి కుమారి ఇతరులకు విక్రయించిన ఆస్తి. తూర్పు- మిగిలిన స్థలం మరియు కాకర్ల వాణి కుమారి ఆస్తి ఇతరులకు పశ్చిమం-30 అడుగుల వెడల్పురహదారి.
రిజర్వ్ ధర - Rs.92,59,000/- — ఈఎండ్ :9,25,900/-బిడ్ ఇంక్రిమెంట్-93,000/-

స్థిరాస్తి వివరణ: ఆస్తి-2: నివాస ఖాళీ స్థలం 574.88 చ.మీ. యడ్స్. ఫ్లాట్ నెం. 38, **డి.నెం.**54-20/4-2ఎ వద్ద ఉంది. సర్వే నం.460/1, ఎల్పీ నెం. 324/78, గురునానక్ నగర్ కాలనీ విజయవాడ. శ్రీ పెద్ద శ్రీనివాసరావు పేరు మీద కింది విధంగా ఆస్తి సరిహద్దులు: ఉత్తర-రోడ్డు 33 అడుగులు లేఅవుట్ ప్రకారం దక్షిణ-పి.వెంకట్రామయ్యకి చెందిన ఫ్లాట్ నెం.49,తూర్పు-శ్రీమతి గురుదీప్ కౌర్, ఫ్లాట్ నెం.39.,పడమర-రోడ్డు 40 అడుగులు లేఅవుట్ ప్రకారం.
రిజర్వ్ ధర -Rs.3,78,70,000/- — ఈఎండ్ :37,87,0000/- బిడ్ ఇంక్రిమెంట్-3,00,000/-

వేలం తేదీ సమయం	12-06-2024 12.00PM నుండి 5.00PM వరకు(10నిమిషాల అపరిమిత పొడిగింపులు) ఇ-వేలం వెబ్‌సైట్:www.mstcecommerce.com
రికవరీ కోసం సురక్షితమైన రుణం స్థిరమైన సురక్షిత ఆస్తి విక్రయించబడాలి:	రూ.25,38,50,646(రూ. ఇరవై ఐదు కోట ముప్పై ఎనిమిది లక్షల యాభై వేల ఆరు వందల నలభై ఆరు మాత్రమే) 31-10-2023 నాటిక కాంట్రాక్ట్ రేటులో తదుపరి వడ్డీతో పాటు మరియు యూనియన్ బ్యాంక ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన ఇతర ఖర్చులు.

తేది : 08-05-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — అసెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

పనామా బ్యాంకర్ కన్నుమూత

పనామా సిటీ : పనామా బ్యాంకర్, ప్రస్తుతం పనిచేయకుండా పోయిన న్యాయ సంస్థ మొజాక్ ఫోన్సెకా సీనియర్ భాగస్వామి రామన్ ఫోన్సెకా పనామా సిటీ ఆస్పత్రిలో గురువారం మరణించారని ఆయన తరపు న్యాయవాది తెలిపారు. ఆయన వయస్సు 71 సంవత్సరాలు. ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి వివరాలు తెలియచేయలేదు. కానీ విచారణకు హాజరు కాలేనంత రీతిలో ఆయన పరిస్థితి వుందని అంతకుముందు ఆయన లీగల్ టీమ్ సభ్యుడు వ్యాఖ్యానించారు. పనామా మాజీ అధ్యక్షుడు రికార్డో మార్టినెల్లి తన స్నేహితుడు ఫోన్సెకా మంచి మనిషని వ్యాఖ్యానించారు. న్యాయవాది, రచయిత, రాజకీయ నేత అని పేర్కొన్నారు.

సంచలనం కలిగించిన పనామా పేపర్స్ కుంభకోణంలో ఈ సంస్థ రికార్డులే లీకయ్యాయి. మొజాక్ ఫోన్సెకా సంస్థ నుండి తస్కరించిన కోటీ 10 లక్షలకు పైగా డాక్యుమెంట్లు 2016 ఏప్రిల్‌లో అంతర్జాతీయ దర్యాప్తులకు ఒక ప్రాతిపదికను కల్పించాయి. 170 దేశాల్లోని 1.30 లక్షల మంది వ్యాపార, రాజకీయ నేతల బాగోతాలను వెలుగులోకి తీసుకొచ్చాయి. వీరిలో ఫోర్బ్ జాబితాలోని 20 మంది శతకోటీశ్వరులు, అనేక మంది హాలివుడ్ నటులు, అథ్లెట్లు, రాజకీయ నేతలు వున్నారు. ఫోన్సెకా, ఆయన వ్యాపార భాగస్వామి జుర్గెన్ మొజాక్‌లు మాత్రం తమ వ్యాపారం చట్టబద్ధమైనదని చెప్పుకున్నారు. ఈ సంస్థ పేరు ప్రతిష్టలకు కోలుకోలేని రీతిలో దెబ్బ తగలడంతో 2018లో ఇది మూతబడింది.

HINDUJA HOUSING FINANCE

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015, మరియు దీని బ్రాంచులో ఒకటైన: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్ రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ-520008, www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4 — స్వాధీనతా ప్రకటన — (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారుడు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (చట్టం నెం.54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత దిగువ రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత(ల)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వారికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **భౌతికంగా స్వాధీనంలోకి** తీసుకోవడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారుల పేరు/లాన్	మొత్తం బాకీపడిన బకాయిలు	డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనతా తేది
1	1) శ్రీ శివ నాగరాజు ఆరేపల్లి, ...రుణగ్రహీత 2) శ్రీమతి శిరీష ఆరేపల్లి ....సహ రుణగ్రహీత నివాసం: ఫ్లాట్ నెం. 102, ఆదిత్య ఎన్‌క్లేవ్, అంకిరెడ్డిపాలెం రోడ్, చల్లవారిపాలెం, గుంటూరు,ఆం.ప్ర-522005. Lan No. AP/VWD/BENZ/A000000462 & AP/VWD/VJDA/A000000213	28.01.2023 నాటికి రూ.43,21,952/- (రూపాయిలు నలభైమూడు లక్షల ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల యాభైరెండు మాత్రమే)	28.01.2023	09-May-2024 10.00 hrs -12.00 hrs
	సెక్యూర్డు అసెట్ వివరణ (స్థిరాస్తి): నల్లపాడు గ్రామం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని డోర్ నెం.438 కలిగిన స్థలం యొక్క 49.33చ.గ.ల విడదీయలేని వాటాతోసహా లక్ష్మీ దీపిక అపార్ట్‌మెంట్ గా తెలిసిన బిల్డింగ్ యొక్క మొదటి అంతస్తులోని 1120 చ.అ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.205 మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: రామ్మడిదారి పాక్షికంగా మరియు పాక్షికంగా చి.వసుంధరాదేవికి చెందిన ఆస్తి, దక్షిణం: చల్లా మల్లిఖార్జున రెడ్డికి చెందిన ఆస్తి, పడమర: చల్లా మల్లిఖార్జున రెడ్డికి చెందిన ఆస్తి, ఉత్తరం: ఎం.సదాశివరెడ్డికి చెందిన ఆస్తి, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్‌టు స్కై, దక్షిణం: ఉమ్మడి కారిడార్, పడమర: టోట్‌లాట్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.			

ప్రధానంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలను జరుపదలచిన వారు హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి దిగువ పేర్కొన్న డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ప్రదేశం: విజయవాడ, తేది: 11-05-2024, — సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ — IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
సిఐఎన్: L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం : కెఆర్‌ఎమ్ టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధం- IV(రూల్ 8(1)
స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: **24.05.2023** న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. మోపర్తి రాజశేఖర్, 2. మోపర్తి వనజాక్షి,** లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ.4,76,846.15/-** (నాలుగు లక్షల డెభై ఆరు వేల ఎనిమిది వందల నలభై ఆరు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) 23.05.2023 నాటికి పేర్కొన్న నోటీసు రసీదు తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువసంతకందారు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **08 మే, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపేందుకు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తం **రూ.4,76,846.15/-** (నాలుగు లక్షల డెభై ఆరు వేల ఎనిమిది వందల నలభై ఆరు రూపాయల పదిహేను పైసలు మాత్రమే) మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించి జరుపవలెను.
రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్దవహించవలసిందిగా కోరబడుచున్న

స్థిరాస్తుల వివరణ

అంశం-1 : ఆంధ్రప్రదేశ్-522259, గుంటూరు జిల్లా, చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలో ఉన్న చెరుకుపల్లి మండలం మరియు ప్రస్తుత (చెరుకుపల్లి ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టర్ చేయబడిన ఆస్తి రిజిస్టర్డ్ లింక్ పార్టీషన్ డీడ్ నం.146/2019) గుడవల్లి గ్రామ పంచాయతీ యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఎసిసి ఇంటి పరిధి 96.67 చ.గ.లు. లేదా 80.82 చ.మీ.లు. తో బేరింగ్ డో.నం.433-15 (ట్యాక్స్ రసీదు ప్రకారం డో.నం.1-133, మూల్యాంకనం నం.1331) మరియు హద్దులు : తూర్పు : సర్కార్ బజారు -21 అ.లు., పడమర : సర్కారు బజారు -21.6 అ.లు., ఉత్తరం : మోపర్తి వెంకటరావు ఇంటి సైట్ -40.2 అ.లు., దక్షిణం : అంశం-2 ఇంటి సైట్ మోపర్తి రాజశేఖర్ ఆస్తి -40.10 అ.లు. ఈ సరిహద్దుల ఇంటి సైట్ పరిధి 96.67 చ.గ.లు. లేదా 80.82 చ.మీ.లు. మరియు ఎసిసి ఇల్లు 21.6×25=540 చ.అ.లు. ఇది కూడా.
అంశం 2 : ఆంధ్రప్రదేశ్-522259, గుంటూరు జిల్లా, చెరుకుపల్లి సబ్ రిజిస్ట్రీ అధికార పరిధిలో ఉన్న చెరుకుపల్లి మండలం మరియు ప్రస్తుత (చెరుకుపల్లి ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టర్డ్ లింక్ పార్టీషియన్ డీడ్ నం.147/2019) గుడవల్లి గ్రామ పంచాయతీ యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఎసిసి ఇంటి పరిధి 96.67 చ.గ.లు. లేదా 80.82 చ.మీ.లు. తో బేరింగ్ డో.నం.433-15 (ట్యాక్స్ రసీదు ప్రకారం డో.నం.1-133, మూల్యాంకనం నం.1331) మరియు హద్దులు : తూర్పు : సర్కారు బజారు -21 అ.లు., పడమర : సర్కారు బజారు -21.6 అ.లు., ఉత్తరం : మోపర్తి రాజశేఖర్ ఆస్తి అంశం-1 ఇంటి సైట్ -40.10 అ.లు., దక్షిణం : బాపట్ల-వెల్లటూరు హైవే రోడ్డు. ఈ సరిహద్దుల ఇంటి సైట్ పరిధి 96.67 చ.గ.లు. లేదా 80.82 చ.మీ.లు. మరియు ఎసిసి ఇల్లు 21.6×25=540 చ.అ.ల

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

తేది: 08 మే, 2024
ప్రదేశం: గుంటూరు
రుణ ఖాతా నం: 44613696

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वी मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम्.टी. मानेसर, गुडगाँव,
हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

सत्यमेव जयते

భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (సి-పేస్)
ఐఐసిఏ బిల్డింగ్, 7వ అంతస్తు,
ప్లాట్ పి-6,7,8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, గుర్గావ్, హర్యానా-122050.
ఇమెయిల్: roc.cpace@mca.gov.in

ఫారమ్ నెం.ఎస్‌టికె-6
బహిరంగ ప్రకటన

(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248లోని సబ్-సెక్షన్ (2) మరియు సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీస్ రూల్7 (కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్ల తొలగింపు) రూల్స్, 2016)

పబ్లిక్ నోటీసు: ROC/C-PACE/STK-2/248(2)/2024-25/18, — **తేదీ: 29.04.2024**

రిఫరెన్స్:

(1) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (60) కంపెనీల పేర్లను స్ట్రైకింగ్ ఆఫ్ లేదా తొలగించడం విషయంలో:

క్ర.సం.	SRN	CIN	కంపెనీ పేరు
1	AA7193623	U70109AP2021PTC118279	ప్రాపర్టీయా 360 ప్రొఫెషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
2	AA7094501	U01100AP2021PTC117269	ఆర్గాని ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
3	AA7200629	U72900AP2019PTC112145	స్కైడ్రాప్ టెక్రో ప్రైవేట్ లిమిటెడ్
4	AA6945699	U74999AP2019PTC110179	పెనుమత్స డెలివరీస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
5	AA7195310	U72200AP2015PTC096331	కాలిబర్ మైక్రోటెక్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
6	AA7132021	U40300AP2014PTC093423	ఇండస్ పవర్‌జెన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
7	AA7196706	U65910AP1996PTC025075	జనచైతన్య క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్
8	AA7071125	U51909AP2022OPC122885	కంఠేటి ఎంటర్‌ప్రైజెస్ (ఓపిసి) ప్రైవేట్ లిమిటెడ్
9	AA7113292	U72900AP2022PTC121054	మీహికా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
10	AA7153866	U80100AP2019PTC111811	రామన్ స్మార్ట్ ఎడ్యు ప్రైవేట్ లిమిటెడ్
11	AA7212986	U74999AP2016PTC104160	హడూ బిజినెస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
12	AA7172715	U74999AP2017PTC105803	క్రెలివ్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
13	AA7129786	U13100AP2017PTC105185	SKAAH ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
14	AA7191094	U52190AP2019PTC110267	షాప్‌లూట్ ఈకామర్స్ ప్రైవేట్ లిమిటెడ్
15	AA6954428	U72900AP2022PTC120745	ఎల్యోన్ ఐటి సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
16	AA6871234	U72501AP2020PTC115493	EAMVEY టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
17	AA6791667	U74999AP2017PTC105592	సరోజిని ఈ-హబ్ ప్రైవేట్ లిమిటెడ్
18	AA7027572	U74120AP2015OPC097355	క్యాంపస్ గైడ్ ఎడ్యు టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓపిసి)
19	AA6830838	U24290AP2021OPC117578	YKAR% మెడిసిన్స్ (ఓపిసి) ప్రైవేట్ లిమిటెడ్
20	AA6899439	U55209AP2017PTC106677	గ్లీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
21	AA7065054	U74999AP2017PTC105285	మైట్‌మైన్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్
22	AA7192647	U62011AP2023PTC112537	భజరంగ్ ఎంప్లికార్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ప్రైవేట్ లిమిటెడ్
23	AA7050349	U65999AP2022PTC122535	సేఫ్ మార్క్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
24	AA7065180	U24230AP1988PTC009385	పూర్ణ కెమికల్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
25	AA7142862	U22110AP1994PLC017097	డైక్ బిజినెస్ సర్వీసెస్ లిమిటెడ్
26	AA7126302	U05005AP2018PTC109440	ప్రాఫిక్ ఆగ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్
27	AA7189756	U72900AP2017PTC106613	సాన్నోవేటివ్ ప్రైవేట్ లిమిటెడ్
28	AA7188052	U45309AP2018PTC107540	ఆక్లెట్ ఇన్‌ఫ్రావేవ్ ప్రైవేట్ లిమిటెడ్
29	AA7196023	U70102AP2007PTC055795	ఎంఎస్‌ఆర్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్
30	AA7200204	U15142AP1999PTC032571	శ్రీ ధన వేంకటేశ్వర పారా బాయిల్డ్ రైస్ ప్రైవేట్ లిమిటెడ్
31	AA7121328	U51103AP2013PTC090254	శ్రీభూమి ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
32	AA7174314	U74999AP2021PTC120260	పోరాలా ఆన్‌లైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
33	AA6700511	U01100AP2021PTC119045	సుధా రాణి గ్రీన్ లీవ్స్ ప్రైవేట్ లిమిటెడ్
34	AA7166959	U51909AP2021PTC117293	జిబిటి గోల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
35	AA7160464	U51909AP2020PTC114119	ఐబివి గోల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
36	AA7154651	U72900AP2020PTC114353	జెసి సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
37	AA7025871	U50500AP2017PTC106543	కోసూరి ఆటో మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్
38	AA7163769	U74999AP2016PTC103692	జివా టెక్ ప్రైవేట్ లిమిటెడ్
39	AA7155976	U93000AP2015PTC097388	విస్టాగ్రాండ్ మ్యాన్‌పవర్ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్
40	AA6761374	U74900AP2007PTC054844	వల్లూరుపల్లి ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్
41	AA7062038	U72200AP2012PTC084938	ఎలాన్ ఇన్ఫోసోల్ ప్రైవేట్ లిమిటెడ్
42	AA7103813	U72200AP2013PTC086801	నానోమైట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
43	AA7216323	U72900AP2022PTC121365	క్లాజిగో ప్రైవేట్ లిమిటెడ్
44	AA7167891	U74999AP2021PTC118859	వేక్షిత్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
45	AA7319604	U51909AP2020PTC116800	మాసివ్ డైనమిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్
46	AA7494371	U85100AP2018PTC109262	కోసూరి హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్
47	AA7216971	U80902AP2018PTC108733	డోలనీ ఎడ్యుకేర్ ప్రైవేట్ లిమిటెడ్
48	AA7226547	U32109AP2013PTC088188	శ్రీనిధినాగసాయి ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్
49	AA7212539	U47190OD2023OPC043160	అరిట్ డెకర్ (ఓసిపి) ప్రైవేట్ లిమిటెడ్
50	AA7253694	U47912TS2023OPC171211	అన్వీ కోచర్ (ఓపిసి) ప్రైవేట్ లిమిటెడ్
51	AA7069856	U15490AP2022PTC122147	రైల్ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్
52	AA7059731	U74999JK2021PTC012230	వ్యాలీ ప్రొటెక్షన్ అండ్ మ్యాన్‌పవర్ ప్రైవేట్ లిమిటెడ్
53	AA6658990	U72900AP2020PTC115749	సిటీబకెట్ ఆన్‌లైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
54	AA6877395	U45201AP2019PTC112274	అల్వా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్
55	AA7188489	U31905AP2017PTC105385	ప్రేమసాయి సోలార్ ప్రైవేట్ లిమిటెడ్
56	AA6992508	U72900AP2016PTC103358	పిబికె సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
57	AA7205796	U01111AP2016PLC103078	ముదర్ ఇంగ్రెక్స్ లిమిటెడ్
58	AA6978165	U65992AP2002PTC038593	విజయసాయి చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్
59	AA7342809	U72200AP2014PTC095759	నేచురా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
60	AA7207266	U92190AP2011PTC074154	ఫన్‌టైమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

(2) కంపెనీల రిజిస్ట్రార్ కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 248(2) కింద దాని/వారి పేరు (ల)ని తీసివేయడానికి పైన పేర్కొన్న కంపెనీల నుండి దరఖాస్తులను స్వీకరించినట్లు నోటీసు ఇవ్వబడింది. వారు విలీనం చేసిన ఒక సంవత్సరంలోపు వ్యాపారాన్ని ప్రారంభించడంలో విఫలమయ్యారనే కారణంతో లేదా కంపెనీ(ఐఎస్) కొనసాగిస్తున్న/దీనిని కొనసాగించడం లేదు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 455 లేదా కంపెనీ(స్) ప్రకారం నిద్రాణస్థితిలో ఉన్న కంపెనీ స్థితిని పొందడం కోసం అటువంటి వ్యవధిలోపు ఎలాంటి దరఖాస్తు (లు)ను పొందడం కోసం తక్షణమే ముందున్న ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఏదైనా వ్యాపారం లేదా ఆపరేషన్ నిద్రాణమైన కంపెనీ స్థితిని పొందారు/మెమోరాండమ్‌కు చందాదారులు వారు చేపట్టిన సభ్యత్వాన్ని చెల్లించలేదు. కంపెనీని విలీనం చేసే సమయంలో చెల్లించడానికి మరియు ఈ ప్రభావానికి సంబంధించిన డిక్లరేషన్ లోపల దాఖలు చేయబడలేదు. సెక్షన్ 12లోని సబ్-సెక్షన్ (9) కింద నిర్వహించిన భౌతిక ధృవీకరణ తర్వాత వెల్లడైనట్లుగా, సెక్షన్ 10ఏ/లోని సబ్‌సెక్షన్ (1) కింద నూట ఎనభై రోజులు ఏ వ్యాపారం లేదా కార్యకలాపాలను కొనసాగించలేదు, కానీ అది/అవి దాని/వారి రిజిస్ట్రేషన్‌ను కంపెనీలుగా కొనసాగించాలనుకోవద్దు మరియు కంపెనీల రిజిస్టర్ నుండి దాని/వారి పేర్లను తీసివేయమని/స్ట్రైక్ చేయాలని అభ్యర్థించారు.
(3) తదనుగుణంగా, కంపెనీల రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించాలని లేదా కొట్టివేయాలని ప్రతిపాదించారు.
(4) కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేరును ప్రతిపాదిత తొలగింపు లేదా కొట్టివేయడాన్ని వ్యతిరేకించే ఏ వ్యక్తి అయినా ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ముప్పై రోజులలోపు పైన పేర్కొన్న కార్యాలయ చిరునామాకు తన అభ్యంతరాన్ని పంపవచ్చు.

హరిహర సాహూ
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్

CBC 07123/11/0026/2425



బొమ్మరిల్లు



షాలిని,
4వ తరగతి,
నెల్లూరు.

చరణ్,
9వ తరగతి,
నెల్లూరు.

వేసవి విడిదులు

వేసవి సెలవులు వచ్చాయంటే
బడిపిల్లలకు ఆనందాలు, సందళ్లు
బంధుమిత్రులతో, ఆటపాటలతో
హాయి హాయిగా గడిపే రోజులు!

అమ్మమ్మ, నాయనమ్మ గారి ఇళ్లు
ఎంతో చల్లని వేసవి విడిదులు
ప్రేమను పంచి, ముద్దులు కురిసే
ఎంతో చక్కని సందడి లోగిళ్లు!

అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యల
మమతానురాగాలతో రంగరించిన
పసందైన వంటకాలు, రకరకాల చిరుతిళ్లు
తాటి ముంజలు, మామిడి పళ్లు,
సీమ చింతలు, ప్రకృతి కానుకలు!

మాకు దక్కిన అపురూప ఆరగింపులు
మర్చిపోలేని మధుర స్మృతులు!
'వేసవి విడిది'దై వచ్చే చిన్నారి
మాకు తోడుగా ఎన్నో గురుతులు!

వేసవి సెలవుల అనుభవాలపై
విభిన్న రచనలు ప్రచురిస్తూ
రచనాసక్తిని పెంపొందించే 'ప్రజాశక్తి'కి జేజేలు
పిల్లల నేస్తం 'చిన్నారి'కి కృతజ్ఞతలు పదివేలు!

- పి.సాన్విక,
9వ తరగతి,
సెయింట్ పీటర్స్ హై స్కూలు,
వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్,
93818 83064.

టీచర్ : రాజు, నీళ్లల్లో రాయి మునుగుతుంది. కప్ప ఎందుకు తేలుతుంది? చెప్పు.
రాజు : కప్పకి ఈత వచ్చు టీచర్. రాయికి రాదు కదా! అందుకు.

నవ్వుల జల్లు

ఇద్దరు ఫ్రెండ్స్ ఇలా మాట్లాడుకుంటున్నారు..
మొదటివాడు : అరే మనం ఇద్దరం పరుగు పందెం పెట్టుకుందామా?
రెండవవాడు : సరే! ఎక్కడిదాకా?
మొదటివాడు : మా ఇంటి వరకు
రెండవవాడు : నాకు మీ ఇల్లు తెలీదు
మొదటివాడు : ఏం పర్లేదు, నా వెనకాలే పరుగెత్తుకుంటూ రా!

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లూ మెయిల్‌కి లేదా
వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.
మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com
- ఎడిటర్

JEEVANA జీవన the family

జీవన సౌరభం

తాము చేసే పొరపాట్ల నుంచే కాదు, ఇతరుల వైఫల్యాల నుంచి కూడా పాఠాలు నేర్చుకోవడం వివేకవంతుల లక్షణం.

పిల్లలతో ఎలా ప్రవర్తిస్తున్నారు..

సెలవుల్లో పిల్లలు ఇంట్లోనే ఎక్కువ సమయం గడుపుతున్నారు. పిల్లలతో గడిపేందుకు అమ్మానాన్నకు ఇప్పుడు బోలెడు సమయం ఉంది. ఈ సమయంలోనే పెద్దలు ఆచితూచి ప్రవర్తించాలి. ముఖ్యంగా పిల్లల ముందు చీటికీమాటికీ గొడవలు పడడం, కోప్పడడం చేయకూడదు. పిల్లలు చాలా విషయాలు, అలవాట్లను తల్లిదండ్రులను చూసే నేర్చుకుంటారు. ఎందులోనైనా అమ్మనాన్నలనే రోల్‌మోడల్‌గా తీసుకుంటారు. ముఖ్యంగా తల్లిదండ్రుల దగ్గర నుంచి సైకలాజిక్ థియరీస్, సోషల్ స్కిల్స్ నేర్చుకుంటారు. పిల్లలు అనుసరించే వారిగా అంటే రోల్ మోడల్‌గా ఉండటం ప్రతి తల్లిదండ్రీ బాధ్యత. అయితే చాలామంది తల్లిదండ్రులు తమకు తెలియకుండానే పిల్లలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంటారు. ఇది వారిపై మానసిక ప్రభావాన్ని చూపి ప్రతికూల ధోరణి కలిగిస్తుంది.

స్వీయ విమర్శలు

చాలా సందర్భాల్లో భార్యభర్తలు ఒకరికొకరు ధూషించుకుంటారు. ఒకరిపై ఒకరు పైచేయిగా ఉండాలని తగవులు పడతారు. ఒక్కోసారి అందం, కెరీర్, ఆర్థిక విషయాల గురించి తమను తామే నిందించుకుంటారు. ఈ సందర్భాలన్నీ పిల్లల ఎదుటే చేస్తే వారిలో ఆత్మన్యూనతా భావం పెరిగిపోతుంది. సరైన లక్ష్యాలు రూపొందించుకోవడంలో విఫలమవుతారు. పెద్దయినకొద్దీ పిల్లల్లో ఒత్తిడి పెరిగిపోవడానికి ఇదొక కారణమౌతుంది.

గ్యాడ్జెట్స్

ఇటీవల కాలంలో భార్యభర్తలు పక్కపక్కనే ఉన్నా ఎవరి ఫోన్లో వారు బిజీగా ఉంటున్నారు. పిల్లలను కూడా పట్టించుకోకుండా వాళ్ల ముందే సోషల్‌మీడియా, మెసేజింగ్, కాల్స్‌లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. పెద్దల్లో ఉన్న ఈ ధోరణి పిల్లలకు కూడా సంక్రమించింది. ఏం తినాలన్నా, తాగాలన్నా ఫోను ఉంటేనే అన్నట్లు తయారయ్యారు. పెంకితనం, మొండితనం పెరిగిపోయింది. ఇలాంటి ప్రవర్తన వాళ్ల చదువుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి పిల్లలు గ్యాడ్జెట్స్‌కి అలవాటు పడకూడదంటే పెద్దలు వాటి జోలికి వెళ్లకుండా ఉండాలి.

తల్లిదండ్రుల చెడు అలవాట్లు

చాలామంది ఇళ్లల్లో పెద్దలు తమ అలవాట్లను పిల్లల ఎదుటే ప్రదర్శిస్తారు. మద్యపానం, సిగరెట్ కాల్చడం వంటివి పిల్లల ముందే చేయడం వల్ల పిల్లలు వాటికి అలవాటు అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది.

పోలికలు వద్దు

తల్లిదండ్రులు తమ పిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరుకుంటారు. ముఖ్యంగా చదువులో అందరికంటే పైచేయి సాధించాలని తాపత్రయపడుతుంటారు. అంచనాలను అందుకోకపోతే వాళ్ల స్నేహితులు, పక్కింటి పిల్లలు, బంధువుల పిల్లలతో పోల్చుతుంటారు. ఈ పద్ధతి వాళ్లను నిరుత్సాహానికి గురిచేస్తుంది. వాళ్లను ప్రోత్సహించడానికే ఇలా చేస్తున్నామని తల్లిదండ్రులు చెప్పుకున్నా ఈ ప్రవర్తన పిల్లలపై సైకలాజికల్‌గా తీవ్ర ప్రభావం చూపుతుంది.

వాదనలు వద్దు

పిల్లలు పక్కన ఉన్నప్పుడు ఇంట్లోని పెద్దవాళ్లు అతిగా వాదించుకోకూడదు. అది చూసి వాళ్లు కూడా అలాంటి ప్రవర్తననే అలవరుచుకునే ప్రమాదం ఉంటుంది. స్కూల్, ఆటలు ఆడే సమయాల్లో తమ వాదనే నెగ్గాలన్న ధోరణి పెరిగిపోయి అందరికీ దూరమయ్యే ప్రమాదం ఉంది.

కొట్టడం, తిట్టడం

పిల్లలు తెలిసో, తెలియకో ఏదైనా తప్పుచేస్తే తల్లిదండ్రులు వెంటనే దండించేస్తారు. గట్టిగా అరవడం, తిట్టడం, కొట్టడం చేస్తుంటారు. ఇది ఎంతమాత్రం మంచి పద్ధతి కాదు. చిన్న వయస్సులోనే వారిని దండించడం వల్ల వారిలో వ్యతిరేక భావన కలగొచ్చు. ఈ ధోరణి వారి భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది.

సెలవులు పిల్లలకు మధురజ్ఞాపకాలను అందివ్వాలి. బాల్యంలో ఏర్పడిన తీపిగుర్తులు వారిని జీవితాంతం వెంటాడుతాయి. ఒకవేళ చేదు అనుభవాలు ఎదురైతే, అవి వారి జీవితాన్ని ఛిన్నాభిన్నం చేస్తాయి. పిల్లలు ఏ జ్ఞాపకాల్లో ఊయలలూగాలో నిర్ణయించే బాధ్యత తల్లిదండ్రులదే.

బొప్పాయి గింజలతో బోలెడు ప్రయోజనాలు

బొప్పాయి గింజలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.

జలుబు, ఫ్లూ నుంచి రక్షణ : ఈ గింజల్లోని పాలీఫెనాల్స్, ఫ్లేవలోయిడ్స్ వంటి యాంటీ-ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తాయి. ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జలుబు, ఫ్లూ వంటి అనేక వ్యాధుల ప్రమాదం నుంచి కాపాడతాయి.

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది : ఈ గింజలు కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ధమనులలో ఫలకం తగ్గినప్పుడు, రక్తపోటు తగ్గుతుంది.

బరువు తగ్గడం : ఈ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పెరుగుతున్న బరువు కూడా తగ్గుతుంది.

ఇలా తీసుకోవాలి : విత్తనాలను నీటిలో కడిగి, ఎండలో బాగా ఆరబెట్టాలి. ఎండిన గింజలను గ్రైండ్ చేసి పొడి చేసుకోవాలి. ఈ పొడిని మిల్క్ షేక్, స్వీట్స్, జ్యూస్ మొదలైన వాటిలో కలపవచ్చు. తీపి పదార్థాలతో కలపడం వల్ల సహజంగా గింజలకు ఉండే చేదు రుచి పోతుంది. దీంతో రుచిగా ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

'బ్యాడ్' థీమ్ సాంగ్ విడుదల

హీరో విశ్వక్ సేన్, హీరోయిన్‌గా నేహా శెట్టి నటిస్తున్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. ఇందులో విశ్వక్ 'లంకల రత్న' అనే పాత్రలో కనువిందు చేయనున్నాడు. ఈ సినిమాకి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి 'సుట్టంలా సూసి', "మోత" పేరుతో రెండు పాటలు విడుదల చేశారు. ఈ రెండు పాటలూ సామాజిక మాధ్యమాల్లో బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడు 'బ్యాడ్' థీమ్ సాంగ్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ 'బ్యాడ్' గీతం చిత్రంలోని చీకటి ప్రపంచాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ సాగింది. త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈ పాటను రాశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈనెల 31న ఈ సినిమా విడుదల కానుంది.

'మిస్టర్ ఇడియట్'గా రవితేజ తమ్ముడు తనయుడు

హీరో రవితేజ తమ్ముడు రఘు కుమారుడు మాధవ్ టాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నారు. 'మిస్టర్ ఇడియట్'గా డైరెక్టర్ గౌరీ రోణంకి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా కనిపించనుంది. జేజేఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రవిచంద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. టీజర్‌ను రవితేజ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. టీజర్ చూస్తే ... కాలేజీ ప్రేమకథా చిత్రంగా ఈ సినిమాను రూపొందించినట్లుగా కనిపిస్తోంది. ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్నారు.

31 'మ్యూజిక్‌షాపు మూర్తి' విడుదల

సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అజయ్‌ఘోష్, చాందినీచౌదరి కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మ్యూజిక్ షాపు మూర్తి'. ఈనెల 31 థియేటర్లలో విడుదల కానుంది. ఫ్లై హై సినిమాస్ బ్యానర్‌పై హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మించారు. శివ పాలడుగు ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించారు. నిర్మాతలు ప్రమోషన్ కార్యక్రమాలను చేపట్టారు. నిర్మాత హర్ష గారపాటి మాట్లాడుతూ 'ఓ మంచి సినిమా తీయాలనే ఉద్దేశంతోనే 'మ్యూజిక్ షాప్ మూర్తి' కథను ఎంచుకున్నాం. బడ్జెట్ గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. మధ్యలో బడ్జెట్ పెరిగింది. కానీ ఓ మంచి సినిమాను ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే పూర్తి చేశాం. ఈ సినిమా ప్రేక్షకులందరికీ కనెక్ట్ అవుతుంది. పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం' అని అన్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్లకు మంచి ఆదరణ వచ్చిందని పేర్కొన్నారు.

కల్యాణ్‌రామ్ షూటింగ్‌లో అగ్నిప్రమాదం

కల్యాణ్ రామ్ కొత్త సినిమా షూటింగులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దాదాపు రూ.4 కోట్లు విలువైన సెట్ కాలి బూడిద అయిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. కల్యాణ్ రామ్ హీరోగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్.. కొన్నిరోజుల నుంచి హైదరాబాద్‌లో జరుగుతోంది. సీబీఐకి సంబంధించిన సీన్స్ తీస్తున్నారు. 9 రోజుల షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, మరో రోజు చిత్రీకరణ మిగిలి ఉంది. ఈ క్రమంలోనే ఊహించని విధంగా అగ్ని ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీంతో సెట్ మొత్తం కాలిపోయింది. ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

జూన్ 13న 'రాయన్'



ధనుష్ కెరీర్‌లో 50వ మూవీగా తెరకెక్కుతున్న 'రాయన్' చిత్రం విడుదలతేదీ ప్రకటించారు. జూన్ 13న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను విడుదల చేయనుంది. ఫస్ట్‌క్లాస్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో హై టెక్నికల్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, అపర్ణ బాలమురళి, ధుషార విజయన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

ప్రియదర్శి 'డార్లింగ్' పూర్తి చేశారు

ప్రియదర్శి, నభా నటేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'డార్లింగ్'. ఈ సినిమాకు అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. తాజాగా మూవీ నుంచి మరో అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా షూటింగ్ ముగించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఒక ఫొటోను కూడా విడుదల చేసింది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల, మోయిన్, శివా రెడ్డి, మురళీధర్ గౌడ్, కళ్యాణి రాజ్, సునీత మనోహర్, ముళ్లపూడి రాజేశ్వరి, అభిజ్ఞ, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

సాయి సుదర్శన్, గిల్ సెంచరీల మోత

- **తొలి వికెట్‌కు రికార్డు భాగస్వామ్యం**
- **గుజరాత్ చేతిలో చెన్నై చిత్తు**

అహ్మదాబాద్: ప్లే-ఆఫ్ దారులు మూసుకుపోయిన గుజరాత్ జెయింట్‌కు ఊరట విజయం లభించింది. హ్యాట్రిక్ ఓటములతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న గుజరాత్ డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఝలక్ ఇచ్చింది. చెన్నై సూపర్‌కింగ్స్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 35 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ ఓపెనర్లు సెంచరీల కదం తొక్కడంతో నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 231పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 8 వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసి ఓటమిపాలైంది. గిల్, సాయి సుదర్శన్ జోడీ తొలి వికెట్‌కు ఏకంగా 210 పరుగులు చేసి రికార్డు పుటల్లో కెక్కారు. 2022లో కెఎల్ రాహుల్-డికాక్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై తొలి వికెట్‌కు 210 పరుగుల భాగస్వామ్యాన్ని సమం చేశారు.

టాస్ గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ ఎంచుకుంది. అయితే, తమ సొంతగడ్డపై మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ రికార్డు సెంచరీల మోత మోగించారు. సాయి సుదర్శన్ 51బంతుల్లో 5ఫోర్లు, 7సిక్సర్లతో 103 పరుగులు చేయగా... కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 55బంతుల్లో 9ఫోర్లు, 6సిక్సర్లతో 104 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్, గిల్ ఎడాపెడా బాదేస్తూ స్కోరుబోర్డును పరుగెత్తించారు. గిల్ సెంచరీకి ఓ ప్రత్యేకత ఉంది. ఐపిఎల్ టోర్నీ చరిత్రలో ఇది 100వ సెంచరీ కావడం విశేషం. అయితే, గిల్, సాయి సుదర్శన్ జోడీ చివర్లో నిదానించడంతో స్కోరు కూడా మందగించింది. ఆఖర్లో వచ్చిన డేవిడ్ మిల్లర్ (11నాటౌట్), షారుఖ్ ఖాన్ (2) పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. దీంతో గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 231పరుగుల భారీ స్కోర్‌ను నమోదు చేసింది. చెన్నై బౌలర్లలో తుషార్ దేశ్ పాండే 2వికెట్లు దక్కాయి. ఛేదనలో చెన్నై ఓపెనర్లు నిరాశపరిచినా.. మిఛెల్(63), మొయిన్ అలీ(56) అర్ధసెంచరీలతో రాణించారు. జడేజా (18), ధోనీ(26నాటౌట్), దూబే(21) ఫర్వాలేదనిపించారు. మోహిత్ శర్మకు మూడు, రషీద్ ఖాన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

స్కోర్‌బోర్డు...

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ (సి)దూబే (బి)దేశ్‌పాండే 103, శుభ్‌మన్ గిల్ (సి)జడేజా (బి)దేశ్‌పాండే 104, డేవిడ్ మిల్లర్ (నాటౌట్) 16, షారుక్ ఖాన్ (రనౌట్)రవీంద్ర/ సిమ్రన్‌జీత్ 2, అదనం 6. (20ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 231పరుగులు.**వికెట్ల పతనం:** 1/210, 2/213, 3/231**బౌలింగ్:** సాంట్నర్ 2-0-31-0, దేశ్‌పాండే 4-0-33-2, శార్దూల్ ఠాకూర్ 4-0-25-0, సిమ్రన్‌జీత్ సింగ్ 4-0-60-0, జడేజా 2-0-29-0, మిఛెల్ 4-0-52-0.

చెన్నై సూపర్‌కింగ్స్ ఇన్నింగ్స్: రహానే (సి)తెవాటియా (బి)వారియర్ 1, రవీంద్ర (రనౌట్)డేవిడ్ మిల్లర్ 1, గైక్వాడ్ (సి)రషీద్ ఖాన్ (బి)ఉమేశ్ యాదవ్ 0, మిఛెల్ (సి)షారుక్ ఖాన్ (బి)మోహిత్ శర్మ 63, మొయిన్ అలీ (సి)నూర్ అహ్మద్ (బి)మోహిత్ శర్మ 56, దూబే (సి)నూర్ అహ్మద్ (బి)మోహిత్ శర్మ 21, జడేజా (సి)డేవిడ్ మిల్లర్ (బి)రషీద్ ఖాన్ 18, ధోనీ (నాటౌట్) 26, సాంట్నర్ (బి)రషీద్ ఖాన్ 0, శార్దూల్ ఠాకూర్ (నాటౌట్) 3, అదనం 7. (20 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 196పరుగులు. **వికెట్ల పతనం:** 1/2. 2/2, 3/10, 4/119, 5/135, 6/165, 7/169, 8/169 **బౌలింగ్:** ఉమేశ్ యాదవ్ 3-0-20-1, సందీప్ వారియర్ 3-0-28-1, కార్తీక్ త్యాగి 4-0-51-0, నూర్ అహ్మద్ 2-0-25-0, రషీద్ ఖాన్ 4-0-38-2, మోహిత్ శర్మ 4-0-31-3

రెండో స్థానంలో నీరజ్ చోప్రా

డైమండ్ లీగ్

దోహా: భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా డైమండ్ లీగ్ తొలి అంచెలోనూ సత్తా చాటాడు. శుక్రవారం జరిగిన డైమండ్ లీగ్ తొలి లీగ్ పోటీల్లో బెస్ట్ త్రో 88.36మీ. త్రోయర్‌ను విసిరి రెండోస్థానంలో నిలిచాడు. చివరి ప్రయత్నంలో నీరజ్ ఈ ఫీట్‌ను సాధించాడు. ఇక భారత్‌కే చెందిన కిషోర్ జెనా(76.31మీ.)తో మెరిసాడు. ఇక చెక్ రిపబ్లిక్‌కు చెందిన జాకోబ్ వాడ్లెజ్ అగ్రస్థానంలో నిలువగా.. ఆండర్సన్ పీటర్స్(గ్రెనెడా) మూడోస్థానంలో ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌లే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ జరుగుతోంది.

వేగంగా వెయ్యిపరుగులతో సచిన్ రికార్డు బ్రేక్

అహ్మదాబాద్: గుజరాత్ యువ బ్యాట్స్‌మన్ సాయి సుదర్శన్ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, రుతురాజ్ గైక్వాడ్‌ల పేరిట ఉన్న ఓ రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన భారత తొలి ఆటగాడిగా సాయి సుదర్శన్ చరిత్ర పుటల్లోకెక్కాడు. ఈ రికార్డు ఇంతకుముందు సచిన్, రుతురాజ్ గైక్వాడ్ 31ఇన్నింగ్స్‌లో 1000 పరుగులు ఉండగా.. తాజాగా సాయి సుదర్శన్ కేవలం 25 ఇన్నింగ్స్‌లోనే అందుకున్నాడు. ఓవరాల్‌గా షాన్ మార్ష్ (21ఇన్నింగ్స్), లెండిల్ సిమ్మన్స్ (23) సాయి సుదర్శన్ కంటే ముందున్నారు.

ఐపిఎల్‌లో నేడు

కోల్‌కతా × ముంబయి
వేదిక: కోల్‌కతా; రా.7.30గం॥లకు

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	పా	నె.ర.
కోల్‌కతా	11	8	3	16	1.45
రాజస్తాన్	11	8	3	16	0.47
సన్‌రైజర్స్	12	7	5	14	0.40
చెన్నై	12	6	6	12	0.49
ఢిల్లీ క్యాపిటల్స్	12	6	6	12	-0.31
లక్నో	12	6	6	12	-0.76
బెంగళూరు	12	5	7	10	0.21
గుజరాత్	12	5	7	10	-1.06
ముంబయి	12	4	8	8	-0.21
పంజాబ్‌కింగ్స్	12	4	8	8	-0.42

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర.:నెట్‌రన్‌రేట్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

ఇండియా వేదిక గెలుపే దేశానికి రక్ష

- కార్పొరేట్లకే మోడీ 'వికసిత్ భారత్'
- రాజ్యాంగం, లౌకికవాదంపై తీవ్ర దాడి
- మోడీ పాలనలో సమాఖ్య స్ఫూర్తికి విఘాతం
- గుంటూరు ఎన్నికల ప్రచార సభలో సీతారాం ఏచూరి, డి రాజా

సభలో మాట్లాడుతున్న సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇండియా వేదిక గెలుపే దేశానికి రక్ష అని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. కార్పొరేట్ల కోసమే 'వికసిత్ భారత్' నినాదాన్ని మోడీ ఎత్తుకున్నారని విమర్శించారు. నేడు దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. రాజ్యాంగం, లౌకికవాదంపై తీవ్రమైన దాడి జరుగుతోందని, మోడీ పాలనతో సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతోందని తెలిపారు. బిజెపిని, దాని మిత్రులను ఓడించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఇండియా కూటమి బలపరిచిన గుంటూరు సిపిఐ ఎంపి అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్నా శివశంకరరావు, కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ గుంటూరులోని కొత్తపేటలో సిపిఐ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో వారు ప్రసంగించారు. సభకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. సభ ప్రారంభానికి ముందు బిఆర్ స్టేడియం నుండి సభాస్థలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్, వామపక్ష పార్టీల కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో ఏచూరి మాట్లాడుతూ క్లిష్టపరిస్థితుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ విజ్ఞతతో, దేశభక్తితో బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేసి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేసిన బిజెపితో చంద్రబాబు, పవన్ కల్యాణ్ జతకట్టి ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. పార్లమెంటులో బిజెపి ప్రతిపాదించిన అన్ని ప్రజా, రైతు వ్యతిరేక బిల్లులకూ టిడిపి, వైసిపి మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిస్టు రాజ్యాంగాన్ని తీసుకురావడానికి మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలో వంద కోట్ల మంది వద్ద ఎంత సంపద ఉందో అంత సంపద 22 మంది మోడీ మిత్రుల వద్ద ఉందని వివరించారు. విభజన చట్టం అమలు చేయకుండా రాష్ట్రానికి మోడీ తీరని అన్యాయం చేసినా బిజెపితో టిడిపి, వైసిపి, జనసేన అంటకాగుతున్నాయని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో మొదటి మూడు విడతల్లో బిజెపి ఓడిపోతుందని సంకేతాలు రావడంతో మోడీ తన బాణీని మార్చారని, మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత 70 ఏళ్లలో దేశంలో ఎప్పుడూ లేనంతా నిరుద్యోగం పెరిగిపోయిందని తెలిపారు. దాదాపు 42 శాతం మంది పట్టభద్రులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఖాళీగా ఉన్నారన్నారు.

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ బిజెపిని, ఆ పార్టీకి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను బిజెపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. నరేంద్ర మోడీని ప్రశ్నించలేని స్థితిలో టిడిపి, జనసేన, వైసిపి ఉండడం వల్ల రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యంపై దాడి చేస్తోందని వివరించారు. బిజెపి హఠావో... దేశ్‌కి బచావో నినాదాన్ని దేశ వ్యాప్తంగా ప్రజలు ఈ ఎన్నికల్లో అందుకున్నారన్నారు. ఓటమి భయంతో జాతులు, మతాల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టేలా మోడీ ఉపన్యాసాలు చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ సిఎం జగన్ గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని, ప్రజల ఖాతాలో రూ.2.70 లక్షల కోట్లు జమ చేసినట్లు చెప్తున్నారని, మిగతా రూ.7.30 లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. మాజీ మంత్రి, రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి రైతులకు లబ్ధి చేకూరుస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఇండియా వేదికకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సిఫార్సులు అమలైతే రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందన్నారు. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎంఎ.గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, సిపిఐ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు తూర్పు అభ్యర్థి షేక్ మస్తాన్ వలి, కాంగ్రెస్ అభ్యర్థులు జాన్‌బాబు (గుంటూరు పశ్చిమ), కొరివి వినయ్‌కుమార్ (ప్రత్తిపాడు) తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు, మంతెన సీతారాం తదితరులు

పోలవరం నిర్వాసితులను ముంచిన బిజెపి, టిడిపి, వైసిపి

- ఈ ఎన్నికల్లో వారికి బుద్ధిచెప్పండి : వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పోలవరం నిర్వాసితులను నిండా ముంచేసి బిజెపి, టిడిపి, వైసిపిలు కాంట్రాక్టర్ల జేబులు నింపాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అల్లూరి జిల్లా చింతూరులోని సిపిఎం కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. పోలవరం నిర్వాసిత మండలాలైన విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక, దేవీపట్నం, వేలేరుపాడు, కుక్కునూరులో ఎకరాకు ఐదు లక్షల రూపాయల అదనపు పరిహారం ఇప్పిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ మాట తప్పి మడమ తిప్పారన్నారు. పోలవరం నిర్వాసితుల పరిహారం విషయంలో కేంద్రంతో మాట్లాడి ఆయన సాధించిందేమీ లేదన్నారు. ప్రతి సంవత్సరం ముంపునకు గురవుతున్న నిర్వాసిత ప్రజానీకాన్ని ఏ మొహం పెట్టుకుని ఇప్పుడు ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో బిజెపి, వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ సెస్‌ల పేరుతో డబ్బులు వసూలు చేసైనా పనులు పూర్తి చేస్తామనడం సిగ్గుచేటన్నారు. గత టిడిపి, ప్రస్తుత వైసిపిల ఎన్నికల వాగ్దానాలు నీటిమూటలుగా మారాయని విమర్శించారు. పోలవరం నిర్వాసిత కుటుంబానికి రూ.6 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచి ఇస్తామని, 41.15, 45.72 కాంటూరులో మునిగే గ్రామాలకు అదనంగా 36 గ్రామాలను చేర్చి 200 గ్రామాల వారికి శాస్త్రీయ పద్ధతిలో పరిహారం ఇస్తామని చెప్పి నిర్వాసితులను మోసగించడం తగదన్నారు. బిజెపి, వైసిపిలు ఏజెన్సీలో డబ్బులు ఎర చూపి, ఓటరును మభ్యపెట్టి, ఓట్లు కొనుగోళ్లకు సిద్ధమయ్యాయన్నారు. ఎన్నికల కమిషన్ స్పందించి కట్టడి చేయాలని, లేనిపక్షంలో అవినీతితో కూడిన పాలకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారం చేపట్టి ప్రజానీకాన్ని పీడిస్తారని తెలిపారు. ముస్లిం మైనార్టీలకు, పేదరికంలో ఉన్న వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించే దానిలో కూడా మతాన్ని జొప్పించి రిజర్వేషన్లు తీసివేస్తానని చెప్పడం బిజెపి మతతత్వానికి నిదర్శనమన్నారు. మాటలతో ప్రజలను నిత్యం మోసం చేస్తున్న బిజెపి, టిడిపి, వైసిపిలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పేదలు, ఏజెన్సీలోని గిరిజనుల పక్షాన నిత్యం పోరాడుతూ, గిరిజన చట్టాల రక్షణ కోసం ఉద్యమిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావును, అరకు ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా నాయకులు పల్లపు వెంకట్, మల్లం సుబ్బమ్మ, ఎం.రాజయ్య పాల్గొన్నారు.

బిజెపిది డబుల్ ఫెయిల్యూర్ సర్కార్

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను విజన్-2020లో చేర్చింది చంద్రబాబే
- ప్రజాస్వామ్యం, లౌకికతత్వం బతకాలంటే 'ఇండియా'తోనే సాధ్యం
- భీమవరం బహిరంగ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

బహిరంగ సభలో మాట్లాడుతున్న బివి. రాఘవులు, వేదికపై కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - భీమవరం

చంద్రబాబు పదేళ్లపాటు, జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లపాటు బిజెపి పంచన, చంకన ఉన్నప్పుడు లేని డబుల్ ఇంజిన్ సర్కార్ ఇప్పుడు ఎక్కడి నుంచి వస్తుందని, బిజెపి చెప్పుకునే డబుల్ ఇంజిన్ సర్కార్ కాదని.. అది డబుల్ ఫెయిల్యూర్ సర్కార్ అని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. సిపిఎం, సిపిఐ, ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర నుంచి అన్నపూర్ణ థియేటర్, పోలీస్ బొమ్మ సెంటర్ మీదుగా ప్రకాశం చౌక్ వరకూ సాగిన ఈ ప్రదర్శనలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాఘవులు మాట్లాడుతూ.. దేశానికి, రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరగాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి, వైసిపి విడివిడిగా పోరాడుతున్నా అవి దొందూదొందేనని, వారి విధానాలు ఒకటేనని విమర్శించారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు మోడీ ప్రభుత్వం తీసుకొస్తే టిడిపి, వైసిపి ఎంపిలు కనీసం నోరెత్తకుండా వాటిని ఆమోదించారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును బిజెపి తీసుకొస్తే దాన్ని రాష్ట్రంలో జగన్ ఆమోదించి అమలు చేశారని, అప్పట్లో ప్రపంచ బ్యాంకు అప్పు కోసం విజన్-2020లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కోసం చంద్రబాబు రాశారని గుర్తు చేశారు. జగన్ కూడా మోడీపై విమర్శలు చేయకుండా ఎన్‌డిఎను తిట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, వ్యవస్థలను నాశనం చేస్తున్నారని ఇటీవల విశాఖపట్నంలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారని, వాటి గురించి పవన్‌కు ఏం తెలుసని ప్రశ్నించారు. బిజెపి, టిడిపి, వైసిపి పాలనలో సిపిఎం, సిపిఐలు అనేక ఇబ్బందులు పడ్డాయని, చివరకు ముఖ్యమంత్రి పర్యటనకొచ్చినా ముందస్తు అరెస్టుల పేరుతో నిర్బంధిస్తున్నారని అన్నారు. సిఎఎపై కనీసం నోరు మెదపని ఈ మూడు పార్టీలూ ఆ చట్టానికి మద్దతు తెలపడం దుర్మార్గమన్నారు. మోడీ అమలు చేస్తున్న పౌరసత్వం చట్టంపై మాట్లాడని టిడిపి, వైసిపి జనసేన పార్టీలు మైనార్టీలు, ముస్లింలకు అండగా ఉంటామని చెప్పడానికి సిగ్గులేదా? అని నిలదీశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేట్‌పరం చేస్తున్నా, పోలవరం ప్రాజెక్టు నిర్మించకపోయినా, విశాఖకు రైల్వేజోన్ లేకపోయినా, కడపకు స్టీల్ ఫ్యాక్టరీ ఇవ్వని డబుల్ ఇంజిన్ సర్కార్ ఎందుకని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం బతకాలంటే ఇండియా వేదికకు అధికారంతోనే సాధ్యమన్నారు.

ప్రలోభాలకు లొంగకుండా కార్మిక వర్గం ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఇప్పటి వరకూ జరిగిన ఎన్నికల్లో ఇండియా వేదిక హవా కొనసాగడంతో మోడీకి భయం పట్టుకుందన్నారు. జగన్ కూడా రాష్ట్రంలో ఈ విధంగానే భయపడుతున్నారని చెప్పారు. ఇండియా వేదిక అధికారంలోకి రావాలంటే ఈ ప్రాంతంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. సభలో మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు, నర్సాపురం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కెబిఆర్.నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడారు. కాంగ్రెస్ మాజీ ఎంపి మల్చంద్ మినా, భీమవరం, ఉండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు అంకెం సీతారం, వేగేశ్న గోపాలకృష్ణంరాజు, సిపిఎం జిల్లా నేతలు జెఎన్‌వి గోపాలన్, చింతకాయల బాబూరావు, బి.వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం సొంతూళ్లకి

హైదరాబాద్ నుండి బస్సులన్నీ ఫుల్..!

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

ఓటు హక్కు వినియోగించుకునేందుకు వివిధ ప్రాంతాల్లో ఉన్న వాళ్లు సొంత ఊళ్లకి క్యూ కడుతున్నారు. దీంతో ఆర్‌టిసి బస్సులు కిటకిటలాడుతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో విజయవాడతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు వస్తున్నారు. ఆర్టీసీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 10వ తేదీన (శుక్రవారం)హైదరాబాద్ నుంచి 222 స్పెషల్ సర్వీసులను నడుపుతున్నారు. అలాగే శనివారం 209 సర్వీసులు, ఆదివారం 121 సర్వీసులను నడుపుతున్నారు. ఈ సర్వీసులన్నీ కూడా హైదరాబాద్ నుంచి రాష్ట్రానికి వచ్చే సర్వీసులే. విజయవాడ మీదుగా ఏలూరు, రాజమండ్రి, విశాఖ, శ్రీకాకుళం, మచిలీపట్నం, తదితర ప్రాంతాలకు ఈ సర్వీసులను నడుపుతున్నారు. తెలంగాణ ఆర్టీసీ కూడా 175 సర్వీసులను నడుపుతోంది. విపరీతమైన డిమాండ్ దృష్ట్యా ఈ బస్సుల రిజర్వేషన్లు కూడా ఫుల్ అయిపోయాయి. దాదాపు వారం ముందుగానే ఈ సర్వీసులు, స్పెషల్ సర్వీసుల రిజర్వేషన్లు ప్రారంభమై, ఫుల్ అయిపోయాయని పండిట్ నెహ్రూ బస్టాండ్, విజయవాడ (పిఎన్‌బిఎస్) డిప్యూటీ సిటిఓ తెలిపారు.

ప్రైవేట్ సర్వీసుల ధరలకు రెక్కలు

ఆర్‌టిసి సీట్లన్నీ రిజర్వ్ కావటంతో, ప్రైవేట్ ట్రావెల్స్ సర్వీసుల ధరలకు రెక్కలు వచ్చాయి. సాధారణ రోజుల్లో రూ.1000 లోపు ఉండే ఆ సర్వీసుల ఛార్జీలు ఇప్పుడు డబుల్ అయ్యాయి. ఎసి, స్లీపర్ సర్వీసుల ఛార్జీలైతే మూడు రెట్లు పెరిగాయి.

ఫోన్ ట్యాపింగ్ కేసు...

ఐఎస్‌బి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అరెస్టుకు వారెంట్ జారీ

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. నోటీసులకు స్పందించకపోవడంతో సిఆర్‌పిసి 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని హైదరాబాద్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యానింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత విదేశాలకు పారిపోయిన ప్రభాకర్‌రావును పట్టుకునేందుకు ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృందం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సిఆర్‌పిసి 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ముంబయి కోచ్‌గా సాల్వి

- ఛైర్మన్‌గా సంజయ్ పాటిల్

ముంబయి: ముంబయి క్రికెట్ అసోసియేషన్(ఎంసిఎ) కోచ్, ఛైర్మన్‌లకు ఓంకార్ సాల్వీ, సంజయ్ పాటిల్ ఎంపికయ్యారు. ఈమేరకు ఎంసిఎ శుక్రవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2024-25 సీజన్‌లకు ముంబయి జట్టుకు హెడ్‌కోచ్‌గా ఓంకార్ సాల్వీని మళ్లీ కొనసాగనున్నట్లు.. ఛైర్మన్‌గా సంజయ్ పాటిల్ సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. సంజయ్ పాటిల్ ముంబయి తరఫున 33ఫస్ట్‌క్లాస్ క్రికెట్ మ్యాచ్‌లు ఆడాడు. 1989-90 నుంచి 1993-94వరకు ముంబయి తరఫున ఆడారు. అలాగే పురుషుల అండర్-23 సెలెక్షన్ కమిటీ ఛైర్మన్‌గాను కొనసాగారు. ఇక ముంబయి సెలెక్షన్ కమిటీలో రవి ఠక్కర్, జితేంద్ర థాక్రే, కిరణ్ పొవార్, విక్రాంత్ యేలిగటి తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శశిథరూర్, చిత్రంలో కాంగ్రెస్ విశాఖ ఎంపి అభ్యర్థి సత్యారెడ్డి, పలువురు ఎమ్మెల్యే అభ్యర్థులు

విభజన హామీలన్నీ అమలు చేస్తాం

మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఆంధ్రప్రదేశ్ చాలా ప్రాధాన్యతగల రాష్ట్రమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ హామీ ఇచ్చారు. విశాఖలోని ఓ హోటల్‌లో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్ర విభజన హామీలన్నింటినీ అమలు చేస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖకు రైల్వే జోన్ విషయంలోనూ ద్రోహం చేసిందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని చెప్పారు. పార్లమెంటులో రాష్ట్ర విభజన బిల్లుపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రత్యేక హోదా పదేళ్లు ఇస్తామని బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయకపోవడం దారుణమన్నారు. బిజెపి చాలా రాష్ట్రాలలో నష్టపోయిందని, ఎన్నికల ప్రచారంలో మోడీ చాలా అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికి హిందూత్వాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా మూడు విడతల ఎన్నికలు పూర్తయ్యాయని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. షర్మిలకు పిసిసి పగ్గాలు అప్పజెప్పడం గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ వైఎస్ఆర్ కుమార్తెగా, ఆయన వారసురాలుగా కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల వచ్చారన్నారు. ఆమె పోరాట పటిమగల మహిళ అని చెప్పారు. జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ విశాఖ జిల్లా అధ్యక్షులు వి.శ్రీనివాస్, విశాఖ ఎంపీ అభ్యర్థి పి.సత్యారెడ్డి, తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి గుత్తుల శ్రీనివాస్, దక్షిణం అభ్యర్థి వాసుపల్లి సంతోష్, భీమిలి అభ్యర్థి వర్మ, ఉత్తరం అభ్యర్థి రామారావు పాల్గొన్నారు.

జిఒ 3 రద్దు విషయంలో..

జివియల్... కమ్యూనిస్టులపై బురద చల్లొద్దు

- సిపిఎం నేత కిల్లో సురేంద్ర

ప్రజాశక్తి - అరకులోయ (అల్లూరి జిల్లా)

బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్.నరసింహారావు అరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా జిఒ నెంబర్ 3 రద్దు కావడానికి కమ్యూనిస్టులే కారణమంటూ చెప్పడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర ఖండించారు. జిఒ 3 రద్దయిన తర్వాత జివిఎల్ మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. కమ్యూనిస్టులపై బురదజల్లడం కాదని, ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాలు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలోని గిరిజన భవన్‌లో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. జిఒ 3ను సుప్రీం కోర్టు 2020లో రద్దు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించి ఆదివాసీలకు అండగా నిలిచింది తామేనన్నారు. ఎన్నికల ముందు ఆదివాసీ గిరిజన సంఘం నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతునిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సిపిఎం అరకు ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనర్స జిఒ 3పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రివ్యూ పిటిషన్ కూడా వేశారని తెలిపారు. జిఒ 3కి చట్టబద్ధత కల్పించాలని ఆదివాసీలకు మద్దతుగా సిపిఎం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్న విషయం బిజెపి నేత జివిఎల్‌కు తెలియదేమోనని అన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం జిఒ 3కి బిజెపి కట్టుబడి ఉందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అంతగా చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో జిఒ 3కి చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై బిజెపి పదేళ్లుగా తీవ్రమైన దాడి చేస్తోందని తెలిపారు. అటవీ హక్కుల చట్టాన్ని సవరించి ఆదివాసీ ప్రాంతాలను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే విధానాన్ని అనుసరిస్తోందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 2.30 లక్షల మంది ఆదివాసీలు మునిగిపోతుంటే ఆదుకోకుండా మోసగించిందన్నారు. అల్లూరి జిల్లాలో చింతపల్లి, అనంతగిరి మండలాల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల పేరుతో అడవులను అదానీమయం చేసిందని వివరించారు. జివిఎల్ అవాకులు చవాకులు పేలడాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల్లో సిపిఎం, ఇండియా బ్లాక్‌ను గెలిపించాలని సురేంద్ర విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు కె.రామారావు, పోతురాజు పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపారుల ఇళ్లల్లో ఐటి సోదాలు

భారీ మొత్తంలో నగదు, బంగారం, పత్రాలు స్వాధీనం

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

అధికారులు తనిఖీ చేస్తున్న వస్త్రవ్యాపారి ఇళ్లు

గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలో వస్త్ర వ్యాపారుల ఇళ్లల్లో ఆదాయపన్ను శాఖాధికారులు తనిఖీలు చేపట్టారు. స్థానిక మెయిన్ బజారులో ఉండే ముగ్గురు వస్త్రవ్యాపారుల ఇళ్లల్లో గురువారం తెల్లవారుజాము నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో రూ.25 కోట్లకు సంబంధించిన వివిధ రకాల పత్రాలు, చెక్కులు, రూ.8.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వారి నివాసాల్లోని అండర్ గ్రౌండ్‌లో దాచిన లాకర్‌ను అధికారులు గుర్తించి, 100 కిలోల వెండి వస్తువులు, బంగారం బిస్కెట్లు, పెద్ద మొత్తంలో చెక్కులు, ప్రామిసరీ నోట్లు, కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఏడాది క్రితం పట్టణానికి చెందిన ఓ వస్త్ర వ్యాపారి ఈ ముగ్గురు సోదరుల వద్ద రూ.కోటితో చిట్స్ కట్టించారని, అయితే ఆ కంపెనీ దివాలా తీయడంతో ముగ్గురు సోదరులూ కలిసి తమతో డబ్బులు కట్టించిన వ్యాపారిపై ఒత్తిడి చేశారని సమాచారం. రూ.కోటి కోసం చెక్కులు, ప్రామిసరీ నోట్లు రాయించుకొని కూడా డబ్బుల కోసం ఒత్తిడి చేస్తుండడంతో వీరిపై సదరు వ్యాపారి ఐటి అధికారులకు ఫిర్యాదు చేశారని, ఈ నేపథ్యంలో తనిఖీలు చేపట్టారని తెలిసింది.

అంతర్జాతీయ క్రికెట్‌కు మున్రో గుడ్‌బై

వెల్లింగ్టన్: న్యూజిలాండ్ విధ్వంసకర ఓపెనర్ కోలిన్ మున్రో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు శుక్రవారం ప్రకటించాడు. టి20 ప్రపంచకప్-2024 కివీస్ జట్టులో చోటు ఆశించిన మున్రోకు సెలక్టర్లు మొండి చేయి చూపించారు. ఈ క్రమంలో జట్టులో చోటు దక్కకపోవడంతోనే మున్రో అంతర్జాతీయ క్రికెట్‌కు విడ్కోలు పలికినట్లు సమాచారం. "అత్యున్నత స్థాయిలో న్యూజిలాండ్ క్రికెట్‌కు ప్రాతినిథ్యం వహించడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. అన్ని ఫార్మాట్‌లలోనూ దేశపు జెర్సీని నేను ధరించాను. అది నేను నా జీవితంలో సాధించిన అతి పెద్ద విజయం. మళ్లీ న్యూజిలాండ్ తరపున ఆడేందుకు ఎంతో ఆతృతగా ఎదురు చూశాను. కానీ టి20 వరల్డ్‌కప్‌లో జట్టులో నా పేరు లేదు. కాబట్టి క్రికెట్‌కు వీడ్కోలు పలకడానికి ఇదే సరైన సమయం అని భావించా' అని ఆ ప్రకటనలో తెలిపాడు. మున్రో కివీస్ తరపున 100కు పైగా మ్యాచ్‌లు ఆడాడు. 2014, 2016 టి20 వరల్డ్‌కప్‌లలో న్యూజిలాండ్ జట్టులో మున్రో భాగమయ్యాడు. అంతర్జాతీయ టి20 క్రికెట్‌లో మూడు సెంచరీలు కొట్టాడు. 2012లో అంతర్జాతీయ క్రికెటలో అడుగిడిన మున్రో.. కెరీర్‌లో 57వన్డేలు, 65టి20లు, ఒక టెస్టు మ్యాచ్ ఆడాడు. టి20ల్లో 47 బంతుల్లో సెంచరీ చేసిన రికార్డు అతడి పేరిట ఉంది. 2018లో వెస్టిండీస్ పై ఈ ఘనత సాధించాడు.

పాత డేటాకు మతం రంగులు..

- పిఎం-ఇఎసి నివేదికపై నిపుణులు, మేధావులు
- 1950 నుంచి అన్ని మతాల జనాభా పెరిగింది
- మైనారిటీల జనాభానే పెరిగిందన్న వాదన సరికాదు
- ఎన్నికల ముందే ఇలాంటి గణాంకాలు దేనికని ప్రశ్న



న్యూఢిల్లీ : దేశంలో హిందువుల జనాభా తగ్గిందనీ, మైనారిటీల జనాభా పెరిగిందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (పిఎం-ఇఎసి) నుంచి వచ్చిన నివేదిక ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతున్నది. ఎన్నికల ముందు ఇలాంటి గణాంకాలు రావటానికి గల కారణాన్ని మేధావులు, సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. పాత డేటాను ఉపయోగించి ఒక కొత్త కోణంలో గణాంకాలను తయారు చేశారని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు. 1950 నుంచి 2015 మధ్య భారతదేశ జనాభాలో మైనారిటీల వాటా పెరిగిందనీ, హిందూ జనాభా వాటా తగ్గిందని సదరు నివేదిక హైలెట్ చేసిన విషయం విదితమే. అయితే, భారత్‌లోని అన్ని మత సమూహాల జనాభా 1950-2011 నుంచి పెరుగుతూనే ఉన్నదని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.

'ప్రస్తుతం దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. బిజెపి బహిరంగంగా ముస్లిం వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహిస్తున్నది. వారిని భయపెట్టే పనిలో నిమగ్నమై ఉన్నది. ఇలాంటి తరుణంలో ఈ నివేదిక సమాచారం వెల్లడికావటం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది. మీడియాలోని కొన్ని విభాగాలలో దీనిని ఉదహరించిన విధానం బిజెపి చేస్తున్న తప్పుడు కథనాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే మరో ప్రయత్నంగా కనిపిస్తుంది. గత నెలలో జరిగిన రాజకీయ ర్యాలీలో స్వయంగా ప్రధాని మోడీ ముస్లింలను 'ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉన్నవారు' అని ప్రస్తావించారు. గతంలో బిజెపి నేతలు ఉపయోగించిన దూషణలనే ఆయన పునరావృతం చేశారు' అని నిపుణులు, మేధావులు అంటున్నారు. బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా వెళ్తుందనీ, అందులో భాగమే పీఎంఈఏసీ నివేదిక అని వారు ఆరోపిస్తున్నారు.

పిఎం-ఇఎసి ఉదహరించిన పాత జనాభా గణన డేటాను పరిశీలిస్తే.. ఉత్తర భారతదేశంలో 'హిందువులు', 'ముస్లిం' వృద్ధి రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలుస్తున్నది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది తన మధ్యంతర బడ్జెట్ ప్రసంగంలో దీనిపై ఒక కమిటీని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడారు. 'వేగవంతమైన జనాభా పెరుగుదల, జనాభా మార్పుల నుంచి ఉత్పన్నమయ్యే సవాళ్లను లోతుగా పరిశీలించటానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తుంది. 'వికసిత్ భారత్' లక్ష్యానికి సంబంధించి ఈ సవాళ్లను సమగ్రంగా పరిష్కరించటానికి కమిటీ సిఫారసులు చేయవలసి ఉంటుంది' అని వివరించారు. అయితే, 2019లో సమర్పించిన ఆర్థిక సర్వే.. జనాభా పెరుగుదలలో తీవ్ర మందగమనం ఉన్నదని చెప్పగా, 2024లో ఆమె బడ్జెట్ ప్రసంగం జనాభా వేగంగా పెరుగుతున్నదని వివరించారు.

అయితే, మే 7న 'మతపరంగా మైనారిటీల వాటా: క్రాస్-కంట్రీ విశ్లేషణ (1950-2015)' పేరుతో విడుదలైన నివేదిక విషయంలో పిఎం-ఇఎసి సభ్యులు షమిక రవి, ఇతర రచయితలు ఆందోళనను సూచించడానికి ప్రయత్నించారు. 'భారత జనాభా లెక్కల ప్రకారం..గత మూడు దశాబ్దాలుగా ముస్లింల దశాబ్ద వృద్ధి రేటు క్షీణిస్తోంది. ప్రత్యేకించి, ముస్లింల దశాబ్ద వృద్ధి రేటు 1981-1991లో 32.9 శాతం నుంచి 2001-2011లో 24.6 శాతానికి తగ్గింది. ఇదే కాలంలో హిందువుల వృద్ధి రేటు 22.7 శాతం నుంచి 16.8 శాతానికి పడిపోయింది. జనాభా లెక్కల డేటా 1951 నుంచి 2011 వరకు అందుబాటులో ఉన్నది' అని నిపుణులు కొందరు చెప్తున్నారు.

ముంబయికి చెందిన ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ మాజీ అధిపతి, ప్రముఖ డెమోగ్రాఫర్ కె.ఎస్. జేమ్స్ 1951-61 నుంచి 2001-2011 జనాభా లెక్కల మధ్య భారతదేశంలోని అన్ని మతాలలో ముస్లింలు అత్యధిక జనాభా పెరుగుదలను నమోదు చేశారని జేమ్స్ 2021లో రాసుకొచ్చారు. అయితే, ముస్లిం జనాభా పెరుగుదల రేటు ఏడు శాతం తగ్గగా.. హిందువుల రేటు మూడు శాతం పాయింట్లు మాత్రమే పడిపోయిందని కొందరు నిపుణులు చెప్తున్నారు.

భారత్ 2011 నుంచి జనాభా గణనను నిర్వహించలేదు. కానీ ఇతర విశ్వసనీయ ప్రపంచ సర్వేలు ఇటీవల చైనాను అధిగమించాయని వెల్లడించాయి. ఇప్పుడు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్నాయని సూచిస్తున్నాయి. భారత్ జనాభా పెరుగుదలలో 'రిప్లేస్‌మెంట్ లెవెల్స్' సాధించింది. ఒక స్త్రీ సగటున 2.1 పిల్లలకు జన్మనిస్తే, దానిని 'రిప్లేస్‌మెంట్ ఫెర్టిలిటీ రేటు'(ఆర్ఎఫ్‌టి) అంటారు. స్త్రీకి జన్మనిచ్చే పిల్లల సంఖ్యను మొత్తం సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) అంటారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్)-5 ప్రకారం భారతదేశ ప్రస్తుత టీఎఫ్ఆర్ 2.0. ఇది భర్తీ సంతానోత్పత్తి రేట్ల ప్రకారం అవసరమైన రీప్లేస్‌మెంట్ లెవెల్స్‌లో భారతదేశాన్ని కొద్దిగా తగ్గించేలా చేస్తుంది.

చైనా జనాభా, అనేక దశాబ్దాలుగా పెరిగిన తర్వాత, క్షీణించడం ప్రారంభించింది. ఈ ధోరణి భారత్ విషయంలో మాత్రం కనిపించటం లేదని అంటున్నారు నిపుణులు, దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో ముందుండగా.. ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం అధిక జనాభాను నిరోధించలేకపోతున్నాయని చెప్తున్నారు. 2067 వరకు ఊహించని విధంగా భారతదేశ జనాభా క్షీణించడం ప్రారంభించే ముందు, భారతదేశం వివిధ రంగాల్లో ప్రధాన విధాన సవాళ్లను ఎదుర్కోబోతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

లక్నోలో రాజ్యాంగ సదస్సులో అభివాదం చేస్తున్న రాహుల్, అఖిలేశ్

ఉత్తరాన 'ఇండియా' తుపానే !

- రాహుల్ గాంధీ

కనౌజి (యుపి) : ఉత్తరప్రదేశ్‌లో ఇండియా ఫోరం తుపాను వస్తోందని, ఈ సారి నరేంద్ర మోడీ ప్రధాని పదవిని చేపట్టలేరని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శుక్రవారం వ్యాఖ్యానించారు. 'ఈసారి మోడీ ప్రధాని కాలేరని కావాలంటే రాసిస్తా, ఇక అదంతా ముగిసిన అధ్యాయమే." అని కనౌజిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పేర్కొన్నారు. ఈ స్థానం నుండి సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పోటీ చేస్తున్నారు. రాహుల్, అఖిలేష్‌లతో పాటూ ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ ర్యాలీలో ప్రసంగించారు. ఈసారి ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేస్తోంది. విద్వేషాలతో నిండిన బజారులో భారత్ జోడో యాత్ర, న్యాయ యాత్రలతో పాటుగా ప్రేమ దుకాణాలను ప్రారంభించామని రాహుల్ వ్యాఖ్యానించారు. వ్యాపారవేత్తలు అదానీ, అంబానీలతో కాంగ్రెస్‌కు సంబంధ బంధవ్యాలున్నాయని ఇటీవల మోడీ చేసిన ఆరోపణలను రాహుల్ తిప్పికొట్టారు. గత పదేళ్ళలో మోడీ ఒక్కసారి కూడా వారి పేర్లను ప్రస్తావించలేదని, కానీ ఈసారి తనను కాపాడతారనుకుంటూ వారి పేర్లను చెబుతున్నారని అన్నారు. 'ఇండియా బ్లాక్ నన్ను చుట్టుముట్టింది, నేను ఓడిపోతున్నాను, దయచేసి నన్ను రక్షించండి, అదానీ, అంబానీ దయచేసి నన్ను కాపాడండి" అంటూ మోడీ వేడుకున్నట్లుగా ఉందని రాహుల్ ఎద్దేవా చేశారు. వారిద్దరూ మోడీకి అనుంగు మిత్రులని వ్యాఖ్యానించారు. గత సమాజ్‌వాదీ ప్రభుత్వ హయాంలో కనౌజిలో అభివృద్ధి బాగా జరిగిందని అఖిలేష్ చెప్పారు. హైవేపై ప్రయాణించే ప్రజలకు తెలుసు, అది నిర్మించింది సమాజ్‌వాదీనే అని అన్నారు. రిజర్వేషన్లను ఆపేసేందుకు రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బిజెపి చూస్తోందని ఆప్ నేత విమర్శించారు.

యుపి ముస్లిం ఓటర్లపై ఖాకీజులుం

- ఐడి కార్డులు లాక్కొని దాడులు
- 7న జరిగిన పోలింగ్‌లో అక్రమాలు

లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ లోక్‌సభ నియోజకవర్గంలో ఈ నెల 7న మూడో దశలో భాగంగా పోలింగ్ జరుగుతుండగా పోలీసులు రెచ్చిపోయారు. ముఖ్యంగా ముస్లింలు మెజార్టీగా ఉన్న గ్రామాల్లో బీభత్సం సృష్టించారు. పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించి ఓటర్ల నుంచి ఆధార్ వంటి గుర్తింపు కార్డులు, ఓటింగ్ స్లిప్పులు లాక్కొన్నారు. ఓటర్లను ఫైబర్ లాఠీలు, చెక్క లాఠీలతో చావబాదారు. పోలీసుల దాడుల నుంచి తప్పించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల నుంచి బయటకు పరుగులు తీశారు. దీంతో నిమిషాల వ్యవధిలోనే పోలింగ్ కేంద్రాలు నిర్మానుష్యంగా మారాయి. సంభాల్‌లోని అస్మోలి అసెంబ్లీ నియోజకవర్గంలోని అనేక ముస్లిం మెజార్టీ గ్రామాల్లో ఇదే పరిస్థితి. పోలీసుల కొట్టిన దెబ్బలు గ్రామస్తులను ఇంకా వెంటాడుతున్నాయి. పోలింగ్ రోజున అనేక మందిని పోలీస్‌స్టేషన్‌ల్లో బలవంతంగా గంటల కొద్ది నిర్బంధించారని గ్రామస్తులు చెబుతున్నారు. పోలీసులు దాడికి పాల్పడుతున్న ఘటనలను కొంత మంది వీడియోలు తీశారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

ఓవారి గ్రామంలో 70 ఏళ్ల బానో ఓటు వేసి వస్తుండగా పోలీసులు అకారణంగా ఆమెపై దాడికి పాల్పడ్డారు. దెబ్బల కారణంగా వాచిన కుడి చెంప, రక్తంతో ఉన్న మోకాలిని ఆమె చూపిస్తూ 'నా జీవితంలో అనేకసార్లు ఓటు వేశాను. కానీ ఇలాంటిది ఎప్పుడూ చూడలేదు' అని ఆవేదన వ్యక్తం చేసింది. మన్సూర్‌పూర్ గ్రామంలోనూ ఇలాంటి దాడులు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. సుమారు 10 ఎస్‌యువీల్లో పోలింగ్ కేంద్రం వద్దకు 40 మంది పోలీసులు చేరుకుని లాఠీలతో దాడులకు తెగబడ్డారని చెప్పారు.

సంభాల్ లోక్‌సభ స్థానంలో బిజెపికి ఆదరణ లేదు. 2019 ఎన్నికల్లో ఇక్కడ నుంచి ఎస్‌పి అభ్యర్థి విజయం సాధించారు. అలాగే 2022 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపికి ముస్లిం గ్రామాల నుంచి ఓట్లు పడలేదు. దీంతో ఈ గ్రామాలను లక్ష్యంగా చేసుకుని పోలీసులు దాడులకు తెగించారు. ముస్లిం గ్రామాల్లో దాడులు జరిగాయని ఎస్‌పి అభ్యర్థి జియా ఉర్ రెహ్మాన్, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి చౌదరి సౌలత్ అలీ కూడా ధృవీకరించారు. పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, మరిన్ని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఐటి శాఖ అత్యుత్సాహం వల్లనే పార్టీ ఖాతాల స్తంభన : సిపిఎం విమర్శ

తిరువనంతపురం : బ్యాంక్ ఆఫ్ ఇండియా తప్పు పాన్ నెంబరును కొట్టడంతో ఆదాయపన్ను శాఖ సిపిఎం త్రిస్సూర్ జిల్లా శాఖ ఖాతాలను స్తంభింపచేసిందని సిపిఎం కేరళ రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.గోవిందన్ శుక్రవారం తెలిపారు. త్రిస్సూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఎల్‌డిఎఫ్ ప్రచారాన్ని దెబ్బ తీయాలని బిజెపి కేంద్ర నాయకత్వం ప్రయత్నించిందని, ఐటి శాఖ అత్యుత్సాహం చూస్తే ఈ విషయం స్పష్టమవుతోందన్నారు. ఐటి రిటర్న్‌లు దాఖలు చేయకుండా తమ ఖాతాల్లో లెక్కకు రాని డబ్బును సిపిఎం అక్రమంగా నిల్వ చేస్తోందనే తప్పుడు ప్రచారాన్ని సృష్టించే లక్ష్యంతోనే ఒక వర్గానికి చెందిన మితవాద మీడియా ఈ కుట్ర పన్నిందన్నారు. సిపిఎం ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలన్నీ పారదర్శకంగా వుంటాయని గోవిందన్ పునరుద్ఘాటించారు. ఇందులో దాచిపెట్టేదేమీ లేదన్నారు. పార్టీ లెవీల నుండి, చిన్న చిన్న దాతలు ఇచ్చే విరాళాల నుండి పార్టీ నిధులను సమకూర్చుకుంటామని, పార్టీ ఆర్థిక సమగ్రత నిబద్ధతకు ఇదొక సాక్ష్యమని చెప్పారు.

పాలస్తీనాకు సంఘీభావం

గాజా ప్రజలను కరువు కాటకాలకు గురిచేస్తూ ఉధృతంగా దాడులు జరుపుతున్న ఇజ్రాయిల్ దారుణాలను నిరసిస్తూ మే 20వ తేదీన సిపిఎం టీచర్లను, విద్యార్థులను, మహిళలను సమీకరించనున్నట్లు గోవిందన్ తెలిపారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ విచక్షణారహితంగా దాడులు జరపడాన్ని నిరసిస్తూ అమెరికా సహా పలు దేశాల్లో ఆందోళనలు జరుపుతున్న విద్యార్థి లోకానికి సిపిఎం సంఘీభావం తెలిపింది.

పోలింగ్ శాతం వెల్లడిలో జాప్యంపై పిటీషన్

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో తొలి మూడు దశలకు సంబంధించిన తుది పోలింగ్ శాతాన్ని ప్రకటించడంలో జాప్యాన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో శుక్రవారం పిటీషన్ దాఖలయింది. న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నెహ రతి, చార్లీ డిసౌజకు చెందిన అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ (ఎడిఆర్) వేసిన ఈ పిటీషన్ పోలింగ్ శాతాన్ని ప్రకటించడంలో జాప్యాన్ని ప్రశ్నించడంతోపాటు ఎన్నికల కమిషన్ ప్రారంభంలో ప్రకటించిన శాతాలతో పోలిస్తే తుది శాతాలు భారీగా పెరగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుత ఎన్నికల్లో ప్రతీ దశ ఓటింగ్ తరువాత పోలింగ్ స్టేషన్లలో నమోదైన పోలింగ్ శాతం కాపీలను స్కాన్ చేసి ఇసి అధికారిక వైబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కూడా ఈ పిటీషన్ సుప్రీంకోర్టును కోరింది.

మాల్దీవుల భద్రత కోసమే భారత సైన్యం ఉపసంహరణ!

- దౌత్య రంగ నిపుణుల విశ్లేషణ

న్యూఢిల్లీ, మాలే : మాల్దీవుల నుంచి భారత దళాల ఉపసంహరణ గురువారంతో పూర్తయింది. ఈ ఉపసంహరణ అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా జరిగిందని ఈ రంగానికి చెందిన నిపుణులు స్పష్టం చేశారు. అలాగే భారత సైన్యం ఉపసంహరణ కోసం మాల్దీవులు చేసిన అభ్యర్థన వెనుక ఆ దేశ ప్రజల మనోభావాలు, జాతీయ భద్రత, గౌరవం వంటి అవసరాలు ఉన్నాయని దౌత్య రంగానికి చెందిన పలువురు నిపుణులు తెలిపారు. అలాగే, చైనా అనుకూల విధానం కారణంగానే ఈ ఉపసంహరణకు మాల్దీవుల అధ్యక్షులు పిలుపునిచ్చారనే ప్రచారాన్ని కూడా నిపుణులు తీవ్రంగా ఖండించారు. మాల్దీవులు స్వతంత్ర సార్వభౌమ దేశం కాదని, భారతదేశ ప్రభావ పరిధిలో భాగమని భావించడం వలనే ఇటువంటి ప్రచారం జరిగిందని నిపుణులు చెప్పారు. మాల్దీవులు సార్వభౌమాధికారం కలిగిన దేశమని, అంతర్జాతీయ చట్టాలు-నిబంధనలు ప్రకారం భారత్ తన దళాలను ఉపసంహరించుకోవాలని సిచువాన్ ఇంటర్నేషనల్ స్టడీస్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్ లాంగ్ జింగ్‌చున్ అన్నారు. భారతదేశం తన దళాలను ఉపసంహరించుకోకపోతే మాల్దీవుల అంతర్జాతీయ ప్రతిష్ఠ దెబ్బతింటుందని అన్నారు.

కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై విచారణను ఢిల్లీ హైకోర్టు ఈనెల 24కు వాయిదా వేసింది. అలాగే కవిత పిటిషన్ పై తమ స్పందన తెలపాలని ఇడికి నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో రౌస్ అవెన్యూ (ట్రయల్) కోర్టు ఈనెల 6న బెయిల్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అక్రమ అరెస్ట్, అనారోగ్య సమస్యలను పేర్కొంటూ ఆమె న్యాయవాది మోహిత్ రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపారు. కవిత తరపు సీనియర్ న్యాయవాదులు విక్రమ్ చౌదరి, నితేష్ రాణా, మోహిత్ రావులు హాజరయ్యారు. ఇడి తరపున న్యాయవాది జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం... ఈనెల 24న తదుపరి విచారణ చేపడతామని వెల్లడించింది.

బ్రిజ్ భూషణ్‌పై సాక్ష్యాధారాలున్నాయి

- ఛార్జిషీట్ దాఖలుకు ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపులు కేసులో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులు బ్రిజ్ భూషణ్‌కు వ్యతిరేకంగా తగినన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయని, అతనిపై మరిన్ని అభియోగాలు నమోదు చేయాలని ఢిల్లీ కోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఐపిసిలోని సెక్షన్ 354, 354-ఎ, 506 కింద బ్రిజ్ భూషణ్‌పై అభియోగాలు నమోదు చేయాలని రోస్ అవెన్యూ కోర్టు పోలీసుల్ని ఆదేశించడంతో అతనిపై విచారణకు మార్గం సుగమం అయింది. ఈ సెక్షన్ల కింద నిందితుడు 1పై అభియోగాలు నమోదు చేయడానికి తగినన్ని ఆధారాలను కోర్టు నమోదు చేసిందని అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ప్రియాంక రాజ్‌పూత్ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. అలాగే ఫెడరేషన్ మాజీ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌పై కూడా సెక్షన్ 506 కింద అభియోగాలు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21కు వాయిదా వేసింది. కాగా, ఇప్పటికే బ్రిజ్ భూషణ్‌పై సెక్షన్ 354డి కింద ఢిల్లీ పోలీసులు గత ఏడాది జూన్ 15న ఛార్జిషీట్ నమోదు చేశారు. మహిళా రెజ్లర్లపై బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.

నియంతృత్వం నుంచి దేశాన్ని రక్షించండి

- విడుదల అనంతరం ఓటర్లకు కేజ్రీవాల్ పిలుపు

కేజ్రీవాల్ విడుదల సందర్భంగా మిఠాయిలు పంచుకుంటున్న ఆమాద్మీ కార్యకర్తలు

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం సాయంత్రం తీహార్ జైలు గేట్ 4 నుంచి కేజ్రీవాల్ బయటకు వచ్చారు. 50 రోజుల తరువాత జైలు నుంచి బయటకు కేజ్రీవాల్‌కు భార్య సునీతా కేజ్రీవాల్, అతిషి, సౌరభ్ భరద్వాజ్ వంటి ఆప్ నాయకులతో పాటు భారీ సంఖ్యలో ఉన్న ఆప్ కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నియంతృత్వం నుంచి దేశాన్ని రక్షించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టులో జడ్జీలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 'సుప్రీంకోర్టు జడ్జీలందరికీ కృతజ్ఞతలు, వారి వల్లనే నేను మీ ముందు ఉన్నాను' అని కేజ్రీవాల్ అన్నారు. అలాగే తన విడుదలకు 'హనుమంతుడు ఆశీర్వాదం' కూడా దోహదం చేసిందన్నారు. శనివారం ఢిల్లీలోని కన్నాట్ ప్రాంతంలో ఉన్న హనుమాన్ ఆలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.

మైనింగ్ ప్రాంతానికి వెళ్లి ఇసుక తవ్వకాలు ఆపేయండి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ అక్రమంగా మైనింగ్ జరుగుతోందో ఆయా ప్రాంతాలకు ప్రత్యక్షంగా వెళ్లి అధికారులే ఇసుక తవ్వకాలను ఆపేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలపై పలువురు కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో సంబంధిత భాగస్వామ్య పార్టీలకు అఫిడవిట్ దాఖలు చేయాలని ఇదివరకే సుప్రీం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇసుక తవ్వకాలపై జెపి వెంచర్స్ దాఖలు చేసిన అఫిడవిట్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం తక్షణమే అక్రమ శాండ్ మైనింగ్‌ను అడ్డుకోవాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వెంటనే మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లి ఆపాలని నిర్దేశించింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. 'మీ చర్యలన్నీ కాగితాలపైనే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో కనిపించవు' అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్‌జిటి తీర్పును యథాతథంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అనుమతులు ఉన్న చోట మ్యానువల్‌గా మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాలని పేర్కొంది. పిటిషనర్ నాగేంద్ర కుమార్ అక్రమ ఇసుక తవ్వకాలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించింది. పిటీషనర్ ఫిర్యాదులపైన వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఏపి ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసం ఆదేశాలు జారీ చేసింది. అక్రమ తవ్వకాలకు పాల్పడినవారిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేసినా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

రఫాపై భీకర దాడులు

- రెచ్చిపోతున్న ఇజ్రాయిలీ సేనలు
- తూర్పు ప్రాంతాన్ని ముట్టడించిన యుద్ధ ట్యాంకులు
- రెండు ప్రధాన సరిహద్దు మార్గాల మూసివేత
- మానవ విపత్తుకు దారి తీస్తుందన్న ఐరాస
- పశ్చిమ దేశాల సన్నాయి నొక్కులు



రఫాలో మోహరించిన ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులు

రఫా: అంతర్జాతీయ సమాజం అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ దక్షిణ గాజా నగరమైన రఫాపై ఇజ్రాయిల్ దాడులను మరింత ముమ్మరం చేసింది. నివాస ప్రాంతాలను, ప్రభుత్వ భవనాలను లక్ష్యంగా చేసుకుని బాంబులు, ఫిరంగులు, డ్రోన్లతో దాడి చేస్తోంది. ఇప్పటికే లక్ష మందికిపైగా ప్రజలు రఫా నగరాన్ని వీడి ఇతర ప్రాంతాలకు పారిపోయారు. ఈ వారం ఆరంభంలో రఫాపై దాడికి దిగిన ఇజ్రాయిల్ సైన్యం మొదట హమాస్ స్థావరాలకే వీటిని పరిమితం చేస్తామని చెప్పింది. దానికి భిన్నంగా ఇప్పుడు సరిహద్దు మార్గాలను పూర్తిగా మూసివేసి, రఫా తూర్పు ప్రాంతాన్ని యుద్ధ ట్యాంకులతో ముట్టడించి గత రెండు రోజులుగా ఇజ్రాయిల్ దాడుల్లో 109 మంది చనిపోయారు. ఉత్తర గాజా నుంచి హమాస్ ఇజ్రాయిల్ దళాలపై గురువారం రాకెట్లతో దాడిచేసినట్లు ఎఎఫ్‌పి వార్తా సంస్థ తెలిపింది. రఫా నుంచి ఇజ్రాయిల్ బలవంతంగా తరిమేసిన లక్షా పదివేల మంది శరణార్థులు సెంట్రల్ గాజాలోని దీర్ అల్లాలామ్‌కు చేరుకున్నారు. ఈజిప్టుకి, గాజాకు మధ్య సరిహద్దు మార్గమైన రఫా బోర్డర్ క్రాసింగ్, ఇజ్రాయిల్‌కి, గాజాకు మధ్య వున్న కరెమ్ అబూ సలేం క్రాసింగ్‌ను ఇజ్రాయిల్ సైన్యం పూర్తిగా దిగ్బంధించింది. దీంతో ఆహారం, ఇంధనం, మందులను తీసుకుని వస్తున్న 400 ట్రక్కులు సరిహద్దుకు ఆవల ఈజిప్టువైపు నిలిచిపోయాయి. గాజాలో ప్రజల ఆకలి తీర్చేందుకు రోజుకు కనీసం 500 ట్రక్కుల ఆహారం, మందులు అవసరమవుతాయని ఐరాస సహాయక సంస్థ తెలిపింది. ఇజ్రాయిల్ చర్య మూలంగా రఫాలోని 15 లక్షల మంది ఆకలి రక్కసి కోరల్లో చిక్కుకునే ప్రమాదం ముంచుకొస్తోంది. . ప్రస్తుతానికి రఫాలో మూడు రోజులకు సరిపడా ఇంధనం, ఆహార నిల్వలు మాత్రమే మిగిలి ఉన్నాయని ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యు ఎఫ్‌పి) తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అది పెను మానవ విపత్తుకు దారి తీస్తుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. మందుల సరఫరా ఆగిపోవడం వల్ల ఆసుపత్రులు మూత పడతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) హెచ్చరించింది. పౌరుల నివాస ప్రాంతాల జోలికి వెళితే ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా నిలిపేస్తామని బైడెన్ ప్రభుత్వం చేసిన ప్రకటన మాటలకే పరిమితమైంది. అమెరికా గీసిన గీతను నెతన్యాహు తాజా చర్య ద్వారా బాహాటంగా అతిక్రమించారు. అమెరికా ఆయుధాలు నిలిపేసినా గోటితో పోరాడతామని ఇజ్రాయిల్ నేత హూంకరించాడు. ఆ వెంటనే బైడెన్ ఇజ్రాయిల్ భద్రతకు తన ప్రభుత్వం మద్దతు కొనసాగుతుందని చెప్పారు. సంపూర్ణ విజయం సాధించేందుకే రఫాపై దాడి చేస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, పచ్చి వదరుబోతు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌తో బైడెన్ చేతులు కలిపాడని విమర్శించారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తదితర యూరపు దేశాలు ఇజ్రాయిల్ చర్యపై సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయి. గాజాలో ఊచకోతకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు యూనివర్సిటీ ఎండోమెంటు ట్రస్టు నిధుల మళ్లింపు ఆపాలని, ఇజ్రాయిల్ దురాక్రమణను అడ్డుకోవాలని కోరుతూ అమెరికా, యూరపు దేశాల్లో యూనివర్సిటీ విద్యార్థుల నిరసనలు ఉవ్వెత్తున ఎగసిపడుతుండడంతో ఆ దేశాల్లోని ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతోంది.

ఇదిలా వుండగా పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించే అంశంపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం గురువారం తిరిగి ప్రారంభమైంది. 194 వ దేశంగా పాలస్తీనాను గుర్తించాలని భద్రతా మండలిని కోరుతూ అరబ్ గ్రూపు దేశాలు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

ఐర్లండ్ విద్యార్థుల పోరాటం విజయవంతం

డబ్లిన్ : ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో పనిచేస్తున్న ఇజ్రాయిలీ కంపెనీల నుంచి తప్పుకోవాలని గత అయిదు రోజులుగా డబ్లిన్‌లోని ట్రినిటీ కాలేజి విద్యార్థులు క్యాంపస్‌లో గుడారాలు వేసుకుని సాగిస్తున్న పోరాటానికి విశ్వవిద్యాలయం యాజమాన్యం దిగొచ్చి ఆ కంపెనీల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ ట్రస్ట్ ఫండ్‌ను పెట్టుబడులుగా పెట్టడం, పరిశోధనల్లో భాగస్వామ్యం వంటివి ఇకపై చేయబోమని అంగీకరించింది. ఈమేరకు ఒక ఒప్పందం కుదరడంతో విద్యార్థులు తమ నిరసనలను ముగించారు .అమెరికాలో కొలంబియా, కాలిఫోర్నియా, లాస్‌ఏంజెల్స్ యూనివర్సిటీ విద్యార్థులు ఇటువంటి నిరసనలే చేపట్టగా అక్కడి పోలీసులు హింసాత్మకంగా స్పందించాయి. విద్యార్థుల నిరసన గుడారాలను తొలగించి, విద్యార్థులపై దాడి చేశాయి. ఐరిష్ విశ్వవిద్యాలయం దీనికి భిన్నంగా నిరసనకారులతో చర్చలు జరిపి వారి డిమాండ్‌పై సానుకూలంగా స్పందించింది. విద్యార్థుల పోరాటానికి అధ్యాపకుల నుంచి పూర్తి మద్దతు లభించింది.

ఖర్కీవ్‌పై పదాతిదళ దాడికి రష్యా యత్నాలు : ఉక్రెయిన్

మాస్కో : ఉక్రెయిన్‌లోని ఈశాన్య ఖర్కీవ్ ప్రాంతంపై శతఘ్నులు, గైడెడ్ ఏరియల్ బాంబులతో దాడికి రష్యా ప్రయత్నించిందని ఉక్రెయిన్ అధికారులు ఆరోపించారు. వావ్‌చన్స్క్ పట్టణానికి సమీపంలో తెల్లవారు జామున 5 గంటల సమయంలో సాయుధ వాహనాలతో ఉక్రెయిన్ రక్షణ బలగాలపై దాడికి రష్యా బలగాలు ప్రయత్నించాయని ఉక్రెయిన్ రక్షణ శాఖ అధికారులు తెలిపారు. సరిహద్దు సమీప ప్రాంతాల్లో వైమానిక దాడులతో విరుచుకుపడ్డారన్నారు. అయితే ఆ దాడులను విజయవంతంగా తిప్పికొట్టామని, కానీ ఇంకా పోరు కొనసాగుతోందని చెప్పారు. ఈ ప్రాంతంలోకి 10 కిలోమీటర్ల మేరా చొచ్చుకురావాలన్నది వారి ప్రయత్నమని కానీ కిలోమీటరు వరకే వెళ్ళగలిగాయని ఉక్రెయిన్ సీనియర్ మిలటరీ అధికారులు తెలిపారు. రష్యా సరిహద్దు ప్రాంతాల్లో ఉక్రెయిన్ దాడులను నివారించే చర్యల్లో భాగంగా బఫర్ జోన్‌ను ఏర్పాటు చేస్తామని ఈ ఏడాది ప్రారంభంలో పుతిన్ హామీ ఇచ్చారు. అయితే ఈశ్యా సరిహద్దుల్లో రష్యా వేలాదిగా బలగాలను సమకూరుస్తున్నట్లు తమకు ఇంతకుముందే తెలుసునని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు.

Format C-2

For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party
(As per the judgement dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name of Political Party: Yuvajana Sramika Rythu Congress Party
Name of Election: General Election 2024 / House of Parliament
Name of the State: ANDHRA PRADESH

1	2	3	4		5		
			(A) Pending criminal cases		(B) Details about cases of conviction for criminal		
Sl. No.	Name of Constituency	Name of Candidate	Name of Court, case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed.
1	Ananthapur	Shankar Narayan Malagundla	1) Judicial first class magistrate court, penukonda - CC 295(2019) 2) Executive magestrate, Dharmavaram, - CC No. 19 (2017) 3) Judicial first class magistrate court, Ananthapuram, - CR No. 90 (2017) 4) First Special Magistrate, Ananthapuram - CC No. 1580 (2015) 5) Judicial first class magistrate, Ananthapuram, - CR No. 343 (2013)	1) U/S 341,143,118 r/w 34 IPC 2) U/S 151 CRPC 3) U/S 188 IPC 4) U/S 143,341,427,506 & 353 r/w 149 IPC & Sec of PDPP act & Sec 7(1) & 8 of public security act 5) U/S 188,341,290 r/w 34 IPC	NA	NA	NA
2	Guntur	Venkata Rosiah Kilari	F.I.R.128/2024, Pedakakani P.S.	Secs.No.188, 171-E, 171-F of I.P.C	NA	NA	NA
3	Kadapa	Yeduguri Sandinti Avinash Reddy	RC- (S)/20220/CBI/SC-III/New Delhi, 84 (2019) - Principle Special Sessions Judge for CBI Cases Nampally, Hyderabad, Telangana State, Cr. No. 418/2018, 84 (2019)	1. Sec.120-B, 302, 201, 2. 341, 188, r/w34 IPC	NA	NA	NA
4	Kurnool	Boya Yella Ramaiah	Adoni Court, Cr. No. 68/2024	u/s 188 r/w 34 IPC of Aspari, PS.	NA	NA	NA
5	Narsaraopet	Anil Kumar Polubolina	In the court of Hon'ble Spl. Judge for trail of cases relating to elected MPs and MLAs, Vijayawada, C.C. No. 69/2018	Secs.143, 341, 188 r/w 149 Of IPC	NA	NA	NA
6	Vijayawada	Srinivas Kesineni (Nani)	II Additional Chief Metropolitan Magistrate at Vijayawada. -	1) Secs : 353,188,143,341, r/w 149 of IPC	NA	NA	NA
7	Vizianagaram	Bellana Chandra Sekhar	1) The Hon'ble VIII th Addl. District Judge cum Special Court for trial of cases relating to M.Ps and M.L.As at Vijayawada. - CC No. 29/2018 2) The Honourable Judicial First Class Magistrate (Special mobile) Court at Vizianagaram - CC No. 2639/2022 3) The Honourable Judicial First Class Magistrate (Special mobile) Court at Vizianagaram - CC No. 2638/2022 4) The Honourable Judicial First Class Magistrate (Special mobile) Court at Vizianagaram - CC No. 2640/2022 5) N.A. - Cr.No.78/2024 of R.A.Valasa PS	1.Secs.188 & 286 of I.P.C. 2. Secs.143,145,341, r/w 149 and Sec.3(x) of A.P.Town Nuisance Act -1889. 3. Secs.447, 448, 354, 352, 506(2) r/w34 and 120(b) of I.P.C. 4. Secs. 147, 448, 427, 323, 149 IPC, r/w 109 of IPC. 5. Secs.448, 451, 452, 379, 382, 392, 427, 506 r/w 34 of IPC. . .	NA	NA	NA
8	Nellore	Shri. Venumbaka Vijaya Sai Reddy	(1)Case No not allotted , Judicial magistrate of First Class, Kandukuru, SPSR Nellore District - FIR NO.44/2024, Kandukur rural police station, SPSR Nellore District. (2) Case No not allotted , Judicial magistrate of First Class, Kandukuru, SPSR Nellore District - FIR NO.47/2024, Kandukur rural police station, SPSR Nellore District. (3) Case No Not Allotted , Judicial Magistrate Of First Class, Visakhapatnam - FIR NO.83/2023, II Town PS, East Sub division Visakhapatnam City & District. (Received the information regarding the case today i.e 25.04.2024) 4) S.C.No.03 Of 2021 In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum- Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PREVENTION OF MONEY LAUNDERING - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 6) S.C.No.01 OF 2020 IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PREVENTION OF MONEY LAUNDERING - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 (7) S.C.No.02 Of 2018 In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum- Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 (8) S.C.No.01 Of 2018 In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum- Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 9) S.C.No.02 Of 2017 In The Court Of Principal Spl.Judge For Cbi Cases – Cum- Spl.Court For Trial Under Prevention Of Money Laundering Act, 2002: Hyderabad - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 (10) S.C.No.02 OF 2016 IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PREVENTION OF MONEY LAUNDERING ACT, 2002: HYDERABAD - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 11)S.C.No.01 OF 2016 IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES – CUM- SPL.COURT FOR TRIAL UNDER PREVENTION OF MONEY LAUNDERING ACT, 2002: HYDERABAD - E.C.I.R.No.09/HZO/2011, DIRECTORATE OF ENFORCE-MENT, 3rd Floor, Shakar Bhawan, Fateh Maidan Road, Hyderabad - 500004 (12)C.C.No. 26 OF 2014, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION,	1) Section 171 -E of IPC, 125,123 (3) r/w 136(2)(b) RPA 1951. 2) Section 171 -E of IPC, 125,123 (3) r/w 136(2)(b) RPA 1951. 3) Section : 354, 323, 509, 341, 326(A), 326(B), 506 r/w, 147, 120b, r/w, 34 IPC, 156(3) CrPC. 4) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 5) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 6) Section 3 & 4 & 8 (5) of Prevention of Money Laundering Act, 2002. 7) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 8) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 9) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 10) Section 4 r/w 3 of Prevention of Money Laundering Act, 2002. 11) Section 3 & 4 & 8 (5) of Prevention of Money Laundering Act, 2002. 12) Section 120-B, 420 & 468 IPC. 13) Section 120-B r/w 420, 468, 471, 477-A IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988. 14) Section 120-B, 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988. 15) Section 120-B r/w 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988. 16) Section 120-B, 420 IPC & Section 13(2) r/w 13(1) (d) Prevention of Corruption Act. 17) Section 120-B r/w 420, 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988. 18) Section 120-B r/w 420, 420 IPC & Sec.9 of Prevention of Corruption Act, 1988. 19) Section 120-B, 420 & 468 IPC. 20) Section 120-B r/w 409, 420 & 468 IPC. 21) Section 120-B r/w 420, 420, 468 & 471 IPC and Sec.9 of Prevention of Corruption Act, 1988. Supplementary Charge sheet: Section 13(2) r/w 13(1) (d) Prevention of Corruption Act. 22) Section 120-B r/w 420, 420 & 468 Supplementary Charge sheet I: Section 120-B r/w 420, 420 & 468 Supplementary Charge sheet II: Section 120-B r/w 420, 420 & 468	NA	NA	NA

తరువాయి 12లో

			B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (13)C.C.No. 28 OF 2013, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (14) C.C.No. 27 OF 2013, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (15) C.C.No. 26 OF 2013, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (16) C.C.No. 25 OF 2013, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (17)C.C.No. 24 OF 2013, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGATION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. 18)C.C.No. 12 OF 2013, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGA-TION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (19) C.C.No. 14 OF 2012, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGA-TION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. 20) C.C.No. 10 OF 2012, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGA-TION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (21) C.C.No. 09 OF 2012, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGA-TION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095. (22) C.C.No. 08 OF 2012, IN THE COURT OF PRINCIPAL SPL.JUDGE FOR CBI CASES: HYDERABAD - R.C.No.19(A) OF 2011-CBI/HYD, CENTRAL BUAREAU OF INVESTIGA-TION, B-6,3RD FLOOR, KENDRIYA SADAN, HEAD OF ZONE, SULTAN BAZAR ROAD, KOTI, HYDERABAD-500095.				
9	Ongole	Dr. Chevi reddy Bhaskar Reddy	1) Judicial Magistrate of 1st class Court, Markapur, - FIR No. 99/2024, Markapur, Town, P.S. Ongole District, A.P. 2)III rd AJFCM, Tirupati - FIR No. 68/2019, M.R.Palli P.S. Tirupati District, Andhra Pradesh 3) IIIrd AJFCM, Tirupati - FIR No. 66/2019, M.R.Palli P.S. Tirupati District, Andhra Pradesh 4) IVth AJMFC, Chittoor - FIR No. 16/2019, II town P.S, Chittoor, Chittoor District, Andhra Pradesh 5)IIIrd AJMFC, Tirupati - FIR No. 434/2018, M.R.Palli P.S. Tirupati District, Andhra Pradesh 6) 1st AJMFC, Tirupati - FIR No. 20/2014, (CC No. 1814/2023), Gajulamandyam P.S. Tirupati District, Andhra Pradesh 7) Special Judicial 2nd class Magistrate, Tirupati. - FIR No. 261/2012, M.R.Palli P.S., Tirupati District, Andhra Pradesh 8) Special Judicial Megistrate, Tirupati - FIR No. 109/2012, Chandragiri P.S. Tirupati District, Andhra Pradesh 9) IVth ADJ Court, Tirupati - FIR No. 259/ 2010 (Criminal appeal No. 405/2016), East P.S., Tirupati, Tirupati District, Andhra Pradesh 10) IV th ADJ cum S.C.,S.T. Court, Tirupati - S.C. No. 2/2018 (FIR No. 27/2009), M.R.Palli, P.S., Tirupati, Tirupati District, Andhra Pradesh 11) IVth AJMFC, Chittoor - FIR No. 15/ 2019, 2 town P.S., Chittoor, Chittoor District, A.P. 12) IVth Additional District Judge Court, Tirupati, Tirupati District, A.P. - FIR No. 259/2012 East P.S., Tirupati Urban, Tirupati District, A.P. 13) IVth ADJ cum S.C., S.T. Court, Tirupati - FIR No. 27/2009 M.R.Palli P.S., Tirupati, Tirupati District, A.P.	1) Section 171F, 171H IPC, 155 (2) CRPC 2) Section 341 R/w 34 IPC 3) Section 153, 341 R/w 34 IPC 4) U/s. 143, 341, 353, 188 R/w 149 IPC 5) U/s. 353, 448, 506 R/w 34 IPC 6) U/s. 143, 283, 341, 506 R/w 149 IPC 7) U/s. 283 IPC 8) U/s. 341, 283 IPC 9) FIR 147, 353, 341 R/w 149 IPC 10) Section 3(5) of S.C.&S.T.(Prevention of Atrocities Act, 1989) 11) U/s. 143, 341, 353, 188, 149 IPC 12) Section 147, 353, 341, R/w. 149 IPC 13) Special S.C. No. 10/2020	NA	NA	NA
10	Amala puram	Rapaka Vara prasad Rao	1) Judicial First class magistrate Razole, Dr. BR Ambedkar Konaseema, AP - Cr.No. 183/2019 2) Judicial First class magistrate Razole, Dr. BR Ambedkar Konaseema, AP - Cr.No. 206/2018	1) U.Sec 143,147,148,431,353,427 r/w 143 of IPC. 2) U.Sec 323 of IPC	NA	NA	NA
11	Bapatla	Nandigam Suresh Babu @ Suresh Nandigam	1) Thulluru PS - Cr.No. 390/2020 2) Amaravathi PS - Cr.No. 34/2020 3) FIR No. Rc.0362020s0015/2020.	1) U/s 147,148,302,324,109 r/w 149 of IPC 2) U/s 323,354,506,509 r/w 34 IPC 3) U/s 153-A,504,505 (2),506 of IPC. U/s 67 of information technology Act 2000.	NA	NA	NA
12	Narsapuram	Uma Bala Guduri	First Addl. Chief Metropolitan Magistrate Court Judge, Visakhapatnam - 1) CC No.1227/2021 2) DVC No. 86/2022	1) Ss.498-A, 354-(a), 506 IPC 2) Domestic Violence Act.	NA	NA	NA

Sd:/-
Lella Appi Reddy
State General Secretary
Yuvajana Sramika Rythu Congress Party

Format C-2

(For political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party
(As per the judgement dated 25 th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name of Political Party: Yuvajana Sramika Rythu Congress Party
Name of Election: General Election 2024 / Legislative Assembly
Name of the State: ANDHRA PRADESH

1	2	3	4		5		
			(A) Pending criminal cases		(B) Details about cases of conviction for		
Sl. No.	Name of Constituency	Name of Candidate	Name of Court, case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed.
1	Allagadda	Brijendra Reddy Gangula	Judicial First Class Magistrate, Allagadda- FIR No. 76/2019 of Allagadda Rural PS-	U/Sec 147, 148, 323, 307 R/w 149 IPC Causing hurt and Attempt Murder with Unlawful Assembly with common object for offences	NA	NA	NA
2	Alur	Busine Virupakshi	Cr. No. 68/2024 of Aspari PS.	Section 188 r/w 34 IPC (Disobedience to order duly promulgated by public servant).	NA	NA	NA
3	Araku	Regam Matyalingam	FIR No. 6/2024-	Secs.341, 323, 506, 509 r/w of IPC (Wrongful Restraint, causing grevious hurt, criminal intimidation, outraging modesty of women).	NA	NA	NA
4	Atmakur	Sri Mekapati Vikram Reddy	1) Case No.RC0332020A0002 - CBI Special Court, Cochin, Kerala 2) FIR No. 37/2024. - Court not allotted it is in enquiry 3) STC No.44/2020 - Judicial First Class Magistrate at: Kakkanand Kerala 4) ECIR/KCZO/13/2021 - Directorate of Enforcement, Kochi Zonal Office, Cochin, Kerala 5) CC No's a. 77/2021 b. 80/2021 c. 81/2021 d. 83/2021 Total 4 cases - Before VIIIAMSJ SPL Judge for EO Cases Hyderabad. 6) CC No's a. 1280/2012, b. 1279/2012, 3.1494/2012 total 3 cases - Special Judicial Magistrate, Allahabad 7) Case No.CC No. 447 of 2017 - Section 406 of IPC.Sec : Criminal breach of trust - XVI Metropolitan Magistrate, Rajendra Nagar, Ranga Reddy District 8) Case No.CC No.17263 of 2019/New CC No.3000/23 - Additional Civil Judge (SD) Court No. 7, Meerut, U.P	(1) Section 120B and 420 of the IPC and Section 13(2) read with Section 13(1)(d) of The Prevention of Corruption Act, 1988. 1. Sec 420 : Cheating Sec 13(1)(d) for the Prevention of Corruption Act: by corrupt or illegal means, obtains for himself or for any other person any valuable thing or pecuniary advantage 2) Section 188 of IPC read with 136(2)(b) RPA 1951 3) Sec 138 of Negotiable instruments Act,1881 4) Section 50(2) and (3) of Prevention of Money Laundering Act, 2002. 5) Under Acts income – tax Rules U/sec 276 6) Sec 138 of Negotiable instruments Act,188 7) Section 406 of IPC.Sec : Criminal breach of trust 8) Sections 406, 420 and 120(b) of IPC Sec : Criminal breach of trust. Sec : 420 : Cheating. Sec 120(b) : Criminal Conspiracy	NA	NA	NA
5	Avanigadda	Rameshbabu Simhadri	JUDICIAL FIRST CLASS MEGISTRATE AT MOVVA- C.C.NO 519/2019	Protest for irrigation water for formers at lankapalli , Challapalli Mandal .Section 143,341,188r/w 149 IPC	NA	NA	NA
6	Chilakaluripeta	Siva Naga Manohar Naidu	(1)1ST ADDL. JCJ COUTR SATTENAPALLI,- CC-147 OF 2019, (2). IInd class Magistrate court- STC-1611 of 2012,	(1). Section 341 IPC For wrongful restraint, (2).Ss.143, 188, 341 IPC Unlawful Assembly	NA	NA	NA
8	Denduluru	Abbaya Chowdary Kothari	Cr.No. 197/2018 Cr. No. 30/2024 Judicial First Class Magistrate Allagadda.	1) 341,323,506, r/w 34 IPC, (wrong ful restraining, voluntary causing hurt) 2) 324 r/w 34 IPC (voluntary causing hurt)	NA	NA	NA
9	Gajuwaka	A.V.S.S. Amarnath Gudivada	1. II A.C.M.M. Court Visakhapatnam - C.C. No. 8/2021(under trial process) 2. II A.C.M.M. Court Visakhapatnam - C.C. No. 9/2021(under trial process) 3. VI MM for Railways cum VI Addl. Junior Civil Judge - C.C. No.293/2022 (under trial process)	1. U/S 447,186,290 R/W 34 IPC (criminal tresspass, obstructing public servant in discharge his public functions) 2. U/S 309 IPC (Attempt to commit suicide). 3. U/S 147, 174(a) of Railway Act	NA	NA	NA
10	Gannavaram	Vallabhaneni Vamsi Mohan	1) Special Court for trial of criminal cases relating to elected M.P.'s & M.L.A.'s, Vijayawada- CC No. 2481/2023 2) Special Court for trial of criminal cases - CC No. 2475/2023 3) Special Court for trial of criminal cases relating to elected M.P.'s & M.L.A.'s, Vijayawada- CC No. 2479/2023	1) Unlawful Assembly & Disobedience to order duly promulgated by the public servant, Sec. 188, 143, 149 IPC 2) Unlawful Assembly & causing inconvenience to the public and raising slogans Sec.143, 145, 188, 153-A IPC 3) Raising slogans and causing disturbance to the polling process	NA	NA	NA
11	Gudiwada	Kodali Sri Venkateswara Rao (Nani)	XI Additional District Judge, Gudivada - CRLA/133/2012	Secs.152,353,426 of IPC (Assulting Public Servant, Assult of use of Criminal force).	NA	NA	NA
12	Guntakal	Yalla Reddy Gari Venkataramana Reddy	S.T.C. No. 797/18 on the file of the Hon'ble Spl. Judicial Ist class Magistrate court for Railways, Guntakal	U/S 147,174A Railway Property (un lawful) Act 1966 Section 147: trespassing into railway premises without lawful authority. Section 174(a): Picketing or during any rail roko agitation. Agitating for Special Status to AP State.	NA	NA	NA
13	Guntur East	Noori Fathima Shaik	Summons not yet served as such not aware of the Case number and court - FIR No.128/2024, dated 29-03-2024, Peda Kakani PS, Guntur. Summons not yet served as such not aware of the Case number and court	Section 188 of IPC: - Disobedience to an order lawfully promulgated by a public servant Section- 171E of IPC: Bribery Section- 171F of IPC : Undue influence at an election	NA	NA	NA
14	Gurajala	Kasu Mahesh Reddy	1.Prl.Junior Civil Judge, Gurazala transferred special court Vijayawada on point of jurisdiction - Cr.no.24/2017 of Dachepalli P.S in CC.no.54/2018. 2. Cr.No. 57/2019 of Machavaram P.S 3. Cr.No. 557/2017 of Piduguralla P.S. case was refered as mistake of fact vide C.No.153/referred / SDPO(SOL/2020 dated 15-10-2020) 4. Cr.No. 41/2018 Piduguralla P.S.case was referred as mistake of C.No. 152/referred/SDPO(SOL/2020 dated 15-10-2020) 5. Cr.No. 112/2009 of Narasaraopet 1 Town P.S The Case quashed on 20-10-2010	1.Sec.143,149,341 I.P.C (Unlawfull assembly, wrongful restraining any person) 2. Sec . 147,148,188, r/w 149 IPC (Rioting, Roiting armed with deadly weapon) 3. Sec. 143,341,342,506,188 r/w 34,283 r/w 149 IPC 7CLA 1932 (Unlawfull assembly, wrongful restraining any person) 4. Sec. 143,341,188,r/w 149 IPC 5. Sec.341 IPC and 32 of Indian Police Act	NA	NA	NA
15	Jaggayyapeta	Udayabhanu Samineni	FIR No: 605/2017, IBRAHIMPATNAM PS, NTR DIST. Case is under Invistigation and Accused Pending	Secs.143, 147, 145, 341, 353, 290, 149, 148 IPC, Unlawful Assembly, Dharna, Rioting, wrongful restraint)	NA	NA	NA
16	Jammalamadugu	Mule Sudheer Reddy	Judicial Magistrate of 1st Class, Jammalamadugu. - Crime No. 131 / 2020 of Jammalamadugu P.S.	Sections 143, 144, 147, 188 r/w 149 of IPC (Unlawful Assembly, Rioting).	NA	NA	NA
17	Kadapa	Amzath Basha Shaik Bepari	Hon'ble Judicial Magistrate of 1st class court, Mudukur. - Cr.No.418/2018, Dated 08.08.2018 of mydukur U/G P.S. YSR District.	Sec. 341,188,34 IPC (wrongful restraint, disobedience to orders duly promulgated by public servants)	NA	NA	NA
18	Kadiri	Maqbool B.S	Judicial Magistrate of the First Class,Kadiri. -Crime no. 344/2023 of Kadiri Town PS	Secs.188, 341, r/w 34 IPC and Section 3 of Public Property Damage Act.	NA	NA	NA
19	Kakinada Rural	Kurasala Kannababu	Cr.69/2019 of karapa police station	143 IPC and Section 30 of police act (Unlawful Assembly)	NA	NA	NA
20	Kamalapuram	Pocham Reddy Ravindranath Reddy	X-Addl.Metropolitan-Magistrate, R.R.D, The Special court for trial of Criminal cases relating to Elected MP & MLA's of State of AP at Vijayawada. - CC No: 1912/2016, 8/2020 & STC No.1/2023 inspector/RPF/Kadapa.	U/s-419,420,466,468 & 471 IPC, Sec.146,147 & 174 of Indian Railways Act, 2003 (cheating, Forgery etc.,)	NA	NA	NA

తరువాయి 14లో

21	Kandukur	Burra Madhu Sudhan Rao	A.D.M.M Court Kandukur - Cr Nos, 38/24, 44/24, 47/24	Sec.171(E) IPC, Sec.125, 123(3) R/w 136(2)(b) of R.P. Act, 1951. (Bribary etc)	NA	NA	NA
22	Kanigiri	Daddala Narayana	JFCM Court Kanigiri - 1. CC. No. 219/2022 of JFCM kanigiri 2. CC. No. 218/2022 of JFCM Kanigiri 3. Crime No 51/2022 of Kanigiri PS (Charge sheet not filed)	1. U/s 420,506 of IPC, (Cheating). 2. U/s 341,447,427,506 of IPC ,(wrongful restraint). 3. U/s 341,353,506 r/w 34 of IPC ,	NA	NA	NA
23	Kavali	Ramireddy Pratap Kumar Reddy	1) CC No.11 of 2022 - . CC No 11 of 2022 of Hon'ble Special Court for trail of Criminal cases relating to elected MP's and MLA's at Vijayawada Second Additional Judicial Magistrate of First Class Court, Nellore. - 2) C.C.No.36 of 2017 3) CC No.37 of 2017 CC No.38 of 2017 CC No.39 of 2017 CC No.54 of 2017 CC No.55 of 2017	1. Secs.171(c) , 188 r/w 34 IPC 2. Sec.34(a), 37(A), 37(3) of A.P. Excise Act, Sec.420, 487 & 120 B IPC 3. Sec.34(a), 37(A), 37(3) of A.P. Excise Act, Sec.420, 487 & 120 B IPC. 4. Sec.34(a), 37(A), 37(3) of A.P. Excise Act, Sec.420, 487 & 120 B IPC 5. Sec.34(a), 37(A), 37(3) of A.P. Excise Act, Sec.420, 487 & 120 B IPC 6. Sec.34(a), 37(A), 37(3) of A.P. Excise Act, Sec.420, 487 & 120 B IPC 7. Sec.34(a), 37(A), 37(3) of A.P. Excise Act, Sec.420, 487 & 120 B IPC	NA	NA	NA
24	Kondapi	Audimulapu Suresh	RCMAI , 2017 A, 0021, Dt.22.09.2017	Sec.109 IPC, Sec.13(2) r/w 13(1)(e), PCA, 1998. (Abetement of Offence)	Spl. Judicial Magistrate I Class for Railways Nellore Dt.07-1-2019	U/Ss.145(b), 146, 147 & 174(a) of Railways Act.	Fine of Rs.4,500/-
25	Kuppam	Krishna Raghava Jayendra Bharath	Special Mobile Court (JMFC), Kurnool. - 89/2018. PRC.No.7/2021 FIR Cr.No.89/2018, Orvakal police Station Kurnool District,A.P.	Sec, 304-II IPC & Sec. 3&5 of Explosive Substance Act	NA	NA	NA
ప్రజారోగ్యంపై ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చు తక్కువగా ఉన్నదని నిపుణులు చెప్తున్నారు. దేశ జిడిపిలో 2.5 శాతాన్ని పూర్తిగా ఆరోగ్యంపై ఖర్చు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఫార్మాస్యూటికల్ రంగం ప్రపంచానికి ఫార్మసీ అనే దాని ప్రస్తుత వారసత్వాన్ని నిర్మించినప్పటికీ.. దేశీయ, విదేశీ వినియోగదారుల కోసం నాణ్యతపై కఠినమైన నిఘా ఉంచాలంటున్నారు. స్థిరమైన దేశీయ సరఫరాలను నిర్ధారించడానికి బల్క్ డ్రగ్ పార్కులు, మెడికల్ డివైజ్ పార్క్‌లను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించటానికి నిరంతర చర్యలు, మరింత శ్రద్ధ అవసరమని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం అవసరమని వారు సూచిస్తున్నారు.

మా ఊరు రావద్దు

స్పీకర్ వాహనానికి ఆటో అడ్డం పెట్టిన చిన్న షళంత్రి గ్రామస్తులు

ప్రజాశక్తి - సరుబుజ్జిలి, ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం చిన్న షళంత్రిలో శాసనసభ స్పీకర్, ఆమదాలవలస వైసిపి అభ్యర్థి తమ్మినేని సీతారాంకు శుక్రవారం చేదు అనుభవం ఎదురైంది. షళంత్రిలో ప్రచారానికి వెళ్లిన ఆయన వాహనానికి మహిళలతో కూడిన ఆటో అడ్డం పెట్టి గ్రామస్తులు నిరసన తెలిపారు. ఆటోను పక్కకు తీయాలని ఆటో డ్రైవర్‌ను స్పీకర్ అంగరక్షకులు కోరగా, ఆటో స్టార్ట్ కావడం లేదని ఆయన బదులిచ్చాడు. దీంతో డ్రైవర్‌పై వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో, ఆటోలోని మహిళలు వారితో వాగ్వాదానికి దిగారు. తమ గ్రామానికి ఇంతవరకు రహదారి వేయలేదని, అందుకే తమ గ్రామానికి ఓటు అడగడానికి రావద్దని తేల్చిచెప్పారు. రోడ్డు కోసం ఐదేళ్లలో పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓటు కోసం వస్తారని ప్రశ్నించారు. స్పీకర్ కారు ఎదుటే ఇంత రాద్ధాంతం జరుగుతున్నా మిన్నకున్న ఆయన చివరలో కలుగజేసుకుని ఇటువంటివి మామూలేనని, ఆటో డ్రైవర్‌ని ఏమీ అనొద్దని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామంలోకి వెళ్లకుండానే అక్కడే ప్రచార రథంపై ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కొన్ని సమస్యలు ఉంటాయని, వాటిని తన దృష్టికి తీసుకురావాలి తప్ప ఇటువంటి చర్యలు సరికాదన్నారు. ఈసారి ఎన్నికల్లో గెలిచిన వెంటనే చిన్న షళంత్రికి రహదారిని వేసి, గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీనిచ్చి అక్కడ్నుంచి వెనుదిరిగారు.

స్పీకర్ వాహనానికి అడ్డంగా నిలిపిన ఆటో

భారీ నష్టాల నుంచి కోలుకున్న సూచీలు

ముంబయి : దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ నష్టాల నుంచి కోలుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, రిలయన్స్, ఐటిసి వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 22 వేల స్థాయి ఎగువన ముగిసింది. సెన్సెక్స్ శుక్రవారం ఉదయం 72,475.45 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 72,366.29-72,946.54 మధ్య సూచీ కదలాడింది. చివరకు 260.30 పాయింట్ల లాభంతో 72,664.47 వద్ద ముగిసింది. నిఫ్టీ 97.70 పాయింట్ల లాభంతో 22,055 వద్ద స్థిరపడింది.

డాలరుతో రూపాయి మారకం విలువ 83.50గా ఉంది. సెన్సెక్స్‌లో ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఏషియన్ పెయింట్స్, ఐటిసి షేర్లు లాభపడ్డాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురు ధర 84.35 డాలర్లుగా కొనసాగుతోంది.

గోల్డ్ ఫైనాన్స్ తీసుకుంటే చేతికి రూ.20 వేలే!

న్యూఢిల్లీ : నాన్ బ్యాంక్ ఫైనాన్స్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి) నగదు పంపిణీని రూ.20 వేలకు పరిమితం చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. బంగారం రుణం కోసం వచ్చిన వినియోగదారులకు ఎన్‌బిఎఫ్‌సిలు నగదు రూపంలో గరిష్టంగా రూ.20 వేలే ఇవ్వాలని, మిగతా మొత్తాన్ని వారి బ్యాంకు అకౌంట్లలో జమచేయాలని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో పేర్కొంది. ఎన్నికల నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకోవడం సరైందేనని పలువురు అభిప్రాయపడు తున్నారు. ప్రచారం కోసం నాన్ బ్యాంక్ ఫైనాన్స్ కంపెనీల్లో బంగారం భారీగా తాకట్టుపెట్టే ప్రక్రియకు అడ్డుకట్ట వేసేందుకు ఉపకరిస్తుందని అంటున్నారు.

6 గంటల్లోనే రైల్వే క్యాన్సిల్ టికెట్ల సొమ్ము!

ముంబయి : ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేయించుకునే రైల్వే ప్రయాణికులు బుక్ చేసిన ట్రైన్ టికెట్‌ను ఏ కారణం వల్లనైనా క్యాన్సిల్ చేసినా, వెయిటింగ్ లిస్ట్ ఉండి చివరి నిమిషంలో ఇ-టికెట్ రద్దయినా ఆ సొమ్ము వెనక్కి ఇచ్చే ప్రక్రియను రైల్వే శాఖ వేగవంతం చేసింది. క్యాన్సిల్ చేసుకుంటున్న ఇ-టికెట్లకు సంబంధించి దాదాపు 50 శాతం రిఫండ్లను కేవలం ఆరు గంటల్లోనే సెటిల్ చేస్తున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. రద్దు చేసుకున్న ఇ-టికెట్లతో పాటు టిడిఆర్ ఫైలింగ్ విషయంలోనూ 98 శాతం క్లెయిమ్‌లను ఒకరోజులో నే పరిష్కరిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా రైల్వే టికెట్‌ను క్యాన్సిల్ చేసుకున్నప్పుడు, వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న సందర్భంలో క్యాన్సిల్ అయినప్పుడు రిఫండ్లకు కనీసం 3-4 రోజుల గడువు పడుతోంది. టికెట్ డిపాజిట్ రిసీట్ విషయంలో మరింత ఎక్కువ సమయం పడుతోంది. మానవ సంబంధం లేకుండా అన్నీ ఆటోమేటిక్‌గా జరుగుతున్న వేళ.. రిఫండ్ల జారీకి మాత్రం ఎందుకింత ఆలస్యం జరుగుతోందన్న ప్రశ్న ప్రయాణికుల నుంచి ఉత్పన్నం అవుతోంది. దీంతో రిఫండ్ల జారీని రైల్వే వేగవంతం చేసింది. వేసవి రద్దీ నేపథ్యంలో రైల్వే తాజా నిర్ణయం ప్రయణికులకు ఊరట కల్పించేదే. సాధారణంగా ఫైల్ చేసేటప్పుడు రిఫండ్లు రావడానికి చాలా సమయమే పట్టేది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ లేదా యాప్‌లో టిడిఆర్ ఫైల్ చేస్తే.. ఆ వినతి సంబంధిత రైల్వే జోనల్ కార్యాలయానికి చేరుతుంది. దాన్ని టిటిఇ ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ సుదీర్ఘ సమయం తీసుకునేది. అయితే, ఒకప్పటిలా కాకుండా టిటిఇల వద్ద ట్యాబ్ లాంటి పరికరాలు వచ్చాయి. దీంతో టిటిఇ ఎంటర్ చేసిన సమాచారం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా నమోదవుతోంది. ఒకవేళ ఎవరైనా టిడిఆర్ ఫైల్ చేస్తే కొన్ని గంటల్లోనే సమాచారాన్ని ధ్రువీకరించుకుని రిఫండ్లు జారీ చేస్తున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి.

FormatC-2

(For Political Party to Publishing in Website News Papers, TV)

Declaration about criminal antecedents of candidates setup by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

Name of Election : **ANDHRA PRADESH LEGISLETIVE ASSEMBLY AND HOUSE OF PARLIEMENT - 2024**

Name of State/ UT : **ANDHRA PRADESH**

1.	2	3	4		5		
Sl. No.	Name of constituency	Name of candidate	(A) Pending criminal cases		(B) Details about cases of conviction for criminal offences		
			Name of Court, case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief description of offence(s)	Name of Court &date (s) of order (s)	Description of offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	PANYAM ASSEMBLY CONSTITUENCY	D.GOSE DESAI	Crime No.51/ 2013 of Kurnool I Town PS, Assistant Senior Civil Judge Court, Adoni, Kurnool Dist.	SC. No.137/ 2016Dt. 25-11-2023	Case on Court Trail	U/Sec.353, 354, 506,509 r/w 34 IPCKurnool I Town PS, Allegation me assault to deter duty of public servant, outraging modesty of women, criminal intimidation etc.,	
			Crime No.172/ 2019 ofKurnool II Town PS,VI Addl. Dist. SessionsJudge Cum SC ST Court,Kurnool	SC/ST/ SCNo.163/ 2020	Case on Court Summon	U/Sec.447, 506 r/w 34 IPC & Sec. 3(i)(r), 3 (1) (s) SC ST (POA) ActAllegation against mecriminal trespass, crl.intimidation, abuse in the name of caste in public etc.,	
			Crime No.393/ 2020 ofKurnool II Town PS, Judicial First Classmagistrate CumProhibition & Excise Court, Kurnool	C.C.No.1576/ 2021Dt. 27-7-2021	Case on Court summons	U/Sec.341, 188, r/w 34 IPC Allegation against mewrongful restraint, disobedience to public order etc.,	
			Crime No.414/ 17 of Kurnool III Town PS, Judicial First Class magistrate Cum Prohibition & Excise Court, Kurnool	CC 238/ 2018 27-11-2018	Case on Court summons	U/Sec.143, 188, 341,353, 435 r/w 149 IPC Allegation against me unlawful assembly,disobedience to public order, outrage of modesty of women, mischief by fire etc.,	
2.	GAJUVAKA ASSEMBLY CONSTITUENCY	MARADANA JAGGU NAIDU	VIII AMM COURT GAJUWAKA FIR No. Cr.No.285/2014 of Gajuwaka Police Station, and case no. 74/2017of VIII AMM Court Gajuwaka	U/S353, 188, RW 34 IPC Protest Dharna	Not Applicable	Not Applicable	
			II ACMM VSPFIR No. Cr. No.19/ 2018of Maharanipeta Police Station, VSP and CC 2542/2020 II ACMM vsp,	U/S143, 188/341, 336 RW 34 IPCProtest Dharna	Not Applicable	Not Applicable	
			Pending InvestigationFIR No.Cr. No.118/ 2023of MVP Police Station, VSP	U/S142, 341,353 IPC Protest Dharna	Not Applicable	Not Applicable	
3.	VIJAYAWADA CENTRAL ASSEMBLY CONSTITUENCY	CHIGURUPATI BABU RAO	III Additional Chief Metropolitan Magistrate's Court,Vijayawada, Crime No.14/ 2024, Investigation Pending.	Sections 120B,143, 153, 290, 506 r/w 149 IPC . Section 7(1) of Criminal Law Amendment Act.Section 32 of Police Act. Participated in Anganwadi Agitation	NA	NA	
			Principal Junior Civil Judge cum Metropolitan Magistrate's Court, Vijayawada. C.C.No.85/2024, Summons.	Sections 143,188, 341, 290 r/w149 of IPC.Section 30 of Police Act Staged Dharna	NA	NA	
			III Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada. C.C.No.5458/ 2023,Summons.	Sections 341,143, 188, 290 r/w 149 of IPC. Section 32 of Police Act.	NA	NA	
			I Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada.Crime No.234/2023Investigation	Section 151 of Cr PC Preventive Arrest	NA	NA	
			II Metropolitan Magistrate'sCourt, Vijayawada.Crime No.224/2023 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada. C.C.No.5714/ 2023Summons	Sections 143,149, 188, 290 & 341 of IPC. Section 30 of Police Act.	NA	NA	
			Principal Junior Civil Judgecum Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.90/2024 Summons	Sections 341,188, 290, 143 r/w149 of IPC.Section 32 of AP Police Act. Staged Dharna	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.26/2023 Summons	Sections 143, 341, 283, 290,188 r/w 149, 84r/w 511 of IPC.Section 7(1) ofCriminal LawAmendment Act.Staged Dharna,caused publicnuisance andattempted tocommitextortion	NA	NA	
			Principal Junior Civil Judgecum Metropolitan Magistrate's Court,Vijayawada. Crime No.323/ 2022 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.90/2024 Summons	Sections 143,149, 290 & 341of IPC.Staged Dharna demanding totake stringentaction againstthe accused who committed rapeagainst mentallydisabled girl.	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada. Crime No.577/ 2021 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			Chief Metropolitan Magistrate's Court,Vijayawada. Crime No.487/ 2021 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada. C.C.No.885/ 2022 Summons	Sections 188,269, 143 r/w 34of IPC.Section 32 ofPolice Act.Staged Dharnademanding tosolve Municipal Workersproblems.	NA	NA	
			Additional Junior Civil Judge's Court, Mangalagiri. C.C.No.497/ 2021Summons	341, 143, 109 r/ w149 of IPC.Staged Dharnademanding topay salary arrears to Panchayat SanitationWorkers ofAmaravathi.	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No. 298/2020 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional ChiefMetropolitan Magistrate'sCourt, Vijayawada. C.C.No.5050/ 2019 Summons	Sections 341,506, 186 r/w 34of IPC.Staged Dharnademanding topay salaryarrears to theVMC Workers.	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court, Vijayawada Crime No.63/ 2018 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.646/ 2017Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	

తరువాయి 21లో

			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.370/2027 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			Metropolitan Magistrate'sCourt, Vijayawada Crime No.536/2016 Investigation	Section 151 ofCr PC Preventive Arrest Section	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.108/2016 Investigation	151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.978/2014 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.978/2014 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.935/2013 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			I Additional ChiefMetropolitan Magistrate'sCourt, VijayawadaCrime No.331/2013 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.127/2013 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.768/2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.599/2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			I Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.372/2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			III Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.274/2012 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.875/2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.847/2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.100/2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No.36/2011 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	
			II Additional Metropolitan Magistrate's Court, VijayawadaCrime No.632/2010 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA	

			VI Additional Metropolitan agistrate's Court,Vijayawada Crime No. 41/2010 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No. 489/2008 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA
			VI Additional Metropolitan Magistrate's Court,Vijayawada Crime No. 182/2002 Investigation	Section 151 ofCr PC Preventive Arrest	NA	NA
4.	**NELLORE CITY ASSEMBLY CONSTITUENCY**	**MULAM RAMESH**	II AJMFC, Nellore Case No 287/21 of Chinna Bazaar PS	U/ Sec 127, 342, 352, 323 r/w 34 IPSChinna Bazaar PSCC No – 3553/23	II AJMFC, Nellore Case on Court Summons	NA
			II AJMFC, Nellore Case No 150/22 of Chinna Bazaar PS	U/ Sec. 341,269, 270, 188, 171-H r/w 149 IPC Chinna Bazaar PS.CC No – 1365/24	Case on Court Summons II AJMFC, Nellore	NA
			II AJMFC, Nellore Case no - 148/16 of Nawabpet PS	U/Sec 341, 143, r/w 149 IPC Nawab Pet PSCC No – 2366/2016	Acquitted Dt – 7-12-2019 II AJMFC, Nellore	NA
			H'ble Special Mobile Court Case No 96/19 of Santhapeta PS	U/Sec 353, 341 r/w 34 IPCCC No 6771/2021 Santhapeta PS	Examination 7-5-24 H'ble Special Mobial Court	NA
			H'ble Special Mobile Court Case No 341/21 of Santhapeta PS	U/Sec 341,269,270 r/w 34 IPCCc No 1170/2022 Santhapeta PS	Examination 13-5-24H'ble Special Mobile Court	NA
			5th AJMFC, Nellore Case No 133/17 of Dargamitta PS	U/Sec 143,187,341,353 r/w 149 IPC. Dargamitta PSCC No. 469/2018	Case Was Acquitted Dt;14-5-20195th AJMFC Nellore	NA
			5th AJMFC, Nellore Case no 274/21 of Dargamitta PS	U/Sec 143, 341, 269, 270, 271, 290 r/w 149 IPC Dargamitta PSCC No 3267/2023	Case on Court Summons 5th AJMFC Nellore	NA
			AJMFC, Nellore Case No 59/16 of Balajinagar PS	U/Sec 143, 285, 341, 153-b r/w 149 IPC Balajinagar PSCC No 402/2016	Acquitted dt 20-5-2018 AJMFC, Nellore	NA
			Preventive Arrest.Case No 109/16 of TP Guduru PS	U/Sec – 151 CRPC TP Guduru PSPreventive Arrest.	Preventive Arrest	NA
5.	**ARAKU PARLIEMENT CONSTITUENCY**	**PACHI PENTA APPALA NARSA**	JFCM Court Paderu FIR No. Cr. No.03/2022of Pederu Police Station, and case no. 168/2022 of JFCM Court Pederu	U/s. 186,269, 270,283,34, 341,353 IPC, 3-EDA,51(b)-DMA-2005 Participate In Dharna & Rally	Not Applicable	Not Applicable
			JFCM Court PaderuFIR No. Cr.No.186/2021 of Pederu Police Station	U/s.143, 145,149, 186,341, 353 PC, 3-EDA,51(4)-DMA-2005Participate in Dharna & Rally	Not Applicable	Not Applicable
			JFCM Court PaderuFIR No.Cr. No.162/2021of Pederu Police Station	U/s.188, 34. 341, 447 PC 3 EDA,51(b)-DMA-2005Participate in Dharna & Rally	Not Applicable	Not Applicable

(B) Details about Cases of convocation for criminal Offences : NIL

* In the Case of Election to Council of states or election to legislative council by MLAs, Mention the election concerned in place of name of constituency.

(V. Srinivasa Rao)
State Secretary
CPI(M) Andhra Pradesh Committee

జగన్‌కు విలువలు, విశ్వసనీయత లేదు

- చెల్లెళ్లను దూషించడంలో చరిత్రలో నిలుస్తారు : షర్మిల

ప్రజాశక్తి-కడప

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విలువలు, విశ్వసనీయత లేవని పిసిసి అధ్యక్షులు, కడప ఎంపి అభ్యర్థి వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్‌ఆర్ జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని మైలవరం, మైదకూర్ మండలంలోని చేపడులో శుక్రవారం ఆమె ప్రచారం నిర్వహించారు. అనంతరం వైఎస్‌ఆర్ జిల్లా డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ షర్మిల ఆమె మాట్లాడుతూ 'మీ అవసరాల కోసం నన్ను రాజకీయాల్లోకి తెచ్చింది మీరు కాదా?' అని ప్రశ్నించారు. తనకు రాజకీయకాంక్ష ఉందంటూ జగన్ చెప్తున్నారని, అది నిజమని రుజువు చేయగలరా అని జగన్‌కు సవాల్ విసిరారు. వైఎస్‌ఆర్ బిడ్డను రాజకీయాలకు తీసుకు వచ్చింది ఎవరో? సమాధానం చెప్పాలన్నారు. 'మీరు జైల్లో ఉంటే 19 స్థానాల్లో ఉప ఎన్నికలు వస్తే ప్రచారం చేయాలని అడిగింది మీరు కాదా?, చంద్రబాబు గ్రాఫ్ పెరుగుతుందని పాదయాత్ర చేయాలని చెప్పింది మీరు కాదా?, సమైక్యాంధ్ర ఉద్యమానికి నన్ను రాజకీయంగా వాడుకున్నది మీరు కాదా? సమాధానం చెప్పాలి' అని జగన్‌ను డిమాండ్ చేశారు. జగన్ కోసం కష్టపడిన ఆ సమయంలో తనను ఎంపీ చేయాలని వైసిపి వారే చాలా మంది అడిగారని, అయినా తాను సైలెంట్‌గా ఉండిపోయానని తెలిపారు. రాజకీయాల కోసం తనను నెపోటిజం అంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజారెడ్డి, జయమ్మ, సౌభాగ్యమ్మ, వివేకా అందరూ రాజకీయాల్లో ఉన్నారని, అందరూ ఒకే జనరేషన్‌కి చెందిన వాళ్లేనని, అప్పుడు లేదా నెపోటిజం? అని ప్రశ్నించారు. ఇప్పుడు రవీంద్రనాథ్‌రెడ్డి, తమ్ముడు అని నెత్తిన పెట్టుకొని తిరిగే అవినాష్‌రెడ్డి, భారతి వీళందరినీ నెపోటీజం అనరా? దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా వ్యతిరేకించినందుకు సొంత చెల్లిపైనే జగన్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, మీరు చరిత్రలో నిలిచి పోతారని అన్నారు. వైఎస్‌ఆర్ మరణంలో రిలయన్స్ హస్తం ఉందని చెప్పింది ఈ జగన్ కాదా?, వాళ్ల ఆస్తులను ధ్వంసం చేయించలేదా?, అధికారంలోకి వచ్చాక వాళ్లకు ఎంపి పదవులు ఇవ్వలేదా? ఇదేనా నీకున్న విలువ? అని జగన్‌ను ప్రశ్నించారు.

గుంటూరు జిల్లా ఆత్మకూరులో ప్రచారం చేస్తున్న జొన్నా శివశంకరరావు

విఆర్.పురం మండలంలో లోతా రామారావుపై పూలుజల్లి స్వాగతం పలుకుతున్న మహిళలు

నిజాయితీ, నిబద్ధతకు పట్టం కట్టండి

- దోపిడీదారులకు అవకాశం ఇవ్వొద్దు
- సిపిఎం అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ముగింపు ఘడియలు సమీపిస్తుండడంతో సిపిఎం అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కార్యకర్తలతో కలిసి గురువారం వాడవాడలా ప్రచారం చేశారు. ఇంటింటి ప్రచారాలు, ప్రదర్శనలు, రోడ్ షోలు, బహిరంగ సభలు, మోటారు సైకిళ్ల ర్యాలీలు నిర్వహించారు. ప్రజల సొమ్మును దోచుకుతింటున్న దోపిడీదారులకు మరో అవకాశం ఇవ్వొద్దని కోరారు. నిజాయితీ, నిస్వార్థ నాయకులకు పట్టంకట్టాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఎలాంటి అభివృద్ధి చేస్తామో వివరించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, సాలూరు మండలాల్లో అరకు ఎంపి అభ్యర్థి అప్పలనర్సను, కురుపాం అసెంబ్లీ అభ్యర్థి మండంగి రమణను గెలిపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీని గుమ్మలక్ష్మీపురంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, గరుగుబిల్లిలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం ప్రారంభించారు. ఈ సందర్భంగా పుణ్యవతి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మతతత్వ బిజెపిని ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. మోడీ పదేళ్ల పాలనలో రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగడంతో దేశం ప్రమాదంలో పడిందని వివరించారు. మతాలు, ప్రాంతాలను విభజించి ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా బిజెపి ప్రభుత్వం వ్యవహరించిందని తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను పూర్తిగా నాశనం చేస్తోందని అన్నారు. 1/70 చట్టం, అటవీ హక్కులు చట్టం, పీసా చట్టం, ఉపాధి హామీ చట్టాలకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. జిఒ 3ను ఎత్తేయడంతో గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేసి హక్కులు, చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో అరకు ఎంపి అభ్యర్థి అప్పలనర్సను, కురుపాం అసెంబ్లీ అభ్యర్థి మండంగి రమణను గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. గరుగుబిల్లిలో కె.లోకనాథం మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీస్తూ.. గ్రామీణ ప్రజలకు తీవ్ర నష్టం చేకూర్చుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే బిజెపిని, దానికి మద్దతిస్తున్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు గుమ్మలక్ష్మీపురంలో కోరన్న, మంగన్న స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ర్యాలీలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుబ్బరావమ్మ పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరులో ఆ నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు విస్తృత ప్రచారం చేశారు. నిమ్మగడ్డ రామ్మోహనరావునగర్, జగనన్న కాలనీ, వైఎస్‌ఆర్ కాలనీలలో ఓట్లను అభ్యర్థించారు. మంగళగిరి ప్రాంతంలో అనేక కాలనీల ఏర్పాటుకు కమ్యూనిస్టుల కృషే కారణమన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు దక్కాయని తెలిపారు. ప్రజలు తనను ఆదరించాలని కోరారు.

కర్నూలు జిల్లా కల్లూరు అర్బన్ పరిధిలోని అబ్బాస్ నగర్, శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లో పాణ్యం అభ్యర్థి డి గౌస్‌దేశాయ్ ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన ప్రచారానికి స్థానిక ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. ఈ సందర్భంగా అనేక సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ.. నియోజవర్గ అభివృద్ధికి తనను గెలిపించాలని కోరారు. చింతలముని నగర్, భగవాన్ నగర్, శివప్ప నగర్, ఎంఎస్ లక్ష్మి నగర్, ఈశ్వరప్ప నగర్‌లో గౌస్‌దేశాయ్‌కు మద్దతుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నెల్లూరు 53, 54 డివిజన్ల పరిధిలోని వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ, భగత్‌సింగ్ కాలనీ, టిడ్కో ఇళ్ల కాలనీ, జగనన్న ఇళ్ల కాలనీ ప్రాంతాల్లో సిటీ నియోజకవర్గ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలపై అనేక రూపాల్లో పన్నుల భారాలు మోపుతున్న పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాని కోరారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం మండలం మొద్దులగూడెం, సీతంపేట, శ్రీరామగిరి, చొక్కనపల్లి, కల్తునూరు, జీడిగుప్ప కొండదారి, జీడిగుప్ప కాలనీలో రంపచోడవరం అభ్యర్థి లోతా రామారావు ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు రామారావుకు పూలమాలలు వేసి హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అరకు ఎంపి అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని కోరుతూ జికె.వీధి మండలం దుప్పిలివాడ పంచాయతీ వలస గెడ్డ, బూసుకొండ, శాండుకోరి గ్రామాల్లో ఆ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల్లోనూ జోరుగా ప్రచారం సాగింది. విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గంలోని గంగవరం, జాలారిపల్లిపాలెం, పల్లిపాలెం ప్రాంతాల్లో ఆ నియోజకవర్గ అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ప్రచారం నిర్వహించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకు తనను గెలిపించాలని కోరారు.

కూటమితో ఇసి కుమ్మక్కు : మంత్రి బొత్స

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

యుపిఎ కూటమితో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కుమ్మక్కైందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. అందుకే చేయూత, విద్యాదీవెన పథకాలకు సంబంధించిన నగదు, రైతులకు నష్టపరిహారం వంటి చెల్లింపులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికే పింఛన్లు ఇంటింటికీ పంపిణీ చేయనీయకుండా అడ్డుకోవడం వల్ల గడిచిన రెండు నెలల్లో 38 మందిని పొట్టన పెట్టుకున్నారని అన్నారు. విజయనగరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు నెలల క్రితం మంజూరు చేసిన చేయూత డబ్బులు తాజాగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనీయకుండా ఇసి అడ్డుపడుతోందన్నారు. ఇదే విషయమై ఎన్నికల సంఘాన్ని అడిగితే ఫిర్యాదులు వచ్చాయి అందుకే అడ్డుకుంటున్నామని చెప్పడం ఎంత వరకు సమంజసమని, ఫిర్యాదులో గ్రావిటీ, నిజా, నిజాలు పరిశీలించాల్సి అవసరం లేదా అని ప్రశ్నించారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, వృద్ధులను ఇబ్బందిపెడుతున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించబోడని అన్నారు. ఎన్నికలకు ముందే ప్రజలను ఇన్ని అగచాట్లు పెడుతున్న టిడిపి అధికారంలోకి వచ్చాక ఇంకెన్ని ఇబ్బందులు పెడుతుందో? అని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ, విశ్వసనీయత ఉండాలని, అవి చంద్రబాబుకు పూర్తిగా లోపించాయని విమర్శించారు. తన కుటుంబంలోనే ఎక్కువ మందికి ఎమ్మెల్యే, ఎంపి సీట్లు ఇప్పించుకుంటున్న చంద్రబాబు ఆయన కోసం ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలన్నారు. ఏ ఎండకి ఆ గొడుగు పట్టడం చంద్రబాబుకు కొత్తకాదని విమర్శించారు. జగన్ అంటే ఒక నమ్మకం, ఒక భరోసా అని, మాట తప్పిన వారు ఎవరు అంటే టక్కున గుర్తుకు వచ్చేది చంద్రబాబేనని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు హాని చేసే పనులు, ఫిర్యాదులు మానుకోవాలని హితవుపలికారు.

బిజెపి ఎంపి నవనీత్ కౌర్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి ఎంపి, నటి నవనీత్ కౌర్‌పై షాద్ నగర్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డికె అరుణకు మద్దతుగా షాద్‌నగర్‌లో నిర్వహించిన సభలో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే పాకిస్తాన్‌కు వేసినట్లేనని నవనీత్ కౌర్ వ్యాఖ్యానించారు. వీటిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. నవనీత్ కౌర్ వ్యాఖ్యలను ఇసి కూడా సీరియస్‌గా తీసుకోవడంతో షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

पंजाब नैशनल बैंक punjab national bank
pnb Oriental United Together for the better

శాఖా కార్యాలయం : ఎమ్‌సిసి, సికింద్రాబాద్, 126, సరోజిని దేవి రోడ్డు, సెంట్రో ఎదురు, పారడైజ్ సర్కిల్, సికింద్రాబాద్-500003.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సర్ఫేసీ) యొక్క సెక్షన్ 13 (2) క్రింద నోటీసు.

టు : రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు : 1. మెసెర్స్. ఎక్స్‌టోల్ ఇన్‌ఫ్రాకాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 3-5-1091/8, 2వ అంతస్తు, వెంకటేశ్వర కాలనీ, నారాయణగూడ, హైదరాబాద్-500029. 2. శ్రీ ఓగిరాల వెంకట దుర్గా ప్రసాద్, 3-5-1091/8, 2వ అంతస్తు, వెంకటేశ్వర కాలనీ, నారాయణగూడ, హైదరాబాద్-500029. 3. శ్రీమతి. ఓగిరాల రాధ, 3-5-1091/8, 2వ అంతస్తు, వెంకటేశ్వర కాలనీ, నారాయణగూడ, హైదరాబాద్-500029. 4. మెసెర్స్. అస్ఫాబ్ యూటిలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, 3-6-106/1వ అంతస్తు, హిమాయత్ నగర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500029. 5. శ్రీమతి. కె.బిందు మాలిని, ఫ్లాట్ నం.301, కామేశ్వరి నిలయం, శివపురి కాలనీ, వీధి-6, విక్టోరియా మెట్రో స్టేషన్ వద్ద, హైదరాబాద్-35. 6. శ్రీ కోట శివ కుమార్, ప్లాట్ 28 హెచ్, హౌ.నం.1-4-62/1సి, స్నేహ నగర్ కాలనీ, హబ్సిగూడ, హైదరాబాద్-7.
రిజ్ : మెసెర్స్.ఎక్స్‌టోల్ ఇన్‌ఫ్రాకాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందుబాటులో ఉన్న క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించిన ఎకౌంట్ నం.లు.: **10414015000398, 01817025004548, 01817121000296 & 018110EG00000012**

క్రసం.	సౌకర్యం	మంజూరయిన పరిమితి	02.05.2024 నాటికి బకాయి మొత్తం
1	క్యాష్‌క్రెడిట్ - 10414015000398	5,00,00,000.00	6,07,17,743.16
2	టర్మ్ లోన్ - 01817025004548	1,36,00,000.00	20,57,447.00
3	GECL- 01817121000296	74,00,000.00	10,54,250.60
4	GECL Ext- 018110EG00000012	38,00,000.00	35,66,925.60
		7,48,00,000.00	6,73,96,366.36

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం 02.05.2024 నాటికి వాయిదాలు/వడ్డీ/అసలు రుణం చెల్లించనందున, ఖాతా/లు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడ్డాయి.
02.05.2024 నాటికి బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తం రూ.6,73,96,366.36/- (ఆరు కోట్ల డెబై మూడు లక్షల తొంబై ఆరు వేల మూడు వందల అరవై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) పూర్తిగా చెల్లించే వరకు (ఇకపై "సెక్యూర్డ్ డెబ్ట్"గా సూచిస్తారు) తదుపరి వడ్డీతో, జరిమానా వడ్డీ, ఛార్జీలు, ఇప్పటికే చెల్లించిన తక్కువ మొత్తం.
డిమాండ్ నోటీసు తేది : 03.05.2024

పైన పేర్కొన్న సౌకర్యాల క్రింద అత్యుత్తమమైన వాటిని భద్రపరచడానికి, మీరు ఈ క్రింది ఆస్తులు/ఆస్తులకు సంబంధించి సృష్టించబడిన సెక్యూర్డ్ ఇంట్రస్ట్ :

క్రసం.	సౌకర్యం	సెక్యూరిటీ
1	క్యాష్ క్రెడిట్	స్టాకులు, స్వీకరించదగినది మరియు ఇతర ప్రస్తుత ఆస్తుల హైపోథికేషన్
2	టర్మ్ లోన్	బ్యాంకు ఫైనాన్స్ నుండి సృష్టించబడిన మిషినరీ యంత్రాల హైపోథికేషన్
3	GECL	ఇప్పటికే ఉన్న సెక్యూరిటీలపై 2వ ఛార్జ్

రూ.6,73,96,366.36/- (ఆరు కోట్ల డెబై మూడు లక్షల తొంబై ఆరు వేల మూడు వందల అరవై ఆరు రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) పూర్తిగా చెల్లించే వరకు (ఇకపై "సెక్యూర్డ్ డెబ్ట్"గా సూచిస్తారు) తదుపరి వడ్డీతో, జరిమానా వడ్డీ, ఛార్జీలు, ఇప్పటికే చెల్లించిన తక్కువ మొత్తాన్ని ఈ నోటీసు తేది నుండి 60 (అరవై) రోజులలోపు చెల్లించాలని కోరడమైనది. డీఫాల్ట్ అయిన, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "ది యాక్ట్" గా సూచించబడుతుంది) యొక్క సెక్షన్ 13(4) క్రింద చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న బ్యాంక్ యొక్క ఇతర హక్కులను వినియోగించుకోవడంతో పాటు, అందించిన విధంగా ఏదైనా లేదా అన్ని అధికారాలను వినియోగించుకోవాలని బ్యాంక్ ఉద్దేశిస్తోంది.
మీరు సురక్షిత రుణాన్ని చెల్లించని పక్షంలో, బ్యాంక్ అమలు చేయడానికి ఉద్దేశించిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

:1. కృష్ణాజిల్లా, విజయవాడ, విద్యాధరపురం, 5వ లైన్, పార్థసారథి వీధి డో.నం.1-4/5-4, ప్రస్తుత మూల్యాంకనం నం.7428 మరియు పాత మూల్యాంకనం నం.649బి, మున్సిపల్ వార్డు నం.1, ఆర్ఎస్.నం.14, శ్రీమతి. ఓగిరాల రాధ, భర్త. ఓగిరాల వెంకట దుర్గా ప్రసాద్ పేరు మీద ఉన్న ప్లాట్ నం.34 పై మొత్తం ఆ రెసిడెన్షియల్ ఇంటి కొలత 200.4/9 చ.గ.లు. ఆస్తి **హద్దులు** : **తూర్పు** : మున్సిపల్ రోడ్డు, **పడమర** : ప్లాట్ నం.29, **ఉత్తరం** : కోట మల్లయ్య ఆస్తి, **దక్షిణం** : ప్లాట్ నం.35.

2. నెల్లూరు జిల్లా, తడ మండలం, కరూరు గ్రామం, ఐఐడిసి తడ, సర్వే నం.232 మరియు 235 (పార్ట్), మెసెర్స్.అస్ఫాబ్ యూటిలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద ఉన్న ప్లాట్ నం.25-30 మొత్తం ఆ ఇండస్ట్రియల్ స్థలం మరియు భవనం కొలత 9579.96 చ.గ.లు. లేదా 8010.00 చ.మీ.లు. ఆస్తి **హద్దులు** : **తూర్పు** : 12.20 మీ.లు వెడల్పు రోడ్డు, **పడమర** : 12.20 మీ.లు. వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : 18.24 మీ.లు. వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నం.24 మరియు 31.

3. రంగారెడ్డి జిలా, ఎల్ బి నగర్ సర్కిల్, సరూర్ నగర్ మండలం, సరూర్ నగర్ గ్రామం, హరిపురి కాలనీ కి ప్రక్కనే శివపురి కాలనీ, బ్లాక్ నం.14, వార్డు నం.11 వద్ద ఉన్న సర్వే నం.9/1లో ప్లాట్ నం.లు. ఎ-22 (ఎ), ప్లాట్ నం.ఎ-22 (బి) శ్రీమతి. కోట బిందు మాలిని, భర్త. ఎస్‌హెచ్ కోట శ్రీనివాస్ పేరు మీద ఉన్న కామేశ్వరి నిలయంలోని మూడవ అంతస్తులో మొత్తం ఆ ఫ్లాట్ నం.ఎ-301 ఉన్న ప్లింత్ ఏరియా 1465.00 చ.అ.లు. (కామన్ ఏరియా తో కలిపి మరియు స్టిల్ట్ ఫ్లోర్ లో కార్ పార్కింగ్ 100.00 చ.అ.లు.) స్థలం అవిభక్త వాటా కొలత 55.00 చ.గ.లు లేదా 45.98 చ.మీ.లు.కు సమానం, బయట కొలత 1000.00 చ.గ.లు. ఫ్లాట్ **హద్దులు** : **తూర్పు** : కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై)

4. రంగారెడ్డి జిల్లా, ఎల్ బి నగర్ సర్కిల్, సరూర్ నగర్ మండలం, సరూర్ నగర్ గ్రామం, హరిపురి కాలనీకి ప్రక్కన శివపురి కాలనీ, బ్లాక్ నం.14, వార్డు నం.11 వద్ద ఉన్న సర్వే నం.9/1లో ప్లాట్ నం.లు. ఎ-22 (ఎ), ప్లాట్ నం.ఎ-22 (బి) శ్రీమతి. ఓ రాధ, భర్త. ఎస్‌హెచ్ ఓ వి డి ప్రసాద్ పేరు మీద ఉన్న కామేశ్వరి నిలయంలోని ఒకటవ అంతస్తులో మొత్తం ఆ ఫ్లాట్ నం.ఎ-101 ఉన్న ప్లింత్ ఏరియా 1465.00 చ.అ.లు. (కామన్ ఏరియాతో కలిపి మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ 100.00 చ.అ.లు.) స్థలం అవిభక్త వాటా 55.00 చ.గ.లు. 45.98 చ.మీ.లు.కు సమానమైన బయట కొలత 1000.00 చ.గ.లు. ఫ్లాట్ **హద్దులు** : **తూర్పు** : కారిడార్, లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, మీరు ఈ నోటీసు అందిన తర్వాత, అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) బ్యాంక్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన సూచించిన సెక్యూరిటీ అసెట్‌లలో దేనినీ బదిలీ చేయరాదని దయచేసి గమనించండి.
ఈ చట్టం కింద అందించబడిన ఈ చట్టబద్ధమైన నిషేధం/నిబంధనకు ఏదైనా ఉల్లంఘన నేరం అని కూడా మీరు నోటీసులో ఉంచబడ్డారు. ఏదైనా కారణం ఉంటే, సెక్యూర్డ్ అసెట్స్ సాధారణ వ్యాపారంలో విక్రయించబడతాయి లేదా లీజుకు ఇవ్వబడతాయి, అమ్మకపు రాబడి లేదా ఆదాయం బ్యాంకుకు జమ చేయబడుతుంది/పంపబడింది. అటువంటి సాక్షాత్కారము/ఆదాయానికి సంబంధించి మీరు సరైన ఖాతాను అందించాలి.
ఇతర సురక్షిత ఆస్తులను అమలు చేయడానికి మేము మా హక్కులను కలిగి ఉన్నాము.
దయచేసి ఈ నోటీసు కింద ఈ డిమాండ్‌కు అనుగుణంగా ఉండండి మరియు అన్ని అసహ్యకరమైన విషయాలను నివారించండి. పాటించని పక్షంలో, అన్ని ఖర్చులు మరియు పర్యవసానాలకు మిమ్మల్ని బాధ్యులను చేస్తూ తదుపరి అవసరమైన చర్య తీసుకోబడతాయి. బ్యాంక్‌కు పక్షపాతం లేకుండా డిఆర్‌టి/కోర్టు ముందు చట్టపరమైన చర్య తీసుకునే ఈ నోటీసు జారీ చేయబడుతుంది.

తేది : 03.05.2024, ప్రదేశం : హైదరాబాద్ **సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్**

ఓటింగ్ శాతం పెరుగుతుందా !

- రాష్ట్రంలో 20 ఏళ్లుగా అదే ట్రెండ్



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో సోమవారం జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. అసెంబ్లీకి, పార్లమెంటుకు కలిపి ఎన్నికలు జరుగుతుండటం దీనికి ఒక కారణం కాగా, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ వాతావరణం కూడా మరో కారణం. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో పోటాపోటీ పరిస్థితి నెలకొన్న విషయం తెలిసిందే. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఈ ఎన్నికల్లో చావోరేవో అన్నట్లుగా తలపడుతున్నాయి. అభ్యర్థులు ఎలక్షనీరింగ్‌పై పెద్దఎత్తున దృష్టిపెడుతున్నారు. యువత, మహిళల్లో ఓటింగ్ పట్ల పెద్ద ఎత్తున ఆసక్తి వ్యక్తమవుతోంది ఎన్నికల కమిషన్ కూడా పోలింగ్ పర్సంటేజ్ పెంచేందుకు వివిధ రూపాల్లో కృషిచేస్తోంది. వీటన్నింటికి తోడు గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. వీటన్నింటి ఫలితంగా పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లు బారులు తీసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గడిచిన 20 సంవత్సరాలుగా జరిగిన ఎన్నికల్లోనూ పోలింగ్ శాతం ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంది. రాష్ట్ర విభజన తరువాత కూడా ఇదే ఒరవడి కొనసాగింది. గత ఎన్నికల్లో 79.64శాతం ఓట్లు పోల్ కావడంతో తాజా ఎన్నికల్లో 80 శాతం పోలింగ్ సులభంగా జరుగుతుందని, 85 శాతం దాకా చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

పోలింగ్ కోసం ప్రచారం

ఓటు వేసే చైతన్యం ఓటర్లలో పెంచేందుకు వివిధ రూపాల్లో ప్రచారం రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతోంది, మీడియాతో పాటు, సోషల్ మీడియాలోనూ ఈ ప్రచారం సాగుతోంది. ఎన్నికల కమిషన్ కూడా వివిధ రూపాల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రచారం చేస్తోంది. వీటికితోడు పార్టీలు విడుదల చేసిన మేనిఫెస్టోలపై కూడా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. వివిధ సామాజిక సంస్థలు ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తున్నాయి. వ్యాపారులు, హాస్పటల్స్, ఇతర వర్తకులు కూడా ఓటుహక్కు వినియోగించుకున్నవారికి

ఉచిత/రాయితీపై సేవలు ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. ఇన్ని రకాలుగా సాగుతున్న ప్రచారం సానుకూల ఫలితం చూపుతుందని భావిస్తున్నారు.

రాష్ట్రంలో ఓటింగ్ సరళి

సంవత్సరం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పర్సంటేజ్	పెరుగుదలశాతం
2004	5,14,6,490(ఉమ్మడి ఎపి)	3,57,80,385	69.96	0.81(1999ఎన్నికలతో పోల్చితే)
2009	5,78,92,259	4,20,96,866	72.72	2.76
2014	3,67,6,839(విభజిత ఎపి)	2,87,95,269	78.41	5.69
2019	3,9,40,537	3,16,80,063	79.64	1.23

మార్చురీలో మృతదేహాన్ని కొరికిన ఎలుకలు

- మైలవరం ప్రభుత్వాస్పత్రిలో ఘటన

ప్రజాశక్తి - మైలవరం

మార్చురిలో ఉంచిన మృతదేహాన్ని ఎలుకలు కొరికిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మైలవరం మండలం కొత్త మంగాపురం గ్రామానికి చెందిన వేమిరెడ్డి అచ్చిరెడ్డి నెల రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఆయన ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. జి.కొండూరు మండలం చెరువు మాధవరం రైల్వేట్రాక్ పక్కన నాలుగు రోజుల క్రితం ఒకరు చనిపోయి ఉండటాన్ని రైల్వే సిబ్బంది గుర్తించి ఆ ప్రాంత పోలీసులకు సమాచారం అందించారు.

పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మతదేహాన్ని బుధవారం రాత్రి మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించి ఫ్రీజర్‌లో ఉంచారు. మృతుని సమాచారం లభించకపోవడంతో వివరాల కోసం ఫొటోతో సహా పోలీసులు ప్రకటనను విడుదల చేశారు. ఈ క్రమంలో అచ్చిరెడ్డి కుటుంబీకులు గుర్తించి పోలీసులను సంప్రదించారు. శుక్రవారం ఉదయం మైలవరం ప్రభుత్వాస్పత్రికి వెళ్లి అచ్చిరెడ్డి మృతదేహంగా గుర్తించారు. అయితే, మృతదేహం కుడి కన్ను, ఒంటిపై చర్మాన్ని ఎలుకలు కొరికి తిన్నట్లుగా గమనించారు. ఒంటిపైనే కొన్ని ఎలుకలు చనిపోయి ఉండటాన్ని గమనించి ఆస్పత్రి సిబ్బందిని ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వాస్పత్రిలో మతదేహాలకు కూడా భద్రత లేదని, ఎలుకలు తింటున్నాయని ఆస్పత్రి సిబ్బందిపై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు.

రక్షణ చర్యలు చేపట్టాం
ఆస్పత్రి సూపరింటెండెంట్

మృతదేహాన్ని ఎలుకలు కొరికిన విషయమై మైలవరం ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ జయ ప్రకాష్‌ను వివరణ కోరగా.. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు తీసుకురాగా, ఫ్రీజర్లో రెండు రోజులపాటు ఉంచామని తెలిపారు. మృతదేహం ఎండలో ఉండడం, ఆ తర్వాత చల్లదనంలో ఉంచడం వల్ల చర్మం ఊడుతుందని చెప్పారు. ఒక్కోసారి ఇలా జరగవచ్చని చెప్పారు. విషయం తెలిసిన తర్వాత మార్చురీలోకి ఎలుకలు, పిల్లులు తదితరాలు రాకుండా రక్షణ చర్యలు చేపట్టామన్నారు. తన దృష్టికి రాగానే సిబ్బందిని మందలించానని వివరించారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని వివరణ ఇచ్చారు.

నా కుటుంబానికి ప్రాణహాని : సునీత

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు

' న్యాయం కోసం పోరాడుతున్న నాకు, నా భర్త రాజశేఖర్‌రెడ్డి, షర్మిలకు ప్రాణహాని ఉందని' మాజీ మంత్రి వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్.సునీత చెప్పారు. వైఎస్‌ఆర్ జిల్లా ప్రొద్దుటూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమకు ప్రాణహాని ఉన్నట్లు స్థానిక పోలీసుల నుంచి సమాచారం అందిందన్నారు. ఇంకా ఎవరినైనా హత్య చేయాలని అనుకుంటున్నారా? తనను నరికేస్తారా? లేక షర్మిలను నరికేస్తారా? చెప్పాలని ప్రశ్నించారు. తమకు ఎప్పుడైనా ఏమైనా జరగవచ్చని, అన్నింటికీ తెగించే పోరాడుతున్నానని చెప్పారు. మూడు, నాలుగు దశాబ్దాల క్రితం కడప జిల్లాలో ఫ్యాక్షన్ ఉండేదని, ప్రస్తుతం కనుమరుగైనప్పటికీ తాజాగా మళ్లీ అలాంటి రోజులకు పోదామా? అభివృద్ధి వైపు పోదామా? అన్నది కడప ప్రజల నిర్ణయం మీద ఆధారపడి ఉందన్నారు.

అవినాష్ మాత్రమే చెప్పింది వినే జగన్ ఈ చెల్లెలు చెప్పేది వినరా? అని ప్రశ్నించారు. వివేకా హత్య అనంతరం జగన్‌ను కలవడానికి ఎన్నోమార్లు ప్రయత్నించినప్పటికీ అవకాశం ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రిగా కాకున్నా కొడుకుగా జగన్‌కు బాధ్యత లేదా? కుట్రదారుడు అవినాష్‌ను మాత్రమే నమ్ముతారా? ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నలను సంధించారు. తన తండ్రి దారుణ హత్యకు గురైతే గుండెపోటుతో మరణించినట్లు సాక్షి ఛానల్‌లో ఎందుకు ప్రచారం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ హత్యలో చెల్లెల్లకు ఓ న్యాయం, తమ్ముడికి ఓ న్యాయమా? అని ప్రశ్నించారు. సమాజంలో ఎలాంటి హత్యా రాజకీయాలూ ఉండకూడదని, శాంతిభద్రతలు ఉండాలన్నారు. న్యాయం కోసం గొంతు తడి ఆరేలా రోదిస్తున్నామని గుండెలు పగిలేలా శోకిస్తున్నామని తెలిపారు.

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (ii) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (iii) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖా/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిపిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్తి/లు విక్రయం ద్వారా తెలిపిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతకందారుడు "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (i) ప్రకారం రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు "ఆన్‌లైన్"గా వేలం నిర్వహించదును.

క్ర. సం	రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వు ధర	బయానా మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి మరియు పత్రాల సమర్పణ చివరి తేది మరియు సమయం	అధీకృత అధికారి నంబర్
1.	గుగులోతు నాగమణి, లియానపర్తి రాంబాబు, గుగులోతు తిరుపతమ్మ	ఫ్లాట్ నం.1 రక్షక రెసిడెన్సీ మూడవ అంతస్తు, ఆర్ఎస్.నం.194/2ఎ, 194/2బి, ఫ్లాట్ నం.5, గోలుడి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ఆంధ్రప్రదేశ్-521225	04-03-2024	12,77,231	08-05-2024	20,99,800	2,09,980	11-06-2024 (11am -2pm)	09-06-2024 (upto 5pm)	9346543553
2.	పెద్దపుడి వెంకట సుజాత లక్ష్మి, లేట్ పెద్దపుడి సత్యనారాయణ, లేట్ పెద్దపుడి సత్యనారాయణ యొక్క ఇతర చట్టపరమైన ప్రతినిధులు	ఫ్లాట్ నం.1, ఆర్.ఎస్.నం.163/1, మాపుల్ ట్రీ, రాజుల కాలనీ, ఎన్.హెచ్.16, విజయవాడ రోడ్డు, బాపులపాడు గ్రామం మరియు పంచాయతీ, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521105.	04-12-2023	21,75,656	04-05-2024	20,16,000	2,01,600	11-06-2024 (11am -2pm)	09-06-2024 (upto 5pm)	9346543553

నియమాలు మరియు షరతులు:

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరాలకు, ఇతర నియమాలు మరియు షరతులు	ఎ/సి నం: బయానా/ఇతర మొత్తం డిపాజిట్ కొరకు	శాఖ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-ఆక్షన్ టైగర్ హెల్ప్ లైన్ నం: 079-35022160/149/182 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ- 8000023297 ఇ-మెయిల్ ఐడి: ramprasad@auctiontiger.net మరియు support@auctiontiger.net	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ. 10,000/-. వెబ్ పోర్టల్ (https://homefirst.auctiontiger.net) [illegible]

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు

[illegible]

తేది: 11.05.2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి ద్వారా సంతకం, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్